సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

శనివారం | 11 జనవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 81
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ ద్వాదశి ఉ.7.48 వరకు, రోహిణి మ.12.29, వర్జ్యం సా.5.51 నుంచి 7.23 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.03 వరకు


6 లో

## నేనూ మనిషినే దేవుడిని కాను

### తప్పులు జరుగుతాయ్

- తొలి పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోడీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- ప్రధానిని ఇంటర్వ్యూ చేసిన జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్
- ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్న నరేంద్ర మోడీ

ప్రధాని నరేంద్ర మోదీ మొదటిసారి ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తోన్న పాడ్‌కాస్ట్‌లో అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కామత్ పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. ఈ పాడ్కాస్టు సంబంధించిన ట్రైలర్ వీడియోను నిఖిల్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీన్ని మోదీ రీపోస్ట్ చేశారు. అందులో ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను వీరు గుర్తుచేసుకున్నారు.

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు


5 లో

- ఫ్లాట్‌గా ప్రారంభమై నష్టాల్లో ముగిసిన సూచీలు
- లాభాల్లో ముగిసిన ఐటీ షేర్లు
- నష్టాల్లో ముగిసిన హెల్త్, ఆటోమొబైల్స్

### స్వయంగా వెళ్లి పరిహారమిస్తాం


2 లో

- తొక్కిసలాటలో క్షతగాత్రుల కుటుంబాలను నేరుగా పరామర్శిస్తాం
- టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు

## రాష్ట్రాన్ని పునర్‌నిర్మిస్తాం

- అందుకోసమే ఉచిత ఇసుక పాలసీ
- రియల్ ఎస్టేట్ బాగున్న చోటే సంపద సృష్టి
- గత ప్రభుత్వంలో నిర్మాణరంగం అడ్రస్ లేదు
- టీడీఆర్ బాండ్ల దోషుల్ని శిక్షిస్తాం
- గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభ కార్యక్రమానికి వచ్చా. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను.


5 లో

### డిల్లీలో పెరుగుతున్న పొలిటికల్ హీట్

- ఈసారి 'ఆప్' భారమంతా ఉచిత హామీలపైనే
- అదే బాటలో కాంగ్రెస్, బీజేపీ
- ఆర్థికసాయం హామీతో మహిళా ఓటర్లకు ఆకట్టుకునే యత్నం
- ఉచిత విద్యుత్ హామీతో మధ్యతరగతికి వల
- పోటాపోటీగా ఉచితాల జల్లు
- ప్రజాసమస్యల ఊసే లేదు!



దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపించడం వల్ల రాజకీయ వేడెక్కుతోంది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలతో ఊదరగొడుతున్నాయి.
6 లో

### స్పెషల్ షోలు రద్దు చేశామంటూ మళ్లీ ఏంటిది

- గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు
- బెనిఫిట్ షోల పిల్‌పై హైకోర్టులో విచారణ
- తెలంగాణ సర్కార్‌పై అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం


3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీ

- చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు
- చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం
- ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి
- కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మారుస్తాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- సీఐఐ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి


3 లో

సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.

### పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభం



- రైతు యాతం నాగేశ్వరరావుకి గోవులు అందజేత
- రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో అతి తక్కువ సమయంలో గోకులాల నిర్మాణం

వివరాలు-2లో

## ప్రైవేట్ ట్రావెల్స్‌కు వార్నింగ్

- సంక్రాంతి పండగకు ప్రత్యేక బస్సులు నడుపుతున్న తెలంగాణ ప్రభుత్వం
- 6,432 ప్రత్యేక బస్సులు
- ప్రయాణికులకు అవసరమైన మరిన్ని బస్సులు నడపడానికి ఆర్టీసీ సిద్ధంగా ఉంది
- మంత్రి పొన్నం ప్రభాకర్

సంక్రాంతి పండగకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బస్సులు నడుపుతుంది. హైదరాబాద్ సహా.. ప్రధాన నగరాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది.


3 లో

### అంతా ఇంతే!




అయితే ఇవన్నీ బయట పడేస్తా సార్

## బీసీ రిజర్వేషన్లు పెంచాకనే ఎన్నికలకు వెళ్లాలి

- బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం బీసీ మేధావులతో చర్చించాలి
- కులగనన సర్వేను వంద శాతం పూర్తి చేయాలి
- రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి అఖిలపక్షంతో వెళ్లాలి
- బీసీలు రూపొందించిన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలి
- బీసీ మేధావుల సమావేశంలో బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీల నేతలు వెల్లడి

బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామంటే బీసీలు చూస్తూ ఊరుకోరని తమిళనాడు రాష్ట్ర తరహాలోనె తెలంగాణలో కూడా తాజా బిసి రిజర్వేషన్లను పెంచిన తర్వాతనే గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని అఖిలపక్ష, బీసీ మేధావులు, బిసి సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



3 లో

### ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం

ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి వీలుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక సహకారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు.


2 లో

### ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన బిజెపి


తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మార్చి నెలలో జరగబోయే ఎమ్మెల్సీ అభ్యర్థులను శుక్రవారం భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సూచన మేరకు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా సర్ ఉత్తమ్ రెడ్డి (వరంగల్), కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమరయ్య (పెద్దపల్లి), కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా సి. అంజిరెడ్డి (సంగారెడ్డి)ని ప్రకటించారు.

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

- లక్ష్య సాధనకు అందరి సహకారం కావాలి
- 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల ఉప సంఘం తొలి సమావేశం
- పాల్గొన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు
- దిశానిర్దేశం చేసిన మంత్రుల ఉప సంఘం చైర్మన్ నారా లోకేష్



2 లో

# తిరుమలలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకోవడం జరిగింది. దర్శన అనంతరం బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వ దినాన ఏడుకొండల వాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవడం చాలా సంతోషాన్నికలిగించిందని, ఆధ్యాత్మికంగా అనిపించిందని, మనస్సుకు శాంతిని కలిగించిందని పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే మోక్షం కలుగుతుందని, జీవితం ధన్యమవుతుందని భావిస్తారని భక్తులందరు ఎంతో భక్తి తో, ఆత్రుతతో స్వామి వారి దర్శనానికి వస్తారని దత్తాత్రేయ అన్నారు. ఈ పర్వదినానికి ఒక రోజు ముందు స్వామి దర్శన టిక్కెట్ల కోసం ఆశతో వచ్చిన ఆరుగురు భక్తులు మరణించిన విషాదకర సంఘటన తనకు బాధ కలిగించిందని, ఇది మానవ తప్పిదమేనని అభిప్రాయపడ్డారు. అధికారులు మరియు ప్రభుత్వం ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా భక్తుల నమ్మకాన్ని కాపాడాలని కోరుతున్నట్లు తెలి పారు. మన దేశంలో భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాలు, ఆచారాలు అన్నింటినీ కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని, ఇది పాతతరం వారు కొనసాగిస్తున్నప్పటికీ కొత్త తరం వారు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని శ్రీ దత్తాత్రేయ గారు పిలుపునిచ్చారు. ఈ సాంస్కృతిక సాంప్రదాయాలు సరైన విధంగా బోధపడాల్సిందని, వాటి కోసమే మాతృభాషలోనే విద్యా బోధన చేస్తేనే సరైన అవగాహన కలుగుతుందని అభిప్రాయపడ్డారు. రామాయణ, మహా భారత, భాగవతం, పురాణాలు, జాతీయ విద్య విధానం 2020 లో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక, మాధ్యమిక బోధనలలో మన మాతృభాషలోనే బోధించాలని, మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు కృషిచేస్తున్నారని శ్రీ దత్తాత్రేయ గారు గుర్తుచేశారు.

## రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తాం

# నిర్మాణరంగాన్ని నిలబెడతాం

**● అందుకోసమే ఉచిత ఇసుక పాలసీ ● రియల్ ఎస్టేట్ బాగున్న చోటే సంపద సృష్టి ● గత ప్రభుత్వంలో నిర్మాణరంగం అడ్రస్ లేదు ● టీడీఆర్ బాండ్ల దోషుల్ని శిక్షిస్తాం ● గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బిల్డ్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ఐదేళ్ల విధ్వంస పాలనలో పడకేసిన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందుకే నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభ కార్యక్రమానికి వచ్చా. రాష్ట్రంలో నిర్మాణ రంగానికి మళ్లీ ఊపు రావాలని కోరుకుంటున్నాను. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చేవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో ఏర్పాటు చేసిన నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. అనంతరం బిల్డర్లను ఉద్దేశించి మాట్లాడారు.

**ఎటు చూసినా విధ్వంసం...అంధకారమే కనబడింది**

7 నెలల క్రితం వరకూ నిర్వీర్యమైన రాష్ట్రాన్ని చూశాం. అన్ని వ్యవస్థలు పతనమయ్యాయి. నిర్మాణ రంగమైతే గత ఐదేళ్లు అడ్రస్ లేకుండా పోయింది. అందుకే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చాం. ప్రజలు మమ్మల్ని నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్, 53 శాతం ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభించాం. గత ఐదేళ్లు ఎటు చూసినా అంధకారం...విధ్వసమే కనబడింది. ఇప్పటికీ సమస్యలు ఉన్నాయి. మొన్ననే రాష్ట్ర చరిత్రలో లేని విధంగా ప్రధాని మోదీ రూ.2.8 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, పెట్టుబడులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బ్రాండ్ ఏపీ ఇమేజ్‌తో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి.

**వ్యవసాయం, పర్యాటకం ఊపందుకోవాలి**

రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయి. గత ఐదేళ్లు ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కార్మికులకు సరైన ఉపాధి ఉండేది కాదు. మా ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానానికి శ్రీకారం చుట్టాం. ఇసుక కొరత లేకుండా చేశాం. ఎవరైనా ఇసుక లభ్యం కాకపోతే.. గట్టిగా అడిగే హక్కు ఈ ప్రభుత్వం ఇచ్చింది. నరెడ్కో సంస్థ అంచలంచెలుగా ఎదిగింది. రియలెస్టేట్ రంగం వాటా జీడీపీలో 7.3 శాతం ఉంది. 2047కు 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జిస్తుంది. అన్ని రంగాలు అభివృద్ధి చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. నాగరిక సమాజంలో నిర్మాణం అనేది నిత్యం జరుగుతూనే ఉంటుంది. అమరావతి అభివృద్ధి జరిగి ఉంటే ఈ ప్రాంతం మరింత నిలదొక్కుకుని ఉండేది. కానీ ఐదేళ్లు నిర్వీర్యం చేసి రాష్ట్రంలో నిర్మాణాన్ని నిలదొక్కకోకుండా చేశారు. కూల్చివేతలతో భయభ్రాంతులకు గురి చేయడంతో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది. నిర్మాణ, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా భూ సమస్యలు వస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రికార్డులు తారుమారు చేసి భూకబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా చేయాలని చూశారు. అందుకే అధికారంలోకి వచ్చాక రద్దు చేసి, యాంటీ ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం.

**టీడీఆర్ బాండ్ల దోషుల్ని వదిలిపెట్టం**

టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారు. అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టం... అమాయకుల్ని కాపాడతాం. 7 నెలల్లో రాష్ట్రంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి పనులు ప్రారంభిస్తున్నాం. తద్వారా 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తాం. ఇది స్వయం ఆధారిత ప్రాజెక్టు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశాం. అది పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతాయి. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాం. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతాం.

**అవకాశాలన్ని అందుకోవడంలో గుంటూరు ముందు**

ఐటీని అందిపుచ్చుకుని విదేశాలకు వెళ్లిన వారిలో గుంటూరు వాసులు ఎక్కువ. అందరికంటే ముందుండే అవకాశాలను అందిపుచ్చుకుంటారు. ఇతర దేశాల్లో మాదిరి రాష్ట్రంలోనూ స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టిస్తాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను గతంలో గుంటూరులో ఏర్పాటు చేశాం. అది బ్రహ్మాండంగా పని చేస్తోంది. ఇక ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అభివృద్ధి, సుపరిపాలన ప్రభుత్వం చేస్తుంది... వాటిని మీరు ముందుకు తీసుకెళ్లాలి. నిర్మాణ రంగంలో మన రాష్ట్రాన్ని మించిన పాలసీ ఉండదు. వీలైనన్ని నిబంధనలు సరళతరం చేశాం. రాబోయే రెండు నెల్లలో డ్యాష్ బోర్డు తెస్తాం. మీరు తెచ్చిన వినతులను త్వరలోనే పరిష్కరిస్తాం. నిర్ణీత సమయానికే అనుమతులు ఇస్తాం... ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకుంటాం. మీరు కూడా ఎక్కడా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడకుండా ఉండాలి. ఇప్పటిదాకా నిదానించిన నిర్మాణరంగాన్ని నిలబెడుతున్నాం.. ఇంకా మీరే నడవాలి... పరుగెత్తాలి. గతాన్ని మర్చిపోండి. నిర్మాణ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వచ్చాయి. వాటిని ఉపయోగించుకుంటే రూ.500 సంపాదించేవాళ్లు రూ. 1,500 సంపాదించవచ్చు.

**దేశంలో అమరావతి లాంటి కొత్తనగరం రాదు**

దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదు. కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తాం. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను అభివృద్ధి చేస్తాం. భవిష్యత్తులో పట్టణాభివృద్ధి జరిగి మన నగరాలు కూడా అగ్రస్థానంలో ఉండాలి. అనధికారిక నిర్మాణాలు చేపట్టవద్దు. ఇసుకను ఉచితంగా ఇస్తాం. ఎక్కడా ఇసుక అక్రమ రవాణాను అనుమతించం. దీనిపై ఇప్పటికే కలెక్టర్ల, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చాం. అధికారులు తప్పు చేసినా క్షమించను. అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**● రైతు యాతం నాగేశ్వరరావుకి గోవులు అందజేత ● రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం ● మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో అతి తక్కువ సమయంలో గోకులాల నిర్మాణం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం, కుమారపురంలో మినీ గోకులాన్ని ప్రాంభించారు. శ్రీ కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు.

మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ , పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ శ్రీ వేములపాటి అజయ కుమార్, కౌడా ఛైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ ఇంఛార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్వీఎస్ఎన్ వర్మ, కృష్ణంరాజు ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్

# సాంకేతిక సహకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి వీలుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక సహకారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఈ సంస్థ పనిచేసి మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఆర్టీజీ శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు సీఎస్ కు స్వాగతం పలికి ఆర్టీజీఎస్ చేపడుతున్న కార్యకలాపాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ సాంకేతిక యుగంలో, ప్రభుత్వ శాఖలో మెరగైన ఫలితాలు రాబట్టడానికి అవకాశాలు అపారంగా ఉన్నాయని తెలిపారు. ఆర్టీజీఎస్ ను ప్రభుత్వంలో సాంకేతికపరంగా ఒక కటింగ్ ఎడ్జ్ గా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. తానుకూడా ఇకపైన ఆర్టీజీఎస్ కార్యకాలాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని చెప్పారు. పౌరులకు ప్రభుత్వ సేవలను, పాలనను మరింత చేరువ చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావాలని సంకల్పించారని విజయానంద్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ను సంబంధించి పనులు ఎంతమేరకు వచ్చాయని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌కు సంబంధించి అన్ని అన్ని పనులు దాదాపుగా పూర్తి చేశామని చెప్పారు. దానికి సంబంధించి డెమోను సీఎస్ కు చూపించారు. 150 రకాల సేవలను ప్రజలకు దీని ద్వారా అందించడాని సిద్ధంగా ఉన్నామన్నారు. దాంతో పాటు ప్రజలు తమ ఫిర్యాదులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే వీలు కల్పిస్తున్నామని చెప్పారు. దీనిపై సీఎస్ స్పందిస్తూ వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలందరికీ సులభంగా అర్థమయ్యేలా ఇంగ్లీషు, తెలుగు రెండు భాషల్లో ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వంలోని ప్రతి శాఖతోనూ ఆర్టీజీఎస్ సమన్వయం చేసుకోవాలని సీఎస్ విజయానంద్ సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న ఇన్నోవేషన్ టెక్నాలజీలను ఆయా శాఖలకు పంపి, వారి ఆర్టీజీఎస్ నుంచి ఇంకా ఏం కావాలని కోరుకుంటున్నారో వారితో నేరుగా చర్చించి, ఆయా శాఖల అవసరాలకు అనుగుణంగా సాధ్యమైనంతమేర సాంకేతిక సహకారం అందివ్వాలని సూచించారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

**● లక్ష్య సాధనకు అందరి సహకారం కావాలి ● 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల ఉప సంఘం తొలి సమావేశం ● పాల్గొన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు ● దిశానిర్దేశం చేసిన మంత్రుల ఉప సంఘం ఛైర్మన్ నారా లోకేష్**




ఉండవల్లి: కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయమని, సమన్వయ లోపం లేకుండా లక్ష్య సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటుచేసిన మంత్రుల ఉపసంఘం తొలి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రుల ఉపసంఘం ఛైర్మన్ నారా లోకేష్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, సీఎస్ కే.విజయానంద్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కలిసికట్టుగా మేనిఫెస్టోను రూపొందించడం జరిగింది. అందులో తొలి హామీ ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిన. దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా మేనిఫెస్టోలో ఒక నెంబర్ పెట్టి.. ఇన్ని ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పలేదు. మేం చెప్పాం. దానికి కారణం నేను యువగళం పాదయాత్రలో భాగంగా గంగాధర నెల్లూరుకు వెళ్లినప్పుడు ఓ తల్లితో మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని ఆ మహిళను అడిగినపుడు.. ఆమె ఒక్కటే చెప్పింది. భర్త తాగుబోతు చనిపోయాడు, కష్టపడి తన ఇద్దరు బిడ్డలను చదివించానని, వారిద్దరికి ఉద్యోగాలు కల్పించాలని కోరింది. కూటమి మేనిఫెస్టో ఓ గదిలో కూర్చొని రూపొందించింది కాదు.. క్షేత్రస్థాయి అనుభవాలతో రూపొందించింది. అందులో భాగంగానే 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలి. ప్రతి 15 రోజులకోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరుగుతుంది. నెలలో ఒకసారి ముఖ్యమంత్రి గారితో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగు తుంది. పెట్టు బడులు, ఉద్యోగాల కల్పనను ట్రాక్ చేయాల్సిన అవసరం ఉంది. గడచిన ఐదేళ్లలో ఏం జరిగిందో అందరం చూ శాం. చెప్పుకునే స్థాయిలో పెట్టుబడులు రాలేదు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక మనకంటే ముం దు వరుసలో ఉన్నాయి. పెట్టుబడులు తీసుకురావడం అంత సులభం కాదు.. చాలా సమయం పడుతుంది. మళ్లీ జగన్ రెడ్డి రాడనే గ్యారంటీని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పీపీలను రద్దు చేశారు. పలు పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమి వేశారు. వారిని బతిమిలాడి రాష్ట్రానికి తీసుకువచ్చే పరిస్థితి. 1995-2004తో పోల్చుకుంటే రాష్ట్రాల మధ్య పోటీ పెరిగింది. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వివిధ ప్రభుత్వ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలి. పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, భూకేటాయింపులు త్వరితగతిన మంజూరయ్యేలా చూడాలి. కేంద్రం, ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలువుదాం. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరగాలి. ఉద్యోగాలు కల్పిస్తేనే జీతాలు ఇచ్చే పరిస్థితి. నెలకు రూ.4వేల కోట్ల లోటుతో రాష్ట్రం నడుస్తోంది. అందరం కలసి 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషిచేద్దాం.

కూటమి పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గా ఈడీబీ వ్యవహరిస్తుంది. లక్ష్య సాధనకు అందరి సహకారం కావాలి. ఒక్క పెట్టుబడి కూడా పొరుగు రాష్ట్రానికి వెళ్లడానికి వీలులేదు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించాలని, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగ, ఉపాధి కల్పనపై ఎక్కువ దృష్టి పెట్టింది. ఐదేళ్లు రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అహర్నిశలు కృషిచేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నారు. పర్యాటక రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయి. లక్ష్యసాధనకు తమవంతు బాధ్యత వహించాలని, శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ప్రణాళికలు, భవిష్యత్ లక్ష్యాలను ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, పరిశ్రమలు, ఆరోగ్యం, హోమ్, మానవ వనరులు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్(), జీఎస్ డబ్ల్యూఎస్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, కార్మిక, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్, పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్ మెంట్, సెర్ప్, పర్యాటకం, రవాణ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్‌వి శవ రాజకీయాలు : సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమని బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. తొక్కిసలాట ఘటనపై ఆమె మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్రపూరితంగా చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని కావాలని అలా చేశారు. ఈ విషయంపై క్లారిటీ వచ్చాక మాట్లాడతాం. సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్వయంగా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతులకు 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మాజీ సీఎం జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. సీఎంగా ఉండగా జగన్ ఏమి చేశారో మాకు తెలుసు. బాబాయ్ గొడ్డలి పోటు, కోడికత్తి, గులకరాయి డ్రామాలు తెలుసు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 30 మంది చనిపోయారు. రాజకీయ ఉనికి కోసమే జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. జగన్ పాలనపై విరక్తి చెంది జనం 11 సీట్లకు పరిమితం చేశారు. జగన్ ఏనాడైనా జనంలోకి వచ్చారా దోచుకున్నది దాచుకోవడానికి పరిమితమయ్యారు.. అని వ్యాఖ్యానించారు. కాగా.. ఈ ఘటనపై తాజాగా అనంతపురం రేంజ్ డీఐజీ స్పందించారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని అనంతపురం రేంజ్ డీఐజీ తెలిపారు. 2500 మంది సిబ్బందితో పది రోజులు పాటు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మొన్న జరిగిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని.. ఊహించనిదన్నారు. భక్తుల భద్రతపై పూర్తి భరోసా పోలీసు శాఖ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై భక్తులు వద్ద ఏమైన ఆధారాలు ఉంటే సమర్పించాలని.. దర్యాప్తు సహకరించాలని కోరారు. ఘటన జరిగిన సమయంలో 90 మంది పోలీసులు బైరాగిపట్టడా కేంద్రం వద్ద ఉన్నారని డీఐజీ తెలిపారు. గేటు తెరిచే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారా? లేదా? అన్న దిశగా దర్యాప్తు ప్రారంభించినట్టు వెల్లడించారు.

## టీటీడీ స్వయంగా వెళ్లి

# నష్టపరిహారం చెల్లిస్తుంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో టీటీడీ పాలకమండలి నేడు అత్యవసర సమావేశం నిర్వహించింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు ఆదేశించిన అనుసారం అత్యవసర పాలకమండలి సమావేశం నిర్వహించినట్లు టీటీడీ ఛైర్మన్ తెలిపారు. సీఎం ఇచ్చిన ఆదేశాలను పాలకమండలిలో చర్చించి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మృతులపట్ల పాలకమండలి తీవ్ర సంతాపం తెలిపిందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొకరికి 25 లక్షలు, తీవ్రంగా గాయపడ్డ వారికి 5 లక్షలు.. గాయపడ్డ వారికి 2 లక్షలు.. మృతుల కుటుంబ సభ్యుల చదువును టీటీడీ భరిస్తుంది. టీటీడీ స్వయంగా వెళ్లి నష్టపరిహారాన్ని అందిస్తుంది. జ్యూడిషల్ విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.. చనిపోయిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పిస్తూ నిర్ణయాలు తీసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ ప్రకటించారు. ఉద్దేశ పూర్వకంగా జరిగిన సంఘటన కాదు.. ఏర్పాట్లు సరిగ్గా లేని ఒకటి రెండు చోట్ల ఘటన చోటు చేసుకుంది. ఈ ఏడాది 10 రోజులపాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తాం. రెండు రోజుల నిర్వహణపై ఆగాక సలహా మండలి సలహా మేరకు నిర్ణయం తీసుకుంటాం. దర్శనకు వెళ్లాలంటేనే టోకెన్స్ కావాలి అని మాత్రమే చెప్పాం.. తిరుమలకు భక్తులను అనుమతిస్తాం అని వెల్లడించాం. తప్పు జరిగింది.. క్షమాపణ చెప్తే చనిపోయిన భక్తులు తిరిగిరారు కదా? జ్యూడీషియల్ ఎంక్వయిరీలో అన్ని వివరాలు భయటకి వస్తాయి.. జ్యూడీషియల్ ఎంక్వయిరీలో అన్ని వివరాలు భయటకి వస్తాయి అని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు.

# జగన్ గుట్టు విప్పిన మంత్రి ఆనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతిలో తొక్కిసలాటలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న భక్తులను పరామర్శించిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలిపై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తిరుపతిలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ పరామర్శకు ముందు ఆసుపత్రిలో బాధితులకు నగదు కవర్లు ఇచ్చి.. సీఎం చంద్రబాబును తిట్టాలని చెప్పారని మండిపడ్డారు. క్షతగాత్రులకు నగదు కవర్లు ఇస్తున్న దృశ్యాలు.. ఆసుపత్రిలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయని చెప్పారు. పరామర్శ పేరుతో వైఎస్ జగన్ దుష్టచతుష్టయ యాత్ర చేశారని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)ని భ్రష్టు పట్టించిన ఆ నలుగురే.. గురువారం వైఎస్ జగన్ వెంట ఉన్నారని గుర్తు చేశారు. జగన్ వెంట ఉన్న దుష్టచతుష్టయంలో ఒకరు... ఆయన కంటే ముందే ఆసుపత్రిలోకి వెళ్లారని తెలిపారు. ఆసుపత్రిలో బాధితులకు నగదు కవర్లు ఇచ్చి.. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలని వారికి సూచించారన్నారు. పరామర్శకు వెళ్లి.. ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై ఆరోపణలు చేయాలంటూ నగదు కవర్లు ఇచ్చి వస్తారా? అంటూ వైసీపీ అగ్రనేతలను ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

# ఏపీ ప్రజలకు ప్రధాని మోడీ వెన్నుపోటు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. హోదా ఇస్తామని మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు. ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే... జగన్ది అక్రమ సంబంధం. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్... రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు.

# సంక్రాంతి వేళ ఎక్సైజ్ శాఖ పటిష్ట నిఘా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్రాంతి పండుగ సందర్భంగా అక్రమ మద్యం పై పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్ నిశాంత్ కుమార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర స్థాయిలో ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు (ఎన్‌ఫోర్స్‌మెంట్), జిల్లా ఎక్సైజ్ అధికారులు , స్టేషన్ హౌస్ అధికారులను భాగస్వామ్యం చేసి భద్రతా చర్యలను చర్చించి మార్గదర్శకాలను జారీ చేశారు. ఆటంకం రహిత మద్యం సరఫరా: డిప్యూటీ కమిషనర్లు ఏ పి ఎస్ బి సి ఎల్ డిపోలను ఉపయోగించి, లైసెన్సీలకు ఇండియన్ మేడ్ లిక్కర్, బీర్ నిత్యం అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. మద్యం అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా సమర్థవంతమైన నిల్వ నిర్వహణ చేయాలి. నిల్వల పర్యవేక్షణ, నాణ్యత నిర్ధారణ: అన్ని డిపోలలో నిల్వలు చక్కగా అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని 24 గంటలు పర్యవేక్షించాలి. సరఫరాదారులతో సమన్వయం చేసి నిల్వలు తక్షణమే నింపి తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలి. పండుగ సమయంలో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండటం చాలా అవసరం. నాటుసారా తయారీపై దాడులు: గ్రామాల్లో దాడులను పెంచి, నాటుసారా తయారీ, అమ్మకం, వినియోగాన్ని నివారించాలి. ప్రజల సమావేశాలు జరిగే ప్రదేశాలలో నకిలీ మద్యం, కల్తీ తాటి కల్లు విక్రయాలను అడ్డుకోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలి.



# కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,
- రేషన్ కార్డుల జారీ పై దిశానిర్దేశం చేసిన సీఎం

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ఈనెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని ఇప్పటికే సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే.. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 6 వేల చొప్పున ఏడాదికి 12 వేలు ఇవ్వాలని ఇటీవల కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

ఈ క్రమంలో.. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లపై విస్తృత ప్రచారం కోసం గ్రామ సభలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్ట్యా, ప్రభుత్వ పథకాల ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పలు కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఇప్పటికే సూచించారు. ఈ క్రమంలో ఈ సమావేశంలో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు పద్ధతులు, ఇంకా చేపట్టవలసిన చర్యల గురించి కలెక్టర్లతో సీఎం చర్చించారు. ఇదిలా ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు చేపడుతున్నారు.

# హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీ

- చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు
- న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుంది
- చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం
- ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి
- కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మారుస్తాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- సీఐఐ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. కాలుష్యకారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ



కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు వార్నింగ్

- సంక్రాంతి పండగకు ప్రత్యేక బస్సులు నడుపుతున్న తెలంగాణ ప్రభుత్వం
- 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతుందని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రయాణికులకు అవసరమైన మరిన్ని బస్సులు నడపడానికి ఆర్టీసీ సిద్ధంగా ఉంది



తెలంగాణ బ్యూరో్ప్రతినిది: సంక్రాంతి పండగకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బస్సులు నడుపుతుంది. హైదరాబాద్ సహా.. ప్రధాన నగరాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు, 16 నుంచి 20వ తేదీన వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. టీజీఎస్ ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులను నడపుతుంది. అయితే.. ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు వెల్లడించింది. రోజు వారీగా నడిపే బస్సుల్లో అదనపు ఛార్జీలు ఏమీ ఉండవని ఆర్టీసీ తెలిపింది. సంక్రాంతి పండగ కోసం ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతుందని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికులకు అవసరమైన మరిన్ని బస్సులు నడపడానికి ఆర్టీసీ సిద్ధంగా ఉందని అన్నారు. మరోవైపు.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలకు మంత్రి వార్నింగ్ ఇచ్చారు. పండగ సమయంలో ప్రయాణికుల వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అదనపు ఛార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్ చేస్తామన్నారు. ప్రయాణికులకు ఏ సమస్య వచ్చినా.. రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. పండగ పూట ప్రైవేట్ ట్రావెల్స్ ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు ఇచ్చారు.

# కేటీఆర్ తీరుజబర్దస్త్ కామిడీ

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మాజీ మంత్రి కేటీఆర్ తీరు జబర్దస్త్ కామిడీ షో లా కనిపిస్తోందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏసీబీ విచారణకు వెళ్తూ భయంగా నటించారని.. విచారణ తర్వాత బయటకు వచ్చిన కేటీఆర్‌ను స్వాతంత్ర సమర యోధుడు అయినట్లు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారన్నారు. కనకపు సింహాసనమైన సీఎం కుర్చీ మీద ఒక్కరోజులో రేవంత్ రెడ్డి కూర్చోలేదన్నారు. అంచలంచెలుగా ఎదిగి అధిష్టానం నిర్ణయంతో సీఎం అయ్యారని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని టీఆర్ఎస్‌కు తాము ఇచ్చామని.. కానీ ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదని విమర్శించారు. రెండు లక్షల రైతు రుణమాఫీని ఆరునెలల్లో తమ ప్రభుత్వం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు కూడా త్వరలో వేయబోతున్నామన్నారు. పారిశుధ్య కార్మికులకు గ్రీన్ ఛానెల్ ద్వారా జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి రూ.12వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. ఆ కార్డు ప్రతీ పథకానికి ఉపయోగపడనుందని తెలిపారు. పేద ప్రజల కష్టార్జితం రూ.55 కోట్లు విదేశీ కంపనీకి అప్పగించి లుచ్చా పని చేసింది కేటీఆర్ అంటూ విరుచుకుపడ్డారు.

# స్పెషల్ షోలు రద్దు చేశామంటూ మళ్లీ ఏంటిది

- గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు
- బెనిఫిట్ షోలపిల్‌పై హైకోర్టులో విచారణ
- తెలంగాణ సర్కార్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోలకు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధరాత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి



విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను ఈరోజు వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.



# ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి కీలక విషయాలు వెల్లడి

- ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు
- హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి
- దాదాపు 6 గంటలుగా ప్రశ్నించిన ఏసీబీ అధికారులు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం దాదాపు 6 గంటలుగా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను పరిశీలించిన ఏసీబీ అధికారులు వాటిని బీఎన్ఎల్ రెడ్డి ముందు ఉంచి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు రూ.55 కోట్లు రిలీజ్ చేయడంలో బీఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. ఈ మేరకు నేడు విచారణ చేపట్టింది. అయితే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేసినట్లు విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు. నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

# ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసు అంశాలను కేసీఆర్‌కు కేటీఆర్ వివరించారు. నిన్న జరిగిన ఏసీబీ విచారణతో పాటు పలు అంశాలను పార్టీ అధినేతతో కేటీఆర్ చర్చించారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌కు సంబంధించి గురువారం ఉదయం ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. నలుగురు విచారణాధికారుల బృందం సుమారు 7 గంటల పాటు.. 82 ప్రశ్నలు అడిగింది. అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు కేటీఆర్ ఓపిగ్గా సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. ఫైల్ మూమెంట్ పైన ఏసీబీ సంధించిన ప్రశ్నలకు 'ఫైల్ మూమెంట్‌కు చట్టపరంగా బాధ్యత వహించే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎందుకు నోటీసు ఇవ్వలేదు?' అని కేటీఆర్ ప్రశ్నించినట్టు సమాచారం. ముఖ్యంగా క్యాబినెట్ ఆమోదం లేకుం డా డబ్బులు ఎలా బదిలీ చేశారనే అంశం గురించి ఏసీబీ ప్రశ్నించినప్పుడు.. 'క్యాబినెట్ ఆమోదం లేకుండా రేసును రద్దు చేసిన సీఎం ను బాధ్యుడిగా చేయాల్సి వస్తుంది. ఆ పని ఎందుకు చేయలేదు' అని కేటీఆర్ అడిగినట్టు తెలిసింది. రేసు రద్దు వల్ల జరిగిన నష్టానికి ముఖ్యమంత్రి పైన కూడా కేసు నమోదు చేయాలని కేటీఆర్ కోరినట్టు సమాచారం. కొన్ని ప్రశ్నలనే తిప్పితిప్పి విచారణ బృందం అడిగినట్టు తెలిసింది. విచారణ అధికారులుగా ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రుతిరాజ్, అడిషనల్ ఎస్పీలు శివరాం శర్మ, నరేందర్‌రెడ్డి, కేసు విచారణాధికారి డీఎస్పీ మాజీద్ ఖాన్ కలిసి ఓ ప్రత్యేక గదిలో కేటీఆర్‌ను ప్రశ్నించారు.

# అసెంబ్లీలో చెప్పింది ఒట్టిదేనా?

- సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది
- ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదన్నారుగా
- సీఎంపై హరీష్ రావు ఫైర్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందన్నారు. గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. . రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు' అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రకటించారు. 'గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి



చెందారు. మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్ తీసుకున్నారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి' అని హరీష్ రావు ప్రశ్నించారు.

# మీరు మాట్లాడితే ఒప్పా

## అదే కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది?

- రేవంత్‌కు ఆర్ఎస్పీ సూటి ప్రశ్న..!

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ఎలక్ట్రిక్ వాహనాల గురించి మీరు మాట్లాడితేనేమో ఒప్పు.. అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. హైటెక్ సిటీలోని సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని, హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. నాడు కేటీఆర్ తలపెట్టిన మొబిలిటీ వ్యాలీ ఐడియాను కవర్ పేజీ మార్చి రేవంత్ రెడ్డి భలే తస్కరించారు అని ఆర్ఎస్పీ విమర్శించారు. ఇవాళ నిర్వహించిన సీఐఐ సమావేశంలో ఆద్యంతం ఎలక్ట్రిక్ వాహనాల గురించే మీరు మాట్లాడారు. నిజానికి ఐదేండ్ల క్రితమే కేటీఆర్ వీటి గురించి జీవోలు తీసుకొచ్చారు. ఇండస్ట్రీలో ఆ బజ్ సృష్టించడానికే ఫార్ములా-ఈ రేసులను తీసుకొచ్చారు. దాన్ని మీరు అవినీతి అని అంటున్నారు. ఏలాంటి చర్చకు కూడా మీరు సిద్ధంగా లేరు. ఎందుకు.. అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అసలు మీ ఫ్యూచర్ సిటీకి, మొబిలిటీ వ్యాలీకి తేడా ఏమిటో చెప్పండి అని రేవంత్‌కు ఆర్ఎస్పీ సవాల్ విసిరారు. ఈ రోజు మీ మాటల్లో కొన్ని .. ఫ్యూచర్ సిటీని కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించాం. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా అమ్ముడవుతున్న





రాష్ట్రం తెలంగాణ. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్‌లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నాం. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీలు, సోలార్ వంటి పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు కాబోతున్నాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మాతో కలిసి రండి.. కలిసి అద్భుతాలు సృష్టిద్దాం.. భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నత వ్యాపార సౌలభ్యాన్ని నేను మీకు అందిస్తాను అని రేవంత్ వ్యాఖ్యానించినట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మీరు మాట్లాడితేనేమో ఒప్పు, అదే విషయం కేటీఆర్ మాట్లాడితే తప్పు ఎట్లయితది? అసలు ఇందులో నేరమెక్కడున్నది..మీరూ రోజూ కక్ష సాధింపులు చేస్తూ ప్రభుత్వ పాలసీలన్నింటి మీద అక్రమ కేసులు పెడుతూ పోతే ఏ అధికారి పనిచేస్తడు, ఏ కంపెనీ పెట్టుబడులు పెడ్తది.. చెప్పండి.. అని ఆర్ఎస్పీ నిలదీశారు. మీ బంధువులకు, బినామీలకు అప్పజెప్పినంత ఈజీ కాదు పారిశ్రామిక అభివృద్ధి రేవంత్ రెడ్డి. రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని కష్టపడాల్సి ఉంటది. ఇందులో ఎన్నో నిరాశలు తిరస్కారాలు ఉంటయి. మీ పక్కన ఉన్న అధికారులను అడగండి చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళితే సహించం

- బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం బీసీ మేధావులతో చర్చించాలి
- కులగనణ సర్వేను వంద శాతం పూర్తి చేయాలి
- రిజర్వేషన్ల పై అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి అఖిలపక్షంతో వెళ్లాలి
- బీసీలు రూపొందించిన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలి
- బీసీ మేధావుల సమావేశంలో బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీల నేతలు వెల్లడి





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామంటే బీసీలు చూస్తూ ఊరుకోరని తమిళనాడు రాష్ట్ర తరహాలోనె తెలంగాణలో కూడా తాజా బిసి రిజర్వేషన్లను పెంచిన తర్వాతనే గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని అఖిలపక్ష పార్టీలు, బీసీ మేధావులు, బిసి సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాదులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లొ అఖిల భారత బీసీ ఫెడరేషన్ మరియు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో "లితెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగన నిర్వాహణ- జనాభా దామాస ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు" పై బీసీ మేధావుల సమాలోచన సమావేశం జరిగింది బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వి కృష్ణ మోహన్ రావు, బిఎస్ రాములు, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, బీసీ మేధావుల ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ మురళీ మనోహర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సమావేశానికి బీసీ నేతలు డాక్టర్ విజయభాస్కర్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ లు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బిసి కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగల ఈశ్వరయ్య రూపొందించిన "42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంపు సాధ్యమే" అని దానిపైన ఒక బిసి యాక్ట్ ముసాయిదాను రూపొందించి, దీనిని మేధావుల సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఎ విధంగానైతే మొత్తం రిజర్వేషన్లు 69 శాతం పెంచుతూ ఆ రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసి దాన్ని అమలు చేయాలని అఖిలపక్షంతో దిల్లికి కలిసి వెళ్లి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో రిజర్వేషన్లు చేర్పించి నట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీ రిజర్వేషన్లు జనాభాకు దామాస ప్రకారం పెంచి రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణులు, అఖిలపక్ష పార్టీలు, బీసీ మేధావులు, బీసీ సంఘాలతో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి కులగనణ పై బీసీ రిజర్వేషన్లపై రూట్ మ్యాప్ ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. టిఆర్ఎస్ నేతలు బండ ప్రకాష్ వి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని బీసీలను మోసం చేయాలని చూస్తే బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోదని వారు హెచ్చరించారు బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం చడిచప్పుడు కాకుండా వ్యహరిస్తుందని ఈ వైఖరి సరికాదని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరావత్ అనిల్, అద్దంకి దయాకర్ లులి మాట్లాడుతూ కులగనన ముగిసిన వెంటనే కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, రాహుల్ గాంధీ మాటే తమ ప్రభుత్వానికి వేదం అన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీసీ మేధావులతో చర్చించడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని, త్వరలోనే సీఎం రేవంత్ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ లతో మాట్లాడి బిసి మేధావులు, సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. బిజెపి పార్టీ నేతలు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తాడూరు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపిస్తే తమ పార్టీ రాష్ట్ర శాఖ తరపున కూడా కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని విన్నవిస్తామని బీసీ రిజర్వేషన్ల పెంపట్ల భారతీయ జనతా పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్, ధర్మ సమా జ పార్టీ అధ్యక్షులు విశారదన మహారాజ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ లు వి కృష్ణమోహన్రావు, బి ఎస్ రాములు, బీసీ మేధావులు ఫోరం నాయ కులు ప్రొఫెసర్ మురళి మనోహర్‌బి ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ తిరు మలి, జూలూరు గౌరీ శంకర్, పల్లె రవికుమార్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సాయి నరేందర్, బత్తుల సిద్దేశ్వర్, డాక్టర్ బండి సాయన్న, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, సునీల్ గౌడ్, ప్రొఫెసర్ కె నరేందర్, కుందారం గణేష్ చారి, బాలరాజ్ గౌడ్, డీటి మల్లయ్య, వరలక్ష్మి, మని మంజరి డాక్టర్ రమ తదితరులు పాల్గొన్నారు.

**VISAKHAPATNAM INDUSTRIAL WATER SUPPLY COMPANY**
TN No:-09/2024-2025/SGM/GM(VIWSCO) Dt: 09-01-2025
No. of works = 5 Value of work - Rs.296.01 Lakhs
Downloading starting Date:- 10-01-2025.
Tender Closing Date:- 24-01-2025.
Further Details at http://tender.apeprocurement.gov.in
O/o GM (VIWSCO) Cell No.8187898428
Sd/- CMD (VIWSCO)

నేడు విద్య వ్యాపారం అవుతున్న దిశలో ప్రయివేట్ సంస్థలు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు ప్రముఖ విద్యాసంస్థలలో విద్యార్థుల పై ఒత్తిడి ఎక్కువగా ఉంది. అదే కోవలో మరి కొన్ని విద్యా సంస్థలు ఉన్నాయి. అయితే ఎక్కువగా ఆ రెండు విద్యా సంస్థలలోనే మరణా లు జరుగుతుండడం భాద కరం. ప్రభుత్వ విద్యా సంస్థల మాదిరిగా అక్కడ ప్రణాళిక ఉండదు. ఒక్కో విద్యా సంస్థ ఒక్కో తీరుగా ఉంటాయి. పరీక్షల నిర్వహణ, సెలవుల తీరు వేరు వేరుగా ఉంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ విద్యా సంస్థలలో రెండవ శని వారం సెలవు ఉంటుంది. అదే ప్రైవేట్ విద్యా సం సంస్థలలో ఉండదు. పైగా ఒక వేళ సెలవు ఇచ్చిన మధ్యాహ్నం వరకు ' స్టాఫ్ ' ఉండి పోవాలి అంటారు. విద్యార్థులకు సెలవు ఇచ్చి పని చేసే వారిని రమ్మ నడం నియంతలు చేసే పని. మరో ముఖ్య విషయం ఏమనగా ఆదివారం ముం దు, వెనుక సెలవు పెట్టుకోకూడదు. సెలవులు కూడా ఎక్కువ పెట్టరాదు. కనీ సం రెండు లేక మూడు సెలవులైన ఉండాలి. రెండవ శని వారం ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తే అసలు స్టాఫ్ సెలవులే పెట్టుకోరు. ప్రైవేట్‌లో కూడా ఖచ్చితంగా సెలవు పాటించేలా ఆదేశాలు జారీ చేయాలి . అలా పాటించని విద్యా సంస్థలపై భారీ జరిమానా కాని గుర్తింపు రద్దు కాని చేయాలి. లోకల్ ముఖ్యమైన పండుగలు, జాతరలు ఉంటే సెలవు ఉండదు. విద్యార్థులు ఏమో పలచగా ఉంటారు. ప్రైవేట్ పాఠశాలలో కావొచ్చు, కళాశాలలో కావొచ్చు ఇదే ధోరణి కనపడుతోంది. పరీక్షల నిర్వహణ, మరీ ఘోరంయూనిట్ టెస్టులు ప్రక్కన పెడితే ప్రధాన పరీక్షలు అయిన క్వటర్లీ ., హాఫ్ ఎర్లీ పరీక్షలు ఇష్టానుసారం, ప్రశ్న

## ప్రయివేట్ విద్యాసంస్థల పై నియంత్రణ ఏది?

పత్రాలు కూడా రక రకాలుగా ఉంటాయి. ప్రభుత్వ షెడ్యూల్ పాటించరు. కనుక ప్రభుత్వ విద్యా సంస్థలలో ఏ పేపర్ వస్తుందో అదే నిర్వహిం చాలి. మరి పబ్లిక్ పరీక్షలు ఏమో ప్రభుత్వానివే కావాలి, టైమింగ్స్ కూడా ప్రభుత్వం నిర్వహించే టైం టేబుల్ వాడతారు. కేవలం పబ్లిక్ పరీక్షలు ఒక్కటే ఆయా విద్యా సంస్థలు, మిగతా సంస్థలు పాటిస్తాయి. వీటికేమో నిబంధనలు ఉండవు. ఇష్టాను సారంగా పరీక్షలు, సెలవులు ఇచ్చే ప్రైవేట్ విద్యా సంస్థలు ఇవి పాటిస్తున్నప్పుడు, మిగతా రూల్స్ ఎందుకు పాటించవు. పబ్లిక్ పటరీక్షలు కూడా స్వతహాగ నిర్వహించు కోవచ్చు కదా. ఊహు అల చేయవు. పబ్లిక్ పరీక్షలకేమో ప్రభుత్వ పేపర్స్ కావాలి. లేకపోతే వాటికి మనుగడ ఉండదు. పబ్లిక్ పరీక్షలప్పుడు ప్రభుత్వ షెడ్యూల్ అనుసరి స్తున్నప్పుడు మిగతా వాటిని ఎందుకు పాటించరు? ఈ విధానం మంచిది కాదు. ప్రభుత్వం ఓ చట్టం తెచ్చి, ప్రభుత్వ సెలవులు, పరీక్షలు అన్నీ ప్రైవేట్ విద్యా సంస్థలు పాటించేలా చేయాలి. యూనిఫామ్ కూడా ఒక్కో స్కూల్ ఒక్కో విధానాన్ని అనుస రిస్తూ ఉన్నాయి. ప్రభుత్వం కాని, ప్రైవేట్ కాని చదువుతున్న విద్యార్థులు అందరికీ ఒకే యూనిఫామ్ ఉండాలి. ఆ డ్రెస్‌ను అతను స్కూల్ విద్యార్థి అని అర్థం అవు తుంది. విద్యార్థులకు గుర్తింపు కార్డు కూడా ఇవ్వాలి. (ఇవి కొన్ని విద్యా సంస్థలు పాటిస్తున్నాయి ). సదరు విద్యార్థి చదువు మానేస్తే యూనిఫామ్, గుర్తింపు స్వాధీనం చేసుకోవాలి. ఫీజుల భారం ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతా ఒకే విధంగా లేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం – ఒకే ఎన్నికలు అంటున్న ప్పుడు ఇదెందుకు సాధ్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి ప్రయోగాత్మకంగా రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నిర్ణయాలు తీసుకోవాలి. ఆంధ్ర అంతా ఒక విధానం, తెలంగాణ అంతా ఒక విధానం ఉండాలి. తదనుగుణంగా మిగతా రాష్ట్రాలు కూడా ఒకే పరీక్ష, ఒకే సెలవు అనే పద్ధతి అమలు చేస్తాయి ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉండాలి. ప్రైవేట్ విద్యార్థులలో తీవ్ర ఒత్తిడి ఉంటోంది. ఆ ఒత్తిడికి తట్టుకోలేకే మరణాలు సంభవిస్తున్నాయి. ప్రైవేట్ వారికి ఒక ఆట స్థలం ఉండదు. అసలు క్రీడాలకే వారు ప్రాముఖ్యత ఇవ్వరు. టైం టేబులు లో కూడా పి. ఈ. టి పీరియడ్ ఉండదు. పి. ఈ. టి టీచర్లు ఉండరు. నిత్యం చదువే. వారి వికాసానికి చర్యలు ఏవి? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కనపడతాయి. స్టాఫ్ ను మాత్రం ప్రైవేట్ లో 'తోలు ' తీస్తున్నారు. అడ్మిషన్స్ కొసం ఆడ, మగ సైతం వాడుకుంటున్నారు. ఎండ కాలం లో వీళ్ళ అవస్థ చెప్పనలవి కాదు. ఒక ప్రైవేట్ పాఠశాల కాని కళాశాల కాని విద్యార్థుల పట్ల ప్రేమ పూర్వక ఆదరణ ఉంటే వద్దోద్దన్న అడ్మిషన్స్ వస్తాయి. అసలు కాన్వాస్ చేయకూడదు. కాకపోతే ఉపాధ్యాయులు కాని, అధ్యాపకులు కాని వారి తల్లితండ్రులను కలవ వచ్చు. దానికి ఓ ప్రణాళిక రూపొందించుకోవాలి. పేరెంట్స్ మీటింగ్ కు కొంతమంది రారు. సదరు విద్యార్థి ప్రగతి తెలియదు. అందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు పేరెంట్స్ గృహాలకు వెళ్ళి వివరిస్తే బాగుంటుంది. ఏది ఏమైనా ప్రభుత్వ విద్యా సంస్థలలోజరిగే పరీక్షలు, సెలవులు (రెండవ శని వారం కూడా ) ప్రైవేట్ విద్యా సంస్థలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే ప్రైవేట్ వాళ్ళే విద్యార్థులా!ప్రభుత్వ సంస్థలలో చదివే వాళ్ళు విద్యార్థులు కారా!అనే మీ మాంస ఎదురవుతుంది.

# కూటమి ప్రభుత్వంలో ప్రాంతీయ అసమానతలు



డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912


■ దొరుకుతున్నవి మాత్రం పేలవమైన పరిష్కారాలు ■ రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖ వచ్చి వెళ్లిన దేశ ప్రధాని ■ కనీస మాట కూడా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పై వినిపించలే ■ వేధిస్తున్న సమస్యలపై స్పందించక పోవడంతో తీవ్ర నిరాశ ■ రాయలసీమ నుంచి పలు సంస్థలు అమరావతికి తరలింపులు?

నిన్న ప్రధానమంత్రి అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పూడిమడకలో ఎన్టీపీసీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, ప్రభుత్వ రంగ సంస్థ మూడు దశల్లో రూ.65,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. మొదటి దశలో 2,500 ఎకరాల భూమిలో రూ.1,518 కోట్ల ప్రాజెక్టు అయిన కృష్ణపట్నం ఇండస్ట్రియల్ హబ్‌ను ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది 50,000 మందికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు. నక్కపల్లిలో రూ.1,877 కోట్లతో బల్క్ డ్రగ్స్ పార్కుకు కూడా మోదీ శంకుస్థాపన చేయనున్నారు. 11,542 కోట్ల పెట్టుబడితో, 2,002 ఎకరాల్లో బల్క్ డ్రగ్స్ పార్క్ 54,000 మందికి ఉపాధిని కల్పిస్తుందని అంచనా. దేశ ప్రధాని రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖ వచ్చి వెళ్లారు. భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో రాష్ట్రాన్ని వేధిస్తున్న సమస్యలపై స్పందించక పోవడం తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ ప్రాంతం, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గత నాలుగేళ్లుగా పోరాడుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ మాట మాత్రం కనీసంగా కూడా ఎత్తలేదు. పక్కనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కనీసం గా కూడా అడగలేదు. సరికదా, ఆయనను ప్రసన్నం చేసుకోవడానికే ఇద్దరూ పోటీ పడ్డారు. ముచ్చటగా ముగ్గురూ కలిపి ఈ సభా వేదికగా ఆంధ్ర రాష్ట్రానికి మోసం చేశారు.

సభంతా ఒకర్నొకరు పొగుడుకోవడంతోనే సరిపోయింది. ఆయన సభలో పదేపదే ప్రస్తావించిన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం, ఆయన విధానపరంగానే ద్వేషించే, ఒక ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన ఎన్ టిపిసి ద్వారా జరగడం ప్రభుత్వ రంగ ప్రాధాన్యత తెలుస్తోంది. మరోవైపు కడపలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించుకు పోవాలని ప్రభుత్వ పెద్దలు కృత నిశ్చయంతో ఉన్నారు. సంప్రదాయం, మార్గదర్శకాల్ని పక్కకు తోసి తమ పంతం నెగ్గించుకోవాలని చూస్తున్నారు. పాలకులు, పాలక పార్టీలు ఏవైనా సరే, దశాబ్దాల తరబడి రాయలసీమ నిర్లక్ష్యానికి గురవుతుందనడానికి . తిరుగులేని సత్యమిది. మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్న విషాదమిది.

ఇప్పటికే కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ లో భాగమైన ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ అమరావతికి తీసుకుపోయారు. తాజాగా, రాయలసీమ నుంచి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్, ఏపీఈఆర్సీ, వక్ఫ్ ట్రిబ్యునల్, సీబీఐ కోర్టు అమరావతికి తరలిస్తున్నారన్న వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీజీబీ ప్రధాన కార్యాలయం ని అమరావతికి తరలించడం అంటే రాయలసీమ ప్రజలంటే పాలకులకు లెక్కలేనితనమే కారణం. గ్రామీణ బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్ణయించబడే ప్రధాన కార్యాలయం వెనకబడిన జిల్లాలకే అవసరం



ఎక్కువ. అంతేకాక, ప్రధాన కార్యాలయం ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవ కాశాలకు కూడా వీలు కల్పిస్తుంది. పేద, మధ్యతరగతి, చిన్న సన్నకారు రైతులకు, చిన్నచిన్న వ్యాపారులకు, డ్వాక్రా సంఘాలు, చేతివృత్తులు, చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి సంఘాలకు, ఎదిగొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు – ఇలా అనేక రకాల వారికి రుణాలను ఇచ్చే బ్యాంకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్. రాయ లసీమకు జరిగిన అనేక అన్యాయాల కొనసాగింపుగానే అన్ని సంస్థల తరలింపు జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ వృద్ధి నమూనాలు వేతనాలలో సర్దుబాట్లు లేదా మూలధనానికి రాబడికి సంబంధించిన అంచనాలకు అనుగుణంగా లేవు, ఇది చివరికి ప్రాంతీయ ఆర్థిక కలయికకు దారితీస్తుంది, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ అసమతుల్యతలను తగ్గించడంలో ఏ రకమైన జోక్యం సహాయపడుతుందనేది ప్రశ్నగా మిగిలిపోయింది.

ఆంధ్రప్రదేశ్‌లో సమతుల్య ప్రాంతీయ వృద్ధికి ప్రయోజనకరంగా ఉండే నిర్దిష్ట విధానాలలో వ్యవసాయ ఉత్పాదకతను ప్రోత్సహించడానికి అంచన ఉన్న సంస్థలకు లావాదేవీల ఖర్చులను తగ్గించడానికి కోర్–అర్బన్ సెంటర్ మారుమూల గ్రామీణ ప్రాంతాల మధ్య మెరుగైన కమ్యూనికేషన్‌లను అభివృద్ధి చేయడం అభివృద్ధి చెందని ప్రాంతాలలో ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్య మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడానికి వినూత్న ఆర్థిక సాధనాలు ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కొన్ని విధాన ఎంపికలు వివాదాస్పదంగా లేవు, ఉదాహరణకు నాణ్యమైన విద్య ఆరోగ్య సౌకర్యాలు, మెరుగైన పారదర్శకత, పాలన, ఆర్థిక సేవల విస్తరణతో సహా విద్య నైపుణ్యం కలిగిన అభివృద్ధిలో పెట్టుబడి. అయితే, కోస్తాంధ్రలో నీటిపారుదల సౌకర్యాల ద్వారా వేగవంతం చేయబడిన 'హరిత విప్లవం' సాంకేతికత విజయాన్ని భౌగోళికంగా సమానంగా ప్రయోజనం లేని ప్రాంతాలలో పునరావృతం చేయలేము. రాయలసీమలోని పేద జిల్లాలకు చాలా భిన్నమైన విధాన జోక్యాలు అవసరం, ఉదాహరణకు తక్కువ నీటి–ఇంటెన్సివ్ వర్షాధార పంటలు, పశువులు వ్యవసాయేతర ఉపాధిని ప్రోత్సహించడం. మహిళలు వృద్ధుల కోసం సామాజిక మద్దతు కార్యక్రమాలను ప్రోత్సహించాలి. స్థానిక ప్రణాళిక నిర్ణయం తీసుకునే సంస్థలకు ఎక్కువ స్వయంప్రతిపత్తి ఉన్న పరిధీయ ప్రాంతాలపై అభివృద్ధి విధానాలు దృష్టి పెట్టాలి. స్థానిక అవకాశాలను గుర్తించడానికి ఉపయోగించుకోవడానికి ప్రభావవంతమైన వ్యూహాలను రూపొందించడానికి స్థానిక ఎన్నికైన సంస్థలు మెరుగైన స్థితిలో ఉండాలి. రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలు దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయి. కృష్ణా–పెన్నార్ ప్రాజెక్టు కట్టక పోవడం వలన రాయలసీమ ప్రాంతానికి జరిగిన నష్టం ఖచ్చితంగా డబ్బు పరంగా అంచనా వేయడం కష్టం. కృష్ణా–పెన్నార్ ప్రాజెక్టు వల్ల రాయలసీమలో విస్తారమైన ప్రాంతాలు సాగుకు నీటిని పొందగలిగేవి. ఇది వర్షాధారిత వ్యవసాయం పై ఆధారపడే పరిస్థితిని తగ్గించగలిగేది. కానీ, ఈ ప్రాజెక్టు లేకపోవడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత దశాబ్దాల పాటు తక్కువగానే ఉంది. కరువు పరిస్థితులు, పరిమిత సాగు నీటి వనరులు కారణంగా రాయలసీమ రైతులు భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కొన్నారు. రాయలసీమలో ఉపరితల నీటి వనరులు తక్కువగా ఉండటం వల్ల, భూగర్భ జలాలపై అధికంగా ఆధారపడాల్సి వచ్చింది. దీని ఫలితంగా భూగర్భ జలాలు తగ్గిపోయి రైతుల ఖర్చులు పెరిగాయి. రాయలసీమ తక్కువ ప్రభావంతో ఉండటం వల్ల ప్రణాళికా ప్రక్రియలో పక్కన పడిపోయింది. దీని ఫలితంగా దీర్ఘకాలిక అభివృద్ధిలో వెనుకబాటుపడింది. కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగ్గరాజపట్నం పోర్టు సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు రావలసిన ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలను కేంద్ర ప్రభుత్వం ఒక ప్రహసనంలా మార్చేసింది. వీటిపై కూడా కూటమి నేతలు నోరు మెదపడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే రాష్ట్రానికి ఏదో న్యాయం జరుగుతుందని కొంతమందికైనా వున్న భ్రమలు ఇప్పుడు క్రమేణా కరిగిపోతున్నాయి. విద్యుత్ చార్జీలు, ఇతర బాదుళ్లతో సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడు కోవాలన్నా, విభజన చట్టం అమలు కావాలన్నా, ఎడాపెడా వేస్తున్న భారాలను తిప్పికొట్టాలన్నా, చట్టపర హక్కులను నిలబెట్టుకోవాలన్నా ప్రజా పోరాటమే శరణ్యం.

# ముందు 'రిజర్వేషన్'.. ఆ తర్వాతే 'ప్లాన్'


-ఫిరోజ్ ఖాన్
9640466464


■ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలపై పార్టీల ఆలోచన ■ డెడికేటెడ్ కమిషన్ నివేదికపై ఆసక్తి ■ 56 శాతం బీసీలు ఉన్నట్లు గుర్తింపు! ■ రిజర్వేషన్ అనుకూలిస్తుందో లేదోనని ఆందోళన ■ అన్ని పార్టీల నేతల్లో గుబులు

స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను ఖరారు చేసింది. రాష్ట్రంలో 56 శాతం మంది బీసీలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిసింది. త్వరలో ఈ కమిషన్ సర్కారుకు నివేదికను అందజేయనుండగా.. పార్టీల్లో రిజర్వేషన్లపై టెన్షన్ నెలకొన్నది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయని అన్ని పార్టీలకు తెలిసినా.. రిజర్వేషన్లు ఖరారయ్యాకే పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్ర స్థాయి నాయకులకే కాకుండా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పట్టణ, గ్రామ లీడర్లలోనూ ఒక రకమైన టెన్షన్ నెలకొన్నది. తాము అనుకున్న ప్రకారం రిజర్వేషన్ రాకపోతే భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల పదవీ కాలం ముగిసింది. మరో నెల రోజుల్లోపు 95 శాతం మున్సిపాలిటీలకు సంబంధించి పాలకవర్గాల గడువు ముగియనుంది. అంతేకాకుండా ఒక మండలానికి కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు కచ్చితంగా ఉండాలని ప్రభుత్వం ఇప్పటికే చట్ట సవరణ చేసింది. ఈ నేపథ్యంలో ఏ స్థానానికి ఏ రిజర్వేషన్ వస్తుంది? తమకు అనుకూలిస్తుందా? లేదా? అనుకూలించకపోతే ఏం చేయాలి? సతీమణులను, బంధువులను బరిలో దింపాలా? లేక ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని రాష్ట్రస్థాయి నాయకులను కోరాలా? అనే సందిగ్ధం జిల్లా, నియోజకవర్గ, పట్టణ, గ్రామ నాయకుల్లో నెలకొన్నది.

**ముగిసిన 'జీపీ, జడ్పీ' పదవీ కాలం**

రాష్ట్రవ్యాప్తంగా 12,700కు పైగా గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలకు సంబంధించి సర్పంచుల పదవీ కాలం ముగిసి ఏడాదికి పైగా గడుస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఆలస్యంలో ప్రత్యేకా ధికారులను నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,984 ఎంపీటీసీ స్థానాలు, 535 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటి పదవీ కాలం గత ఆగస్టుతో ముగిసింది. దీంతోపాటు 453 మంది ఎంపీపీలు, 32 మంది జెడ్పీ చైర్ పర్సన్ల పదవీ కాలం సైతం ముగిసింది.



**త్వరలో ముగియనున్న 'పట్టణ' టర్మ్**

రాష్ట్రవ్యాప్తంగా 14 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో ఆసిఫాబాద్ మున్సిపాలిటీని కొత్తగా 2024 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. దీంతో ఆసిఫాబాద్ తోపాటు వివిధ కారణాలతో మందమర్రి, మణుగూరు, పాల్వంచ, జహీరాబాద్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగలేదు. రాష్ట్రవ్యాప్తంగా 8 కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం ఈ జనవరిలోనే మ–ుగియనున్నది. అయితే జీహెచ్ఎంసీ పాలవర్గం గడువు 2026 ఫిబ్రవరి వరకు, ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, అచ్చంపేట, జడ్చర్ల, సిద్దిపేట, కొత్తూరు, నకిరేకల్, మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు 2026 మే నెల వరకు ఉన్నది. ఈ నేపథ్యంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలతోపాటు మున్సిపాలిటీల ఎన్నికలు సైతం నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సమీప గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపడుతున్నది. అందులో భాగంగా వార్డుల విభజనపై సైతం కసరత్తు చేస్తున్నది.

**ఆశావహుల్లో రిజర్వేషన్ టెన్షన్**

సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేయాలనుకున్న గ్రామ, మండల, పట్టణ లీడర్లకు ఇప్పుడు రిజర్వేషన్ టెన్షన్ పట్టుకున్నది. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఎలా వస్తుందోనని, తాము పోటీ చేయాలనుకున్న స్థానం ఎవరికి రిజర్వ్ అవుతుందోననే ఆందోళన నెలకొన్నది. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఒక్కో స్థానానికి నలుగురైదుగురు పోటీ పడుతున్నారు. పలు స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేయాలని భావిస్తున్న వారు కూడా చాలా మందే ఉన్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ తమకు అనుకూలంగా ఉంటుందో, లేదోనని తమకు తెలిసిన నాయకులను ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఓటరు జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నట్లు స్పష్టమైంది. ఈ నేపథ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతోపాటు అందులో మహిళలకూ రిజర్వేషన్లు కేటాయిస్తే తమ సతీమణులను బరిలోకి దింపేందుకు నేతలు సిద్ధమవుతున్నారు.

**రిజర్వేషన్లు తేలాకే పార్టీల ప్లానింగ్..**

రిజర్వేషన్లు తేలాకే పట్టణ, గ్రామీణ ఎన్నికలపై పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని పార్టీలు భావిస్తున్నాయి. అయితే ఇప్పటికే ఎన్నికలపై కార్యకర్తలు, నాయకులను సిద్ధం చేసేందుకు కార్యక్రమాలు ప్రారంభించాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జిల్లాల పర్యటనను ప్రారంభించారు. స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేస్తున్నారు. బీజేపీ కూడా రాష్ట్రరాజధానిలో సమావేశాలు నిర్వహిస్తూ నాయకులను సమాయత్తం చేస్తున్నది. బీఆర్ఎస్ లో నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకులు తమతమ క్యాడర్ ను సిద్ధం చేస్తున్నారు. అయితే రిజర్వేషన్లు తేలాకే పూర్తిస్థాయిలో ప్రణాళిక రూపొందించవచ్చని, పరిస్థితులకు అనుగుణంగా ప్లానింగ్ చేసుకోవాల్సి ఉంటుందని ఆయా పార్టీల రాష్ట్రస్థాయి నాయకులు చెబుతున్నారు.

# నేరాలకు మూలం- జైలు వ్యవస్థలు,సమస్యలు, సంస్కరణలు




డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.


నేరం అనేది సమాజ చట్టాలను లేదా నిబంధనలను ఉల్లంఘించే ప్రవర్తన లేదా చర్య. ఇది వ్యక్తులకి, కుటుంబానికి, సమూహాలకి లేదా రాష్ట్రానికి,దేశానికి హాని కలిగిస్తుంది. నేరాలు చిన్న అపరాధాలు ట్రాఫిక్ ఉల్లంఘనల నుండి, ఘోరమైన నేరాలు హత్య, దోపిడి, మోసాలు.వరకు ఉంటాయి.

**నేరాల మూలకారణాలు:** నేరాలు చేయటానికి పలు కారకాలు,కారణాలు దోహదం చేస్తాయి.అవి సంక్లిష్టమైనవి,వీటికి అనేక పార్శ్వాలు ఉంటాయి. వాటిలో కొన్ని: పేదరికం,ఆర్థిక అసమానతలు, అవిద్య, ఉద్యోగ అవకాశాల కొరత,కుటుంబ సమస్యలు, తల్లిదండ్రుల పెపకం,సహ వయస్కుల చెడు సహచర్యం,సెక్స్ ప్రభావం నేరాలను ప్రేరేపిస్తాయి.వీటికి తోడు మానసిక, ఆరోగ్య సమస్యలు, మందులపై ఆధారపడటం,డ్రగ్స్ వాడకం,పెరిగిన సామాజిక, సాంస్కృతిక పరిసరాల ప్రభావం, గ్యాంగ్ కల్చర్, తోటి వ్యక్తుల ఒత్తిడి, రాజకీయ, ఆర్థిక అస్థిరత,సమాజ వివక్షత, సామాజిక అన్యాయం సమాజ సౌకర్యాల కొరత,ఒంటరితనం వ్యక్తిగత అనుభవాలు మరియు బాధలు,ప్రేమలు విఫలం కావటం. ప్రేమలో మోసాలు,ఇచ్చిన వాగ్దానం తప్పటం, చిన్న వయ–సులోనే హింస లేదా నేరాలకు గురికావడం మొదలైన కారకాలు,కారణాలు అనేకం ఉంటాయి.

సమాజపరమైన విస్తృత కారణాలలో విస్తృతంగా, నేరాలకు మద్దతు ఇచ్చే సమాజపరమైన అంశాలలో ఆదాయ అసమానతలు, ఆర్థిక అస్థిరత, జాతి, సామాజిక వివక్ష,రాజకీయ అవినీతి, హింస, నేరాలను ప్రేరేపించే టివి సీరియళ్ళు,క్రైమ్ సీరియళ్ళు, మీడియా,సినిమాలు,మొదలైనవి కొంత మేరకు ప్రభావితం చేస్తాయి.తేలికగా ఆయుధాలు అందుబాటులో ఉండడం, నేరాన్ని సమర్థించే వ్యవస్థలు,వ్యక్తుల ప్రేరణ, నేర ప్రవర్తనను సాధారణం (జనరలైజ్) చేయడం కుదరదు. వీటిల్లో దేనికదే ప్రభాం చూపగలుగుతాయి. ఇవి అనేక రకాలు. వీటిలో ఒకటో,రెండో లేదే కొన్నో నేరస్తులు కావటానికి దోహదం చేస్తాయి.

**జైలు వ్యవస్థల గురించి :** కారాగారము, జైలు లేదా కరెక్షన్ సెంటర్ అని పిలుస్తారు. నేరస్తులను లేదా విచారణ కోసం వేచి చూస్తున్న వ్యక్తులను బంధించేందుకు రూపొందించిన సురక్షిత ప్రదేశం. భారతదేశంలో వివిధ రకాల అవసరాలకోసం,వివిధ జైళ్లను ఏర్పాటు చేశారు. ఉదాహరణకు సెంట్రల్ జైళ్లు ఇవి దీర్ఘకాల శిక్షను అనుభవిస్తున్న ఖైదీల కోసం నిర్మితమైనవి. జిల్లా జైళ్లు: తక్కువ కాలం శిక్ష పొందినవారు లేదా విచారణకు ఎదురుచూస్తున్న దీవారిని ఇందులో ఉంచుతారు. ఉపజిల్లా జైళ్లు: గ్రామీణ ప్రాంతాలు లేదా చిన్న పట్టణాలలో ఇవి ఉంటాయి. మహిళా జైళ్లు: ప్రత్యేకంగా మహిళా ఖైదీల కోసం రూపొందించారు.

**ఓపెన్ జైళ్లు:** తక్కువ-ప్రమాద ఖైదీలకు సడలింపులతో ఉండే జైళ్లు. బోర్ష్టల్ **జైళ్లు:** యువ నేరస్తుల కోసం, సాధారణంగా 18%-%21 మధ్య వయసు గల నేరస్తతులను అందులో ఉంచుతారు. ప్రత్యేక జైళ్లు: ప్రత్యేకమైన నేరాల ఖైదీలను ఉంచే జైళ్లు, ఉదా:ఉగ్రవాద నేరస్తులు.నక్సలైట్లోసం ఏర్పాటు చేశారు.

**అత్యాధునిక జైళ్లు:** అధిక భద్రత (హై సెక్యూరిటీ కలిగినవి.) ఉన్నాయి. ఇవి కాకరక్షణ గృహాలు: మానవ అక్రమ రవాణా, గృహ హింస బాధిత మహిళలు, పిల్లల కోసం.బోస్టన్ స్కూళ్ళు ప్రవర్తన కరక్షన్ కేంద్రాలు: విద్య, శిక్షణ, మరియు కౌన్సిలింగ్ పై దృష్టి పెట్టిన జైళ్లు.

**జైళ్ళ భద్రతా విధానాలు:**జైళ్ల భద్రతా వ్యవస్థలుమానవ, సాంకేతిక పరమైన రక్షణ కల్పిస్తాయి:అంతర్గత భద్రత కోసం సీసీటీవీ, లోపల బిగుతైన తలుపులు, అలారాలు ఉంటాయి. బయటి భద్రత:ఎత్తైన కరెంట్ కంచెలు,పెద్ద , గేట్లు,సిబ్బందితో గస్తీ,ఇటీవల సీసీకెమ్రాలు,డ్రోన్లను కూడా వాడుతున్నారు.

**నేరస్తుల వర్గీకరణ:** జైలులో వివిధ రకాల నేరస్తులు ఉంటారు: హింసాత్మకులు, భూమి,ఆస్తి (సివిల్) నేరస్తులు, తెల్లకోటు నేరస్తులు(వైట్ కాలర్ నేరస్తులు), సైబర్ నేరస్తులు, మరియు వృత్తిపర నేరస్తులు (ప్రొఫెషనల్ క్రిమినల్స్) ఉగ్రవాదులు. మొదలైన అనేక రకాలుగా విభజన చేయవచ్చు.

**సంస్కరణలు మరియు సిఫారసులు**

**భారతదేశ జైళ్లలో అభివృద్ధి కోసం అనేక సూచనలు ఉన్నాయి:**

1. జేళ్ళలో ఖైదీలకు గాలీ,నీరు,వెలుతురు,కనీస సౌకర్యాలు కల్పించటం.ఖైదీల మధ్య ఘర్షణ లేని రక్షణ ఏర్పాట్లు చేయటం. ఆధునికీకరణ ఉపక రణాలతో మరియు సిబ్బంది సామర్థ్యాన్ని పెంచడం. ఖైదీలకు కూడా ప్రాథమిక హక్కులు, మానవ హక్కులు ఉంటాయి అని చట్ట నియమాలు,వాటి పరిమితులను గుర్తించి అందులో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి. ఖైదీలకు సరిపడినంత ఆహారం,లీగల్ సపోర్ట్ అందించాలి. బాల నేరస్తులు,మహిళా ఖైదీల,వృద్ధ ఖైదీలు, దీరకాల వ్యాధులతో బాధ పడే వారి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి. వారిపట్ల ప్రతేక శ్రద్ధను చూపాలి. వృద్ధ ఖైదీలకు శిక్షా కాలపరిమితిని తగ్గించేలా చూడాలి. మొత్తానికి ఒక సాధారణ వ్యక్తి తాత్కాలికి ఆవేశంతో నేరం చేసి శిక్ష పడితే శిక్ష అనంతరం మరింత కరుడు గట్టిన నేరస్తునిగా మారకుండా జేళ్ళు వారిలో మానసిక పరివర్తన తెచ్చాలా కృషి చేయాలి.

ఖైదీలకు విద్యా ,గ్రంథాలయం,వ్యాయామ శాల,వృత్తి, వ్యాపారాలలో శిక్షణ అందించాలి. చేతివృత్తులు,సాంకేతిక శిక్షణ ఇవ్వాలి. దూర విద్యా కేంద్రాల ద్వారా డిగ్రీలు, పీజీలు,రీసెర్చ్ చేయటానికి అవకాశాలు కల్పించాలి. వారి శిక్షా కాలం తగ్గించే చర్యలు చేపట్టాలి. జైలు నుండి విడుదల అయిన వారికి ఉపాది పొందే అవకాశాలు రాయితీలు,సడలింపులు,సౌకర్యాలు కల్పించాలి. కుటుంబ సభ్యులను తరచు కలుసుకొనే అవకాశం "ములాకాత్" సమయం పెంచటం ద్వారా బంధాలు,భాధ్యతలు బలపడతాయి. వారిలో చేసిన నేరం పట్ల పశ్చత్తాపం పెరుగుతుంది. నేరస్తుడు భాధ్యతగల పౌరుడిగా,మంచి మనిషిగా పరివర్తన చెంది జైలు నుండి బయటకు రావాలి. తిరిగి సమాజంలో గౌరవంగా బ్రతికే అవకాశం కల్పించాలి. ఖైదీలకు వైద్య సదుపాయాలు మెరుగుపరచాలి. తగిన సమయంలో ఖైదీల కు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలి. జైలులో ఆధునిక వసతులతో కూడిన హస్పటల్స్ నిర్మించాలి. వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందిని సమకూర్చాలి. మందులు,ఆపరేషన్లు జైలు ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలి. కొన్ని సీరియస్ కేసుల్లో ప్రయివేట్/కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం అందించాలి. ఇప్పటికే ఖైదీల మనసును మార్చటానికి,విద్య,నైతిక బోధన,ఆధ్యాత్మిక మార్గం అనుసరించే స్వేచ్ఛను పరస్పర మద్దతు పెంచే జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఇలా అనేక సూచనలను జైళ్ళ పై అధ్యనం చేసి పరిశోధనలు చేసిన వారి సూచనలను,జైళ్ళ సంస్కరణల సూచనలను కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి. ఇటీవల దళితులను జైళ్ళలో అవమాన కరమైన పనులకు కుల వివక్షత కారణంగా అప్పగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఖైదీలలో కుల,మత,జాతి విభేదాలు చూపకుండా,రాకుండా సిబ్బంది చూడాలి.

ఇలా సర్వ సమగ్ర సంస్కరణల ద్వారా, నేరస్థుల పునరావాసం మరియు సమాజ హితం కోసం కృషి చేసి ఖైదీలలో నేర ప్రవృత్తిని తగ్గించాలి.



# వరుసగా మూడో రోజూ నష్టాలే..

**సెన్సెక్స్ 241 పాయింట్లు, నిఫ్టీ 95 పాయింట్లు చొప్పున నష్టం**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. చివరికి వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిశాయి.

ముఖ్యంగా ఐటీ షేర్లు లాభపడగా.. ఫైనాన్షియల్, హెల్త్, ఆటోమొబైల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 23,450 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,682.59 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,620.21) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభనష్టాల మధ్య కదలాడింది.

ఇంట్రాడేలో 77,919.70 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకుంది.

చివరికి 241.30 పాయింట్ల నష్టంతో 77,378.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 95 పాయింట్ల నష్టంతో 23,431 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 10 పైసలు క్షీణించి 85.96కు చేరింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సన్ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 78.73 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2700 మార్కు దాటి 2706 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## చిలకలూరిపేటలో రామ్ రాజ్ షోరూమ్ ప్రారంభం



"గౌరవనీయులకు" అనే ముద్రతో అమ్ముడవుతున్న రామ్రాజ్ కాటన్ దుస్తుల కంపెనీ. అందం మరియు ఆనందం యొక్క పరిపూర్ణ సమ్మేళనం. రామ్రాజ్ మృదువైన కాటన్ యొక్క చొక్కాలు మరియు ధోటీలు ధరించడం నిజంగా కళ్ళకు పండుగ. ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉండే రామ్రాజ్ కాటన్ ఉత్పత్తులు సమాజానికి ఖ్యాతి, హోదా మరియు గౌరవాన్ని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. రామ్రాజ్ కాటన్ కంపెనీ తాజాగా తన కొత్త షోరూమ్ను ఆంధ్రప్రదేశ్లోని చిలకలూరిపేటలో ప్రారంభించింది.

చిలకలూరిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు షోరూమ్ను ప్రారంభించగా ఏపీ పంచాయత్ రాజ్ ద రూరల్ డెవలప్మెంట్, కమీషనర్ మైలవరపు కృష్ణ తేజ జ్యోతి ప్రజ్వలన చేసారు. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సిఎం ఓఎస్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ. అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు పాల్గొనగా... చిలకలూరిపేట విద్యా సంఘం కార్యదర్శి %ట% కరస్పాండెంట్ మైలవరపు శివానందకుమార్ మొదటి కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమీనికి రామ్రాజ్ కాటన్ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ కె.ఆర్. నాగరాజన్ స్వాగతం పలికారు.

## జీతెలుగులో సంక్రాంతి సంబరాలు




హైదరాబాద్ : తెలుగు పండుగలు, ప్రత్యేక సందర్భాలను వినోదభరిత కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చే జీ తెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రామాలతో వినోదం పంచేందుకు సిద్ధమైంది. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీ వెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' ఈవెంట్తో వైభవంగా నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఈజనవరి 11, శనివారం సాయంత్రం 6 గంటలకు,పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జనవరి 12,ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్ వెసర్స్ వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమంజనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది జీ తెలుగు!

## యుఫ్లెక్స్ - ఐఐపి ఢిల్లీ భాగస్వామ్యం



న్యూఢిల్లీ : భారతదేశపు అతిపెద్ద బహుళజాతి సౌకర్యవంతమైన ప్యాకేజింగ్ మరియు సొల్యూషన్స్ కంపెనీ యుఫ్లెక్స్ రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ మరియు సుస్థిరతను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగి ల్లీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ సహకారంలో భాగంగా, యుఫ్లెక్స్ క్యాంపస్లో ఐడియేషన్ జోన్ను ఏర్పాటు చేసింది, ఇది విద్యార్థులు, నిపుణులు మరియు ప్రజలకు స్థిరమైన అభ్యాసాల గురించి తెలుసుకోవడానికి ఒక ఇంటరాక్టివ్ స్పేస్గా ఉపయోగపడుతుంది. ఐడియేషన్ జోన్ను లిమిటెడ్ డైరెక్టర్ - సస్టైనబిలిటీ శ్రీ జీవరాజ్ పిళ్లై ఈరోజు ప్రారంభించారు, ఇది వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో విద్యా కార్యక్రమాల శ్రేణికి నాంది పలికింది.

యుఫ్లెక్స్ మరియు ఐఐపి ఢిల్లీ మధ్య భాగస్వామ్యం పరిశ్రమ మరియు విద్యాసంస్థల మధ్య అంతరాన్ని తగ్గించడం, ప్యాకేజింగ్ యొక్క పర్యావరణ ప్రభావం మరియు రీసైక్లింగ్ ప్రయత్నాలను నడపడంలో వినూత్న సాంకేతికతల పాత్రపై లోతైన అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సుస్థిరత సవాళ్లను అన్వేషించడానికి మరియు పచ్చటి భవిష్యత్తును రూపొందించే పరిష్కారాలను కనుగొనడానికి యువ మనస్సులను ప్రోత్సహించడానికి ఈ చొరవ రూపొందించబడింది.

యుఫ్లెక్స్ లిమిటెడ్ డైరెక్టర్ - సస్టైనబిలిటీ జీవరాజ్ పిళ్లై మాట్లాడుతూ, " ఐఐపి ఢిల్లీతో యుఫ్లెక్స్ భాగస్వామ్యం రీసైక్లింగ్ మరియు సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన దశ.యుఫ్లెక్స్, ప్యాకేజింగ్ పరిశ్రమలో మార్పును నడిపించడంలో విద్య ఒక శక్తివంతమైన సాధనం అని మేము గుర్తించాము. ఈ సహకారం ద్వారా, మరింత స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడే వృత్తాకార ఆర్థిక వ్యవస్థ మరియు స్థిరమైన ఆవిష్కరణల సూత్రాలను అవలంబించడానికి భవిష్యత్ ప్యాకేజింగ్ నాయకులు మరియు నిపుణులను ప్రేరేపించడం మా లక్ష్యం.

అదనపు డైరెక్టర్ ఆర్ఓ ఐఐపి ఢిల్లీ డా. తన్వీర్ ఆలం, మాట్లాడుతూ, "మా విద్యార్థులకు పరిశ్రమ నిపుణులతో నిమగ్నమవ్వడానికి మరియు రీసైక్లింగ్ మరియు సుస్థిరతలో తాజా విషయాలను తెలుసుకోవడానికి యుఫ్లెక్స్ తో భాగస్వామిగా ఉండటానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సహకారం ప్యాకేజింగ్ పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న డిమాండ్లను పరిష్కరించడానికి మరియు శాశ్వత ప్రభావాన్ని చూపడానికి అవసరమైన జ్ఞానం మరియు సాధనాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం మా మిషన్కు అనుగుణంగా ఉంటుంది.

ప్రారంభోత్సవ వేడుకకు యుఫ్లెక్స్ నిర్వహణ మరియు నాయకత్వ బృందం, విద్యా బృందం మరియు సుస్థిరత న్యాయవాదులు హాజరయ్యారు. ఈ ఈవెంట్ రీసైక్లింగ్ మరియు సుస్థిరత రంగంలో విద్య, అవగాహన మరియు ఆవిష్కరణలను పెంపొందించడానికి యుఫ్లెక్స్ మరియు ఐఐపి ఢిల్లీ రెండింటి ద్వారా దీర్ఘకాలిక నిబద్ధతకు నాంది పలికింది.

# దీర్ఘకాలిక పదవీ విరమణ విజయానికి పెట్టుబడి కీలకం

దీర్ఘకాలిక పదవీ విరమణ విజయానికి పెట్టుబడిని కొనసాగించడమే కీలకం. సహజంగానే మార్కెట్లు అస్థిరంగా ఉంటాయి. స్వల్పకాలంలో అవి స్పందించే తీరు అనూహ్యంగా ఉంటుంది. కాలక్రమేణా అవి విలువ పెరిగే ధోరణిని కలిగి ఉంటాయి. స్థిరమైన పెట్టుబడి విధానం వడ్డీ, వైవిధ్యీకరణ మరియు దీర్ఘకాలిక మార్కెట్ ధోరణిని సంగ్రహించడానికి వ్యక్తులకు సహాయపడుతుంది, అదే సమయంలో ద్రవ్యోల్బణం నుండి వారి పోర్ట్ఫోలియోలను కాపాడుతుంది. ఈ క్రమశిక్షణా వ్యూహరచన విధానం పదవీ విరమణకు బలమైన ఆర్థిక పునాదిని అందిస్తుంది అని బంధన్ ఏఎంసి, సేల్స్ మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పరిజా తెలిపారు. పెట్టుబడి పెడుతూనే ఉండటం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనాల్లో ఒకటి కాంపౌండింగ్. ఉదాహరణకు, మీరు 5% వార్షిక వడ్డీతో రూ. 1,000 పెట్టుబడి పెడితే, మొదటి సంవత్సరం చివరిలో మీకు రూ. 1,050 ఉంటుంది. బదులుగా, రెండవ సంవత్సరంలో, మీరు రూ.



1,000 పై మాత్రమే కాకుండా మొదటి సంవత్సరంలో వడ్డీగా సంపాదించిన రూ. 50 పై కూడా వడ్డీని సంపాదిస్తారు, మీ ఖాతా బ్యాలెన్స్ రూ. 1,102.50 కి చేరుకుంటుంది.

పదవీ విరమణ ప్రణాళికలో మరొక కీలకమైన అంశం,ద్రవ్యోల్బణం. ఎందుకంటే ధరలు పెరుగుతున్నప్పుడు డబ్బు , దాని కొనుగోలు శక్తిని కోల్పోతుంది. ద్రవ్యోల్బణం రేటుతో మీ పెట్టుబడులు పెరగకపోతే, చివరికి మీ పొదుపు విలువ తగ్గుతుంది. వైవిధ్యభరితమైన పోర్ట్ఫోలియోలో పెట్టుబడి పెట్టడం వల్ల ఇలాంటి నష్టాలు తగ్గటంతో పాటుగా మీ డబ్బు కాలక్రమేణా దాని విలువను నిలుపుకుంటుందనే హామీ ఇస్తుంది.

క్రమశిక్షణ కలిగిన పెట్టుబడిదారుడు జాగ్రత్తగా రూపొందించిన ప్రణాళికను అనుసరిస్తాడుబీ అతను స్వల్పకాలిక భావోద్వేగాల ఆధారంగా ఎటువంటి నిర్ణయాలను తీసుకోడు. పదవీ విరమణ పొదుపు అనేది ఒక మారథాన్, స్ప్రింట్ కాదు. మీ దీర్ఘకాలిక లక్ష్యాలకు మీ పెట్టుబడులు సమలేఖనం చేయబడిందని నిర్ధారించుకోవడానికి క్రమం తప్పకుండా పోర్ట్ఫోలియో సమీక్ష చేయడం అవసరమని ఆయన వివరించారు.

సారాంశం ఏమిటంటే: దీర్ఘకాలిక పదవీ విరమణ విజయం యొక్క ప్రధాన అంశం పెట్టుబడి పెట్టడంలో ఉంది. ద్రవ్యోల్బణం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మరియు పోర్ట్ఫోలియో వైవిధ్యీకరణను నిర్వహించడానికి మీకు సహాయపడుతుంది అని శ్రీ పరిజ ముగించారు.

# 2025లో ప్రొవైడర్ల ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తు

కొన్ని దశాబ్దాల క్రితం, గడియారాల ఉద్దేశ్యం సమయం చెప్పడానికి మాత్రమే పరిమితం చేయబడింది. ప్రస్తుతం, వాటి ఉపయోగాలు ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం మరియు లక్షణాలు బయటపడక ముందే సంభావ్య సమస్యలను గుర్తించడం వరకు విస్తరించి ఉన్నాయి. ఆసుపత్రి వెయిటింగ్ రూమ్లలో అంతులేని గంటలను ఆదా చేయడం ద్వారా, ఏఐ-ఆధారిత వైద్యుల నుండి వ్యక్తిగతీకరించిన సలహా అవసరమైనప్పుడల్లా అందుబాటులో ఉంటుంది, ఇది మన జీవితాలను సులభతరం చేస్తుంది.



**1. ఏఐ మరియు ఆటోమేషన్ :** ఈ సంవత్సరం నాటికి, వ్యక్తిగతీకరించిన వైద్యం వ్యక్తిగత జన్యు శాస్త్రం మరియు చరిత్రల ఆధారంగా రూపొందించిన చికిత్సల ద్వారా సామర్థ్యాన్ని పెంచడానికి మరియు ఏవైనా దుష్ప్రభావాలను తగ్గించడానికి చాలా ప్రాముఖ్యతను పొందుతుంది. ఊఐ-ఆధారిత వ్యక్తిగత ఆరోగ్య సహాయకులు నిజ-సమయ, వ్యక్తిగతీకరించిన సలహాలను అందిస్తారు, AI చాట్బాట్లు రోగి ప్రశ్నలు మరియు ట్రయజ్ను నిర్వహిస్తాయి, ప్రొవైడర్లు సంక్లిష్ట కేసులపై దృష్టి పెట్టడానికి అవకాశం కల్పిస్తాయి. చురుకైన ఆరోగ్య నిర్ణయాలు మరియు ఏఐ- ఆధారిత ఇమేజింగ్ కీలక సంకేతాలను నిరంతరం పర్యవేక్షించే ధరించగలిగే పరికరాల ద్వారా, వ్యాధులను ముందస్తుగా గుర్తించడం మరియు మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణలు ప్రారంభించబడతాయి.

**2 సైబర్ భద్రత :** ఆరోగ్య సమాచారం యొక్క డిజిటలైజేషన్ మరియు కనెక్ట్ చేయబడిన ఐఓటి పరికరాలను పెంచడంతో, కొత్త దుర్బలత్వాల నుండి రోగి డేటాను రక్షించడానికి సైబర్ భద్రత చాలా కీలకంగా మారింది. రియల్-టైమ్ బెదిరింపు- షేరింగ్ ఆరోగ్య సంరక్షణ సంస్థలు ముందుకు సాగడానికి సహాయపడుతుంది, సైబర్ సెక్యూరిటీ భీమా కూడా కొత్త బెదిరింపులను పరిష్కరించడానికి అభివృద్ధి చెందుతుంది. ఏఐ-ఆధారిత శిక్షణ ఆరోగ్య సంరక్షణ బృందాలకు సైబర్ బెదిరింపులను గుర్తించడంలో సహాయపడు తుంది, భద్రతా అవగాహన సంస్కృతిని సృష్టిస్తుంది. ఈ మార్పులు కలిసి, రోగులకు మరియు ప్రొవైడర్లకు ఆరోగ్య సంరక్షణను సురక్షితమైన వాతావరణంగా మారుస్తాయి.

**3.రోగి అనుభవాన్ని మార్చడం :** ఆధునిక ఆరోగ్య సంరక్షణ ముఖ్య అంశం వ్యాధి సంభవించకుండా నిరోధించడంపై కేంద్రీకృతమై ఉంది. %ూ×%-ఆధారిత ప్రమాద అంచనాలు మరియు వెల్నెస్ కార్యక్రమాల ద్వారా, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు నివారణ సంరక్షణపై దృష్టి పెట్టగలుగుతారు - ప్రమాదాలను ముందుగానే గుర్తించడం మరియు రోగుల జీవితకాలం పెంచడం. రోగి-కేంద్రీకృత సంరక్షణ ప్రాధాన్యతనిస్తుంది, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు చికిత్స నిర్ణయాలలో రోగులను చురుకుగా పాల్గొంటారు.

**4. రెవెన్యూ సైకిల్ నిర్వహణ :** రోగి సంరక్షణకు మించి, ఏఐ మరియు ఆటోమేషన్ సాంప్రదాయకంగా ఖరీదైన మరియు లోపాలకు గురయ్యే రెవెన్యూ సైకిల్ నిర్వహణ ప్రక్రియను క్రమబద్ధీకరించడం ద్వారా ఆరోగ్య సంరక్షణ యొక్క ఆర్థిక వైపును మరింత సులభతరం చేస్తాయి. క్లెయిమ్ల ప్రాసెసింగ్ మరియు కోడింగ్ వంటి సాధారణ పనులు ఆటోమేటెడ్ చేయబడతాయి, సేకరణలను వేగవంతం చేస్తాయి మరియు లోపాలకు తక్కువ అవకాశం కల్పిస్తాయి.

**5. సాంకేతిక పరివర్తన :** మానవ నైపుణ్యాన్ని భర్తీ చేయడానికి బదులుగా, మెరుగుపరచడానికి రియల్-టైమ్ అంతర్దృష్టులు మరియు నిర్ణయ మద్దతును అందించడం ద్వారా వైద్యులకు ఏఐ నిరంతరం సహాయంగా ఉంటుంది.

# ప్రత్యక్ష పన్ను వసూలుకు ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ సిబిడిటి

ముంబై: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి ), భారత ప్రభుత్వం తరపున ప్రత్యక్ష పన్ను వసూలు చేయడానికి ఆదాయపు పన్ను పోర్టల్తో తమ ఏకీకరణ పూర్తయినట్లు ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. డౌన్లోడ్ చేయగల చలాన్లు, సులభమైన చెల్లింపులు మరియు తక్షణ చెల్లింపు నిర్ధారణలకు సుల భంగా పొందటంతో పాటుగా బ్యాంక్ కస్టమర్లు ఇప్పుడు వారి ప్రత్యక్ష పన్నులను చెల్లించడం కోసం స్పష్టమైన, సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవం నుండి ప్రయోజనం పొందవచ్చు. బ్యాంక్ కస్టమర్లు ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ యొక్క వినియోగదారు-స్నేహపూర్వక రిటైల్ మరియు కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ప్లాట్ఫారమ్లను ఉపయోగించవచ్చు లేదా నగదు, చెక్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ఉపయోగించి ఏదైనా ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ శాఖలో పన్నులు చెల్లించవచ్చు. ఈ అభివృద్ధి గురించి ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ రిటైల్ లయబిలిటీస్ కంట్రీ హెడ్ శ్రీ చిన్మయ్ ధోబ్లే మాట్లాడుతూ, "మాది యూనివర్సల్ బ్యాంక్ మరియు యూనివర్సల్ బ్యాంకింగ్కు ప్రాతినిధ్యం వహించడానికి పూర్తి స్థాయి ఉత్పత్తులు మరియు సేవలను రూపొందిస్తున్నాము. ఆదాయపు పన్ను చెల్లింపు మరియు జిఎస్ టి మా ప్రతిపాదనలో లేని రెండు ముఖ్యమైన సేవలు మాత్రమే. సిబిడిటి , భారత ప్రభుత్వం మరియు ఆర్ బి ఐ ఆమోదంతో, సిబిడిటి , జిఓఐ తరపున పన్నులు వసూలు చేయడానికి మాకు అనుమతి లభించినందుకు మేము సంతోషిస్తున్నాము.." అని అన్నారు.

# టాటా ప్లే 'సిర్ఫ్ లగే మెహెంగా' క్యాంపెయిన్

భారతదేశంలోని ప్రముఖ డైరెక్ట్ టు హోమ్ ప్రొవైడర్ టాటా ప్లే, కొత్త ఏడాది, పంటల, పండగల సీజన్ను పురస్కరించుకుని 'సిర్ఫ్ లగే మెహెంగా' (అనుకునేందుకే ధర ఎక్కువ) కేవలం అనే సరికొత్త క్యాంపెయిన్ను ప్రారంభించింది. కుటుంబంలోని ప్రతి సభ్యుని ఎంపికలకు అను గుణంగా, వినోదం, వార్తలు, క్రీడలు, సంగీతం, సినిమాలు, భక్తి, కిడ్స్, తదితర కళా ప్రక్రియలతో సహా విస్తృతమైన, బడ్జెట్-ఫ్రెండ్లీ, అధిక నాణ్యతతో కూడిన వినోద అనుభవాన్ని టాటా ప్లే తెలుగు సూపర్ వాల్యూ ప్యాక్ అందిస్తుంది.

ఒగిల్వీ తెరకెక్కించిన 'సిర్ఫ్ లగే మెహెంగా' క్యాపెయిన్ను డీటీహెచ్ సేవలు ఖరీదైనవి అనే అపోహను హాస్యాస్పదంగా తొలగించే ఓవర్ స్టేట్మెంట్ పేరడీ చిత్రాల శ్రేణిని ప్రదర్శిస్తుంది. టాటా ప్లే ప్రపంచ స్థాయి వినోదాన్ని సరసమైన ధరకు ఎలా అందజేస్తుందో, రాజీలేని వీక్షణ అనుభవాన్ని ఎలా అందజేస్తుందో ఈ వాణిజ్య ప్రచార చిత్రాలు హైలైట్ చేస్తాయి. ఒత్తిడితో గోళు కొరికే పరిస్థితులల్లోనూ హాస్యాన్ని పండించడం ద్వారా, టెలివిజన్లో అందుబాటులో ఉండే అసలైన, ప్రీమియం వినోదాన్ని కనుగొనడంలో ఉన్న ఆనందాన్ని ఈ వాణిజ్య చిత్రాలు వివరిస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న వీక్షకులను ఆకర్షించేందుకు వివిధ భాషల్లో ఈ క్యాంపెయిన్ అందుబాటులోకి వచ్చింది. నెలకు రూ.255తో ప్రారంభమయ్యే ప్యాక్లతో, వీక్షకులు టాటా ప్లే వెబ్సైట్ని సందర్శించడం ద్వారా లేదా టాటా ప్లే మొబైల్ యాప్లోని నిర్వహణ విభాగాన్ని సందర్శించడం ద్వారా వారి ప్యాక్లను మార్చుకోవచ్చు లేదా ఎంచుకోవచ్చు. ఆఫర్ను పొందేందుకు వారు తమ ప్రాంతంలో సమీపంలో ఉన్న డీలర్లను కూడా సందర్శించవచ్చు




## రెన్యూబై నుండి స్మార్ట్ టర్మ్ ప్లాన్

విజయవాడ: భారతదేశంలో ప్రముఖ ఆన్లైన్ ఇన్సూరెన్స్ ప్లాట్ఫారమ్ రెన్యూబై, తమ మూడవ ప్రొప్రైటరీ ఉత్పత్తి రెన్యూబై స్మార్ట్ టర్మ్ ప్లాన్ను ఎల్ఐసి, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మరియు డిజిట్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో ప్రారంభించినట్లు ప్రకటించింది.సాంప్రదాయ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలకు సంబంధించిన ఇబ్బందుల కారణంగా చాలా మంది భారతీయులు ఆర్థిక భద్రతలో వెనుకబడుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు, రెన్యూబై ప్రత్యేకంగా పని చేసే వృత్తి నిపుణులు, చిన్న వ్యాపార యజమానుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్మార్ట్ టర్మ్ ప్లాన్ను రూపొందించింది.

"మా ఆర్ బి ప్రొప్రైటరీ ద్వారా వినియోగదారుల అవసరాలను తీర్చడం మా ప్రధాన లక్ష్యం," అని రెన్యూబై సహ వ్యవస్థాపకుడు ఇంద్రనీల్ చటర్జీ తెలిపారు. "టర్మ్ ప్లాన్లలోని ఇబ్బందులు, లాంగ్-టర్మ్ ప్రీమియంల వల్ల వినియోగదారులు వాటిని ఆర్థిక నష్టంగా భావించే అవకాశముంది. అందుకే అందుబాటు ధరలు, మరియు గడువు కాలం వంటి అంశాలపై దృష్టి సారించాము."

ఈ స్మార్ట్ టర్మ్ ప్లాన్ ప్రత్యేకంగా పని చేసే వృత్తి నిపుణులు, చిన్న వ్యాపార యజమానుల కోసం రూపొందించబడింది. సరళమైన ఫీచర్లు, అనుకూల అవకశాలు, మరియు అందుబాటులో ఉండే ధరలతో ఈ ప్లాన్ టర్మ్ ఇన్సూరెన్స్ కేటగిరీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి గల సత్తాను కలిగి ఉంది.

## 17 స్టార్టప్‌ల గేమ్స్24X7 తుది కోహొర్ట్

హైదరాబాద్ : గేమ్స్24x7 , ఈరోజు దాని కొనసాగుతున్న యాక్సిలరేటర్ ప్రోగ్రామ్, టెక్ఎక్స్పెడైట్ కోసం కోహొర్ట్ను ప్రకటించింది, ఇందులో హైద రాబాద్ నుండి రెండు స్టార్టప్ లు సహా దేశవ్యాప్తంగా 17 ఆశాజనక స్టార్టప్లు ఉన్నాయి. DPIIT, కర్ణాటక ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం మరియు మహారాష్ట్ర ప్రభుత్వంతో సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వ వాటాదారుల మద్దతుతో, టెక్ఎక్స్పెడైట్ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో వ్యవస్థాపకత మరియు సాంకేతిక ఆవిష్కరణలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.అక్టోబర్ 2024లో ప్రారంభిం చబ డిన టెక్ఎక్స్పెడైట్, అద్భుతమైన స్పందనను పొందింది, గేమింగ్, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ మరియు ఇంపాక్ట్-డ్రైవెన్ ఇన్క్లూజివ్ టెక్నాలజీ అనే మూడు కేంద్రీకృత విభాగాలలో 330 కంటే ఎక్కువ స్టార్టప్లు దరఖాస్తు చేసు కున్నాయి. ఈ ఆకట్టుకునే జాబితా నుండి, వారి వృద్ధి మరియు మార్కె ట్ ప్రభావాన్ని వేగవంతం చేయడానికి రూపొందించబడిన ఇంటెన్సివ్ యాక్సి లరేటర్ ప్రోగ్రామ్ కోసం 17 ఆశాజనక స్టార్టప్లు ఎంపిక చేయబడ్డాయి.

ఇన్క్లూజివ్ టెక్నాలజీ & ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో వరుసగా స్టార్టప్లైన బీఏబుల్ హెల్త్ మరియు హెూమ్గ్రౌండ్ ఎంపిక రాష్ట్రంలోని శక్తివంతమైన మరియు పెరుగుతున్న వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఇతర ఎంపిక చేయబడిన స్టార్టప్లలో లియాప్లస్ ఏఐ, గాబిఫై, ఆర్ఫికస్, క్రైరోవిజన్, చిట్టూ.కామ్, నోహా.ఏఐ, స్పోడా, జ్యూరాన్.ఏఐ., చోయిరా, ఎంపీఎల్ఈ.ఏఐ, క్యూలాన్, స్కిటి, గ్లోవాట్రిక్స్, టుట్టిఫ్రూటీ ఇంటరాక్టివ్ మరియు వోక్బాట్.ఏఐ ఉన్నాయి.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక , ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, పరిశ్రమ & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "సాంకేతిక ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా తెలంగాణ ఉద్భవించింది మరియు హైదరాబాద్ నుండి రెండు స్టార్టప్ల ఎంపిక ఈ ప్రాంతంలో పెరుగుతున్న వ్యవస్థాపక స్ఫూర్తిని మరింత నొక్కి చెబుతుంది. టెక్ఎక్స్పెడైట్ వంటి కార్యక్రమాలు స్టార్టప్లు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి వృద్ధిని వేగవంతం చేయడానికి ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తాయి, ఆశాజనకమైన ఆలోచనలు మరియు మార్కెట్-సిద్ధంగా ఉన్న పరిష్కారాల మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి. ఒక ప్రగతిశీల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం ద్వారా, మేము ఆవిష్కరణలను పెంపొందించడమే కాకుండా భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థ యొక్క మొత్తం వృద్ధికి దోహద పడుతున్నాము" అని అన్నారు.

## కొత్త డేటా అనలిటిక్స్ శిక్షణతో కెఎల్‌హెచ్



కెఎల్హెచ్ అజీజ్నగర్ క్యాంపస్ కె సి పుల్లయ్య ఫౌండేషన్ మరియు టెక్ మహీంద్రా ఫౌండేషన్తో ఒక అవగాహన ఒప్పందం)పై సంతకం చేసినట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం మూడు నెలల ఇంటెన్సివ్ నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మరియు తదుపరి ప్లేస్మెంట్ సహాయం ద్వారా కెఎల్హెచ్ విద్యార్థులను అవసరమైన పరిశ్రమ నైపుణ్యాలతో సాధికారపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. వృత్తిపరమైన పోటీ అధికంగా కలిగిన వాతావరణంలో అవకాశాలను అందిపుచ్చుకొవటానికి మరియు రాణించడానికి అవసరమైన సామర్థ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడింది.కెఎల్హెచ్ అజీజ్నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ కృష్ణ అకెల్ల, కె సి పుల్లయ్య ఫౌండేషన్ సీఈఓ శ్రీమతి సుధా చల్లా మరియు హైదరాబాద్లోని టెక్ మహీంద్రా ఫౌండేషన్ విద్య మరియు ఉపాధి కల్పన మేనేజర్ శ్రీమతి సుమన కొత్తపల్లితో కలిసి సంతకాల కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

"ఈ భాగస్వామ్యం మా విద్యార్థులకు అందించే అవకాశాల పట్ల మేము ఆసక్తిగా ఉన్నాము, డేటా అనలిటిక్స్ రంగానికి గణనీయమైన సహకారాలకు వారిని సిద్ధం చేస్తున్నాము" అని డాక్టర్ రామ కృష్ణ అకెల్ల అన్నారు. ఈ కార్యక్రమం, విద్యార్థులు విశ్లేషణాత్మక మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, వారి ఉపాధి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు డేటా అనలిటిక్స్ రంగంలో హామీ ఇచ్చే కెరీర్ అవకాశాలకు తలుపులు తెరుస్తుంది" అని అన్నారు.

**ఉత్తేజ కరమైన కొత్త రంగులలో**

## ఓబిడి - 2బి కంప్లైంట్ శ్రేణి మోటార్ సైకిళ్లు

హైదరాబాద్ : , జపాన్లోని సుజుకి మోటార్ కార్పొరేషన్ యొక్క ద్విచక్ర వాహన అనుబంధ సంస్థ సుజుకి మోటార్సైకిల్ ఇండియా ప్రైలి , భారతదేశంలో దాని ఓబిడి -2బి కంప్లైంట్ మోటార్సైకిళ్లను విడుదల చేయదడంతో 2025లోకి ప్రవేశించింది. నవీకరించబడిన లైనప్, ఇందులో వి-స్ట్రోమ్, జిక్సర్ సిరీస్ ( జిక్సర్ ఎస్ఎఫ్ 250, జిక్సర్ 250, జిక్సర్ ఎస్ఎఫ్ మరియు జిక్సర్ ) ఉన్నాయి, ఇప్పుడు ద్విచక్ర వాహనదారులకు తాజా మరియు స్టైలిష్ అప్పీల్ని అందిస్తూ శక్తివంతమైన కొత్త రంగు ఎంపికలలో వస్తుంది. సరికొత్త శ్రేణి మోటార్సైకిళ్లను పరిచయం చేస్తూ, సుజుకి మోటార్సైకిల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ కెనిచి ఉమేద మాట్లాడుతూ, "ఓబిడి-2బి కంప్లైంట్ మోటార్సైకిళ్లను ప్రారంభించడంతో, మేము మా ఉత్పత్తులలో పనితీరును అందజేసేటప్పుడు రాబోయే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాము. ఈ నవీకరించబడిన శ్రేణి మోటార్సైకిళ్లు అధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా మా కస్టమర్లు ఎంచుకోవడానికి కొత్త రంగు ఎంపికలను కూడా అందిస్తాయి.

సుజుకి విస్ట్రోమ్ ఎస్ఎక్స్ ఇప్పుడు మూడు తాజా రంగు పథకాలలో అందుబాటులో ఉంది: ఛాంపియన్ ఎల్లో నం.2, గ్లాస్ స్పార్కిల్ బ్లాక్ మరియు మెటాలిక్ సోనోమా రెడ్ ధరలు రూ. 2,16,000/- (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ). సుజుకి జిక్సర్ సిరీస్, 'స్ట్రెయిట్ ఎహెడ్ స్పోర్ట్స్ బైక్', శైలి మరియు పనితీరు యొక్క సమ్మేళనం. 'నెవర్ లెట్స్ మీ డౌన్' అనే కొత్త ట్యాగ్లైన్ ఇంజిన్ యొక్క మన్నికను నిర్వచిస్తుంది, ఇది శాశ్వత విశ్వసనీయతను అందిస్తుంది, ఇది రైడర్లకు నిజమైన తోడుగా చేస్తుంది. యూరోపియన్ డిజైన్ ట్రెండ్ల నుండి ప్రేరణ పొందిన దాని స్టైలింగ్తో, సిరీస్ స్పోర్ట్స్ నేకెడ్ బైక్ మరియు ఫెయిర్డ్ స్పోర్ట్స్ బైక్ల మధ్య ఎంపికను అందిస్తుంది. మూడు తాజా రంగు ఎంపికలలో వస్తాయి:

సూర్య
విజయవాడ
శనివారం
11 జనవరి 2025



# పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్



వుణె: పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఈ కేసులో వుణె కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2023 మార్చిలో లండన్లో జరిగిన ఓ కార్యక్రమంలో వి.డి సావర్కర్ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో రాహుల్పై సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ వుణెలోని ఓ కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి తాజా విచారణకు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

దీంతో ఆయనకు రూ. 25వేల వూచీకత్తు బాండ్పై ఎంపీ/ఎమ్మెల్యే న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది.

రాహుల్ గాంధీకి వూచీకత్తుగా కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ కోర్టు ముందు హాజరయ్యారు. మరోవైవు, ఈ కేసులో రాహుల్ హాజరు విషయంలో న్యాయస్థానం శాశ్వత మినహాయింవు కల్పించిందని ఆయన తరఫు న్యాయవాది మిలింద్ పవార్ వెల్లడించారు. ఈ అంశంపై తదుపరి విచారణ ఫిబ్రవరి 18కి వాయిదా పడినట్లు తెలిపారు.



# నేనూ మనిషినే దేవుడ్ని కాదు

● తప్పులు జరుగుతాయ్

● తొలి పాడ్కాస్ట్లో ప్రధాని మోదీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

● ప్రధానిని ఇంటర్వ్యూ చేసిన జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్

● ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్న మోదీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ మొదటిసారి ఓ పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తోన్న పాడ్కాస్ట్లో అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కామత్ పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు.

ఈ పాడ్కాస్టు సంబంధించిన ట్రైలర్ వీడియోను నిఖిల్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీన్ని మోదీ రీపోస్ట్ చేశారు. అందులో ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను వీరు గుర్తుచేసుకున్నారు. ఈ క్రమంలో తానూ ఒక మనిషినేనని, పొరపాట్లు జరుగుతాయని మోదీ చెప్పారు.దాదావు రెండు నిమిషాలు ఉన్న ఈవీడియోలో రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు వంటి పలు అంశాలపై ఇద్దరూ చర్చించారు. పాడ్కాస్ట్ ప్రారంభంలో నిఖిల్ కామత్ మాట్లాడారు. 'ప్రధానిని ఇంటర్వ్యూ చేస్తున్నానంటే ఒకింత భయంగా ఉంది' అని అన్నారు. దీనికి మోదీ బదులిస్తూ 'ఇదే నా ఫస్ట్ పాడ్కాస్ట్. దీన్ని ప్రజలు ఎలా స్వీకరిస్తారో తెలియదు మరి' అనడం వల్ల నవ్వులు వూశాయి.

కాగా, రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు మీరిచ్చే సూచన ఏంటీ? అని నిఖిల్ కామత్ ప్రధానిని అడగారు. దానికి మోదీ బదులిచ్చారు. రాజనీతి కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజాసేవ చేయాలన్న మిషన్ తీసుకోవడం కోసం రావాలి. కానీ సొంత లక్ష్యాలు నెరవేర్చుకోవడం కోసం కాదు అని అన్నారు. ఈ సందర్భంగా మోదీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన పాత స్పీచ్ల గురించి మాట్లాడారు. అప్పుడు తానే ఏదో అని ఉంటానని, పొరపాట్లు జరుగుతుంటాయన్నారు. తానూ మనిషినేనని భగవంతుడిని కాదు కదా అంటూ వ్యాఖ్యానించారు.తొలి రెండు సార్లు ప్రధానిగా తన అనుభవాలను మోదీ షేర్ చేసుకున్నారు. ఈ పాడ్కాస్ట్ వీడియోను ప్రధాని రీపోస్ట్ చేశి. 'ఈ ఇంటర్వ్యూను మీరంతా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అని క్యాప్షన్ జోడించారు. అయితే ప్రస్తుతం ఈ పాడ్కాస్ట్ ఇంటర్వ్యూ ట్రైలర్ వచ్చింది. పూర్తి విడియో ఎప్పుడొస్తుందన్న దానిపై క్లారిటీ లేదు.

# శంభు బార్డర్ వద్ద అన్నదాత ఆత్మహత్య

● మూడు వారాల్లో రెండో ఘటన ● రైతుల నిరసనల్లో ఆందోళన కర పరిస్థితులు

న్యూఢిల్లీ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గత కొన్ని నెలలుగా పంజాబ్ రైతులు చేస్తున్న నిరసనల్లో ఒక రైతు శంభు బార్డర్ వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో నిరసనలు చేయడానికి వెళుతున్న రైతులను హర్యాణా పోలీసులు.. పంజాబ్, హర్యాణా రాష్ట్రాల మధ్య శంభు బార్డర్ వద్ద నిలువరించారు. గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో శంభు బార్డర్ వద్ద 55 ఏళ్ల ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గత మూడు వారాల్లో ఇది రెండో ఆత్మ హత్య. ఇంతకు ముందు కూడా ఓ రైతు ఆత్మ హత్య చేసుకున్నాడు.

జాతీయ మీడియా కథనం ప్రకారం.. పంజాబ్ రాష్ట్రంలోని తరన్ తారన్ జిల్లాలోని పహువింద్ గ్రామానికి చెందిన రేషం సింగ్ (55), రైతుల నిరసన కేంద్రం వద్ద ఉన్న లంగర్ (వంట చేసే ప్రాంతం)లో రేషం సింగ్ విషం తాగాడు.. ఆ తరువాత ఆయనను పటియాలాలోని రాజింద్ర హాస్పిటల్ కు తరలించారు. ఆస్పత్రిలో రేషం సింగ్ చికిత్స పొందుతూ చనిపోయాడు. 11 నెలలుగా పంజాబ్ రైతులు శంభు బార్డర్, ఖనౌరీ బార్డర్ వద్ద ఆందోళన చేస్తున్నారు. తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తూ దాని కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

కానీ ప్రభుత్వం నిరసనలు చేస్తున్న రైతులను పట్టించుకోవడంలేదు. పైగా వారు ఢిల్లీ వద్దకు చేరి నిరసన చేయాలన్న హర్యాణా బార్డర్ వద్దే అడ్డగించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులతో చర్చలు చేపడుతుందని కేంద్ర మంత్రులు చెబుతున్నా.. అది జరగడం లేదు. దీంతో మోదీ ప్రభుత్వాన్ని నిలదీయడానికే రైతు రేషం సింగ్ తన ఆత్మహుతి ఇచ్చారని రైతు నాయకుడు తేజ్ వీర్ సింగ్ మీడియాకు చెప్పారు. ఆయన వంటశాల వద్ద సల్ఫాస్ వురుగులమందు తాగి చనిపోయాడని తెలిపారు.

మరోవైవు ఖనౌరీ బార్డర్ వద్ద రైతు నాయకుడు 70 ఏళ్ల జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నవంబర్ 26 నుంచి నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన ఆరోగ్య పరిస్థితి రోజురోజుకీ క్షీణిస్తోందని జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. దల్లేవాల్ నిరాహార దీక్షకు మద్దతుగా మరో రైతు డిసెంబర్ 14న వురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఢిల్లీ వద్దకు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం తమకు అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ రైతు ప్రాణత్యాగం చేశాడు.

ఈ క్రమంలో నిరసను చేస్తున్న రైతులు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు దల్లేవాల్ కు ప్రాణాలు పోతే .. పరిస్థితులు అదువుతప్పుతాయి.. అందుకు కేంద్రం తగిన ఫలితం అనుభవిస్తుంది. అని రైతు నాయకుడు అభిమన్యు కోహర్ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు.

దీక్ష చేపట్టిన దల్లేవాల్ పరిస్థితి గత వారం రోజులుగా విషమంగా ఉంది. ఆయన వైద్య చికిత్స చేయించుకునేందుకు సహకరించడం లేదని పటియాలా డిఐజి మందీప్ సింగ్ సిద్ధు చెప్పారు. ఈ అంశంపై పంజాబ్ ఆరోగ్య మంత్రి బల్బీర్ సింగ్ స్పందిస్తూ.. దల్లేవాల్ తో ప్రధాని మోదీ ఒకసారి మాట్లాడాలని కోరారు.



దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండడంతో పంజాబ్ ప్రభుత్వం చింతిస్తోంది. అందుకే ప్రధాని మంత్రికి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి విన్నవించుకుంటున్నాను. వారు దల్లేవాల్ తో ఒకసారి చర్చలు జరపాలి. ఫోన్ లో అయినా సరే ప్రధాన మంత్రి ఒకసారి మాట్లాడితే సమస్య కొంతవరకు పరిష్కారమవుతుంది. పంజాబ్ సరిహద్దులు కూడా మళ్లీ తెరుచుకుంటాయి. ఈ నిరసనలతో సాధారణ ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. అని ఆయన అన్నారు.

# ఆకాశానికి నిచ్చెన.. అంతరిక్షంలో చైనా త్రీ గోర్జెస్ డ్యామ్!

● సౌరశక్తిని ఒడిసిపెట్టే దిశగా భారీ ప్రాజెక్టు ● ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు



బీజింగ్: ప్రపంచంలోనే మరో అతిపెద్ద డ్యామ్ను నిర్మించడానికి సిద్ధం అవుతోన్న చైనా.. తాజాగా మరో భారీ ప్రాజెక్ట్ చేపట్టే దిశగా అడుగులు వేస్తోంది. సౌరశక్తిని సమర్థవంతంగా వినియోగించుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. శాస్త్రవేత్తలు దీనిని త్రీగోర్జెస్ డ్యామ్ ఆఫ్ స్పేస్ గా అభివర్ణిస్తున్నారు. త్రీగోర్జెస్ డ్యామ్ .. చైనాకు కలికితురాయి. మానవులు సృష్టించిన అతిపెద్ద నీటి నిల్వ చేసే కేంద్రం. ఇప్పుడు అదే రకంగా సౌరశక్తిని ఒడిసిపట్టేలా బీజింగ్ ప్లాన్ చేస్తోంది. ఆ దేశానికి చెందిన ప్రముఖ రాకెట్ సైంటిస్ట్ లాంగ్లెహావోను ఉటంకిస్తూ సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ దీనిపై ఓ కథనాన్ని రాసుకొచ్చింది. ఈ సరికొత్త సోలార్ ప్రాజెక్టులో భాగంగా భూమికి 32వేల కిలోమీటర్ల ఎత్తులో భూస్థిర కక్ష్యలో కిలోమీటర్ వెడల్పుతో భారీ సౌరశ్రేణిని ఏర్పాటుచేయనున్నారు. దాంతో భూ వాతావరణంలో వచ్చే మార్పులు, రాత్రి పగలుతో సంబంధం లేకుండా నిరంతరం సౌర శక్తిని సేకరించడానికి వీలు కలుగుతుంది.

ప్రస్తుతం మేం ఈ ప్రాజెక్టు పని చేస్తున్నాం. దీనిని భూస్థిరకక్ష్యలోకి తరలించడం అత్యంత కీలకం. ఇదొక అద్భుతమైన ప్రాజెక్ట్. ఈ పద్ధతిలో ఒక ఏడాదిలో ఉత్పత్తయ్యే శక్తి.. భూమి లోపలి నుంచి తవ్వితీసే మొత్తం చమురు నిల్వల నుంచి ఉత్పత్తయ్యే శక్తితో సమానం అని పేర్కొన్నారు. లాంగ్లెహావో ఈ భారీ ప్రాజెక్టు త్రీగోర్జెస్ డ్యామ్తో పోల్చారు. చైనాలోని యాంగ్జే నదిపై ఉన్న త్రీగోర్జెస్ డ్యామ్ ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్కేంద్రం. అంతరిక్షం నుంచి సాధారణ కంటికి కనిపించే అతితక్కువ కట్టడాల్లో ఇది కూడా ఒకటి. ఈ డ్యామ్లో ఉత్పత్తి అయ్యే జల విద్యుత్తు 22,500 మెగావాట్లు.. అంటే ప్రపంచంలోనే అతిపెద్దవైన మూడు అణువిద్యుత్తు కేంద్రాల ఉత్పత్తికి దాదావు సమానం. ఇందులో నీటినిల్వ బరువుకు భూపరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు తగ్గిందని గతంలో నాసా వెల్లడించింది.టిబెట్లో భారత సరిహద్దుకు సమీపంలో యార్లంగ్ జంగ్బోగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి చైనా ఇటీవల ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే. బ్రహ్మపుత్రనది భారత్లోని అరుణాచల్ప్రదేశ్లోకి ప్రవేశించేందుకు మలువు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టారు. 137 బిలియన్ డాలర్ల ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ముందు చైనా అతిభారీ ప్రాజెక్టుగా పేర్కొనే త్రీగోర్జెస్ ప్రాజెక్టు కూడా వెలవెలబోనుంది. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జల ప్రవాహాన్ని నియంత్రించ గలుగుతుంది. అంతేకాక భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

# డిల్లీలో పెరుగుతున్న పొలిటికల్ హీట్

● ఈసారి 'ఆప్' భారమంతా ఉచిత హామీలపైనే ● అదే బాటలో కాంగ్రెస్, బీజేపీ ● ఆర్థికసాయం హామీతో మహిళా ఓటర్లకు ఆకట్టుకునే యత్నం

● ఉచిత విద్యుత్ హామీతో మధ్యతరగతికి వల ● పోటాపోటీగా ఉచితాల జల్లు ● ప్రజాసమస్యల ఊసే లేదు!

న్యూఢిల్లీః దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపించడం వల్ల రాజకీయ వేడెక్కుతోంది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలతో ఊదరగొడుతున్నాయి. హస్తిన ప్రజలను తమ వైవు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో అసలు ప్రజా సమస్యలు తెరమరుగు అవుతున్నాయి. ఢిల్లీలోని ప్రమాదకర కాలుష్యం, శాంతిభద్రతల అంశం, మహిళలపై నేరాలు, మహా నగరంలోని మౌలిక వసతుల లేమి వంటి అంశాలన్నీ చర్చకు నోచుకోవడం లేదు.

ఆప్ హామీల వర్షం

మునుపెన్నడూ లేని విధంగా ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉచిత హామీలను నమ్ముకొని ఎన్నికల క్షేత్రంలోకి దూకింది. లోక్సభ ఎన్నికల్లో ఢిల్లీలోని అన్ని సీట్లను బీజేపీ కైవసం చేసుకుంది. బలంగా ఉన్న బీజేపీని ఢీకొనాలంటే ఉచిత హామీలు మించిన మరో మార్గం ఆప్కు కనిపించడం లేదు. ఆప్ అగ్రనేతలపై అవినీతి కేసుల మరక పడింది. కేంద్ర ప్రభుత్వం వేధింవుల్లో భాగంగానే ఆ కేసులు అని చెబుతూనే, ఉచితహామీలతో ప్రజలకు చేరువయ్యేందుకు అరవింద్ కేజ్రీవాల్ జట్టు యత్నిస్తోంది. ఈ క్రమంలో పలు కీలక ఉచితహామీలను కేజ్రీవాల్ ప్రకటించారు.

అపార్ట్మెంట్లు, కాలనీల్లోని ప్రజలను ఆకట్టుకునేలా ఒక స్కీంను ఆయన అనౌన్స్ చేశారు. సెక్యూరిటీ గార్డులను నియమించుకునేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లకు ఆర్థిక సాయం అందిస్తామని ఆప్ అధినేత తెలిపారు.

ఉచితంగా విద్యుత్, విద్య, నీటి వసతి, వైద్య సేవలు, మహిళలకు ప్రజారవాణా వంటి అంశాలను ప్రజలకు వివరించేందుకు 'రేవ్డీ పర్ చర్చా' ప్రచార కార్యక్రమాన్ని ఆప్ నిర్వహిస్తోంది.

ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళకు ప్రతినెలా రూ. 2,100 అందించే ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనను కేజ్రీవాల్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజెన్లకు ఉచిత వైద్యాన్ని అందించే సంజీవని యోజనను ఆయన ప్రకటించారు.

కాంగ్రెస్ సైతం

కాంగ్రెస్ పార్టీ సైతం వివిధ ఉచిత హామీలతో ఎన్నికల బరిలోకి దూకింది. తాము అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతినెలా రూ. 2,500 చొప్పున అందిస్తామని అంటోంది. ఇందుకోసం 'ప్యారీ దీదీ యోజన'ను అమలు చేస్తామని చెబుతోంది. దీంతో పాటు జీవన్ రక్షా యోజన ద్వారా రూ. 25 లక్షల దాకా బీమా కవరేజీని కల్పిస్తామని హస్తం పార్టీ వెల్లడించింది.

ఉచితాలను కొనసాగిస్తామంటున్న బీజేపీ

ఉచిత హామీలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. వాటిని 'ఫ్రీ కీ రేవ్డీ'లుగా అభివర్ణించారు. అయితే తాము ఎన్నికల్లో గెలిస్తే వాటన్నింటిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అయితే ఈ సంక్షేమ పథకాల ముసుగులో కుంభకోణాలకు పాల్పడిన వాళ్ల భరతం పడతామన్నారు. ఈ ఎన్నికల్లో నెలకొన్న హోరాహోరీ పోటీ వల్లే ఉచిత సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని మోదీ చెప్పారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలనే పట్టుదలతో ఉన్న రాజకీయ పార్టీలు ఉచిత హామీలతో ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయి. త్వరలోనే బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేయనుంది. అందులోనూ పలు ఉచిత హామీల ప్రస్తావన ఉంటుందని తెలిసింది. ప్రతినెలా 300 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ప్రతినెలా రూ. 2,500 ఆర్థిక సాయం వంటి హామీలు బీజేపీ మేనిఫెస్టోలో ఉంటాయని సమాచారం.




అసలైన ప్రజా సమస్యలివీ

ఢిల్లీలో కాలుష్య సమస్య కొరకరాని కొయ్యగా మిగిలింది. దీనివల్ల హస్తిన ప్రజల ఆరోగ్యాలకు పెనుముప్పు పొంచి ఉంది. 2024 సంవత్సరం నవంబరులో ఢిల్లీలో గాలి నాణ్యతా సూచి(ఏక్యూఐ) 490 పాయింట్లకు పడిపోయింది. దీనికి పరిష్కారాన్ని సూచించే మార్గాన్ని ఏ ఒక్క పార్టీ కూడా చూపించడం లేదు.

ఢిల్లీకి ప్రధాన జలవనరుగా ఉన్న యమునా నదిలో అమోనియా అధిక మోతాదులో ఉంది. ఆ నీటిని శుద్ధి చేసే ప్లాంట్ల సామర్థ్యం అంతంత మాత్రమే ఉంది. ఫలితంగా ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు సరిపడా నీటి పంపిణీ జరగడం లేదు.

గత వర్షాకాలంలో భారీ వర్షాలకు ఢిల్లీ జలమయం అయింది. ఎన్నో ప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. పలుచోట్ల ఓపెన్ నాలాలు, డ్రైనేజీల్లో పడి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. రాజేందర్ నగర్లో ఉన్న ఒక సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్లోకి వరద నీరు చేరి ముగ్గురు అభ్యర్థులు మునిగిపోయారు. అధ్వానంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థని బాగు చేయించడంపై రాజకీయ పార్టీలు ఊసెత్తడం లేదు.

ఢిల్లీ పరిధిలో మహిళలపై దాడులు, లైంగిక వేధింపుల ఘటనలు పెరిగాయి. శాంతిభద్రతలను నియంత్రణలో ఉంచే ప్రణాళికలను రాజకీయ పార్టీలు ప్రకటించడం లేదు.

ఢిల్లీలో భారీగా నిరుద్యోగులు ఉన్నారు. వారికి ఉపాధిని కల్పించే పథకాలపైనా పార్టీలు పెద్దగా ఫోకస్ పెట్టడం లేదు.

వివిధ ప్రభుత్వ విభాగాల్లోని కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు.

## ఉక్రెయిన్కు అమెరికా
# రూ.4,293 కోట్ల సైనిక సహాయం

● ఆయుధాలు, క్షిపణులు కూడా అందజేత

● పుతిన్కు చెక్ పెట్టేందుకే నంటున్న విశ్లేషకులు



మాస్కో : రష్యాతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్కు మరోసారి భారీ సైనిక సహాయక ప్యాకేజీని అమెరికా ప్రకటించింది. రూ. 4,293 కోట్లు విలువైన అదనపు సైనిక సహాయాన్ని ఉక్రెయిన్కు అందించే ప్రతిపాదనకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా భారీగా ఆయుధాలు, ఆయుధ పరికరాలను ఉక్రెయిన్కు అందించనున్నారు. ఈ వివరాలను అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రకటించారు. ఉక్రెయిన్ను స్వాహా చేసే అవకాశాన్ని వుతిన్కు ఇవ్వకూడదు. ఒకవేళ వుతిన్ చేతికి ఉక్రెయిన్ చిక్కితే, ఆయన ఆకలి మరింత పెరుగుతుంది. అదే జరిగితే రష్యా ఇరుగుపొరుగున ఉన్న ప్రజాస్వామిక వ్యవస్థలు కూలుతాయి. అది జరగనివ్వం అని ఆస్టిన్ పేర్కొన్నారు. వుతిన్ లాంటి నిరంకుశ పాలకుల దూకుడుకు అవకాశం ఇవ్వకూడదు. అదే జరిగితే భయాలు, యుద్ధాలు విస్తరిస్తాయి అని లాయిడ్ ఆస్టిన్ చెప్పారు.

**ఈసారి సైనిక సహాయం ఇదే! :** పెంటగాన్ చీఫ్ హోదాలో చివరిసారిగా లాయిడ్ ఆస్టిన్ జర్మనీలో పర్యటించారు. అక్కడున్న రామ్స్టీన్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. అక్కడే ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీతో భేటీ అయ్యారు. ఈసారి సైనిక సహాయంలో భాగంగా ఎయిర్ డిఫెన్స్ క్షిపణులు, గగనతలం నుంచి భూతలం వైపుగా ప్రయోగించే ఆయుధాలు, ఎఫ్–16 యుద్ధ విమానాల పరికరాలు, ఆర్మర్డ్ బ్రిడ్జింగ్ వ్యవస్థలు, తుపాకులు, కమ్యూనికేషన్ పరికరాలను ఉక్రెయిన్కు అమెరికా అందించనుంది. అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక ఆదేశాల అమలులో భాగంగా సత్వరం ఇవన్నీ ఉక్రెయిన్కు పంవుతారని తెలుస్తోంది.

**ఉక్రెయిన్కు ఇప్పటిదాకా రూ. 5.66 లక్షల కోట్ల సైనిక సహాయం**

2022 సంవత్సరం ఫిబ్రవరిలో ఉక్రెయిన్పై రష్యా దండయాత్రను మొదలుపెట్టింది. దీంతో అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ దాదావు 50 దేశాలతో ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ను ఏర్పాటు చేశారు. ఈ గ్రూవు నుంచి ఉక్రెయిన్ భారీగా సైనిక సహాయాన్ని అందజేశారు. రష్యా–ఉకయిన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఉక్రెయిన్కు అమెరికా రూ. 5.66 లక్షల కోట్ల సైనిక సహాయాన్ని అందించింది. ఉక్రెయిన్కు అందించాల్సిన మరో రూ. 34 వేల కోట్ల సైనిక సహాయక ప్యాకేజీకి అమెరికా కాంగ్రెస్ ఆమోదం లభించాల్సి ఉంది. త్వరలో అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# కెనడాలో వేడెక్కిన రాజకీయం

● మార్చి 9న కెనడాకు కొత్త ప్రధాని ఎన్నిక ● రేసులో భారత సంతతి నేతలు!



వాషింగ్టన్ః రాజకీయం వేడెక్కింది. ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. లిబరల్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి కూడా ఆయన వైదొలుగుతున్నట్లు తెలిపారు. దీంతో కెనడా తదుపరి ప్రధాని ఎవరనేది ఆసక్తిగా మారింది. ఈ క్రమంలోనే లిబరల్ పార్టీ ఓ కీలక ప్రకటన చేసింది. మార్చి 9న తమ పార్టీ కొత్త నాయకుడిని ఎన్నుకుంటామని ప్రకటించింది.కొత్త నేతను పార్టీ ఎన్నుకున్న తర్వాత పార్టీ అధ్యక్ష పదవికి, ప్రధాని పదవికి కూడా రాజీనామా చేయాలని అనుకుంటున్నా అని సోమవారం మీడియా సమావేశంలో ట్రూడో తెలిపారు. కొత్త నేతను ఎన్నుకునేవరకు కెనడా పార్లమెంటును సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సస్పెన్షన్ మార్చి 24వ తేదీ వరకూ కొనసాగుతుందని వెల్లడించారు.

2015లో ప్రధానిగా పగ్గాలు చేపట్టిన ట్రూడోకు ఇటీవల సొంత పార్టీ ఎంపీల నుంచే వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. అంతేకాక వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను నిరోధించలేకపోతే కెనడా 51వ రాష్ట్రంగా చేరాలంటూ హెచ్చరించారు. దీంతో ట్రూడోపై ఒత్తిడి మరింత పెరిగింది. సొంత పార్టీ నేతలే రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు.

**గట్టి పోటీ! :** ట్రూడో స్థానంలో తదుపరి నాయకుడు ఎవరనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తదుపరి ప్రధాని రేసులో లిబరల్ పార్టీ నేతలు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీ బ్లాంక్, మెలనీ జోలీ, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీ క్లార్కో పాటు భారత సంతతి ఎంపీలు అనిత ఆనంద్, జార్జ్ చాహల్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరితోపాటు కెనడా ప్రధాని రేసులో నేనున్నా అంటూ భారత సంతతి ఎంపీ చంద్ర ఆర్య తాజాగా ప్రకటించారు. కెనడా ప్రధాని పదవికి గట్టి పోటీ నెలకొంది.

# మహాకుంభమేళా కోసం అడవి సృష్టి



● మియావాకీ టెక్నిక్తో 10 రెట్లు వేగంగా పెరిగే చెట్లు

● ప్రయాగ్రాజ్ చుట్టూ ప్రకృతి అందాలు

ప్రయాగ్ రాజ్ః మహాకుంభమేళా కోసం ఉత్తర్ ప్రదేశ్లోని ప్రయాగ్రాజ్ లో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోట్ల మంది భక్తులు, సాధువులు, అఘోరీలు ఈ ఆధ్యాత్మిక సంగమంలో తమ పాపాలు కడిగేసుకునేందుకు వేంచేస్తారు. అందుకోసం ఇంత భారీ సంఖ్యలో జనం కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. అంతమంది అక్కడికి ఒక్కసారిగా రావడంతో వారికి స్వచ్ఛమైన గాలి, వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల ముందే కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే ప్రజలకు ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు కలుగకూడదని పార్కింగ్ నుంచి స్టే వరకు అన్ని వసతులకు ఏర్పాట్లు చేశారు. అయితే అన్నింటికంటే ముఖ్యమైనది అక్కడి వాతావరణం. కోట్ల మంది ఒకేసారి రావడంతో అందరికీ తగిన స్థాయిలో ఆక్సిజన్ ఉండడం చాలా అవసరమని నిపుణులు ముందుగానే హెచ్చరించారు. అందుకోసం ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ప్రయాగ్ రాజ్ చుట్టూ ఉన్న ప్రాంతాలలో ఏకంగా ఒక అడవినే సృష్టించింది.

ప్రయాగ్రాజ్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుంభమేళా ఆక్సిజన్ అవసరాల కోసం గత రెండు సంవత్సరాలుగా ప్రయాగ్ రాజ్ చుట్టూ లక్షకు పైగా చెట్లు పెంచారు. ప్రయాగ్ రాజ్ చుట్టూ ఉన్న 55,800 స్క్వేర్ మీటర్లలో పది లొకేషన్లలో దట్టమైన అడవినే సృష్టించారు. ప్రయాగ్ రాజ్ సమీపంలో నైనీ ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండడంతో ఆ ప్రాంతంలోనే 63 జాతులకు చెందిన 1.2 లక్షల చెట్లు నాటారు. అలాగే బస్వర్ ప్రాంతంలో చెత్త యార్డు ఉంది. దాన్ని తొలగించి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి 27 జాతులకు చెందిన 27,000 చెట్లు నాటారు. ఈ చెట్లు నాటే ప్రాజెక్టులతో ప్రయాగ్ రాజ్ నగరం ఇండస్ట్రియల్ వేస్ట్, దుమ్ము, దుర్వాసన, వంటివి తగ్గిపోయి.. నగరం చుట్టూ పచ్చదనం బాగా పెరిగింది.

ఈ అడవుల కారణంగా చాలా పర్యావరణ లాభాలు కూడా ఉన్నాయి. భూమి సారవంతం పెరిగింది, నీటి కాలుష్యం, గాలి కాలుష్యం తగ్గింది. జంతువులు, పక్షులకు నివాసం దొరకడంతో వాటి సంఖ్య కూడా పెరుగుతోంది. వాతావరణ నిపుణుల ప్రకారం.. ఈ అడవుల కారణంగా వేసవి కాలంలో 4

# త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం

- జీవితకాలం ఉపయోగపడేలా స్కిల్ సెన్సస్ డాటా ఉండాలి
- మంగళగిరి అనుభవాలతో మరింత అర్థవంతంగా సేకరణ
- స్కిల్ డెవలప్ మెంట్ పై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ విధివిధానాలపై స్కిల్ డెవలప్ మెంట్ శాఖ అధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. మంగళగిరిలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మరింత అర్థవంతంగా, సులభతరంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టాలని అన్నారు. స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించిన డాటా యువతకు జీవితకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఆర్గనైజ్డ్ సెక్టార్లతోపాటు అన్ ఆర్గనైజ్డ్ స్కిల్ డాటాను కూడా సేకరించాలని అన్నారు. స్కిల్డ్ వర్కర్లకు టిడిపి కేంద్ర కార్యాలయంలో తాము సొంత నిధులతో శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు సైతం కల్పిస్తున్నామని, ఆ మోడల్ ను నమూనాగా తీసుకొని ఓం క్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేవలం అరబ్ దేశాల్లో మాత్రమే కాకుండా యూరోపియన్, ఆయా దేశాల్లో అవసరాన్ని బట్టి స్థానికంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్లయితే సుమారు 2లక్షల మం ది వరకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని అన్నారు.



# ప్రగతి పథం.. ప్రభుత్వ ప్రణాళికల అమలుపై అధ్యయనం

- పల్లె పండుగ వారోత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఆకట్టుకున్న స్టాళ్లు.. ఆసక్తిగా తిలకించిన ఉప ముఖ్యమంత్రి
- ప్రభుత్వ పథకాల సమాచారం సమాహారంతో స్టాళ్ల ఏర్పాటు
- హరిదాసు కీర్తనలు ఆలకిస్తూ.. పిట్టలదొర కబుర్లు వింటూ.. మత్స్య సంపద వివరాలు తెలుసుకున్న పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అధ్యయనం చేస్తూ.. ప్రభుత్వ శాఖల సమన్వయంతో వివిధ వర్గాల ప్రజలకు అందుతున్న సేవలపై పరిశీలన చేస్తూ.. అధికారులను అడిగి సందేహాల నివృత్తి చేసుకుంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకర్గ కేంద్రంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవా ల్లో పాల్గొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో పాలుపంచుకున్నారు. హరిదాసు కీర్తనలు ఆస్వాదించారు. పిట్టల దొరల కోతలు, జంగమదేవరల జోస్యాన్ని ఆసక్తిగా ఆలకించారు. సంక్రాంతి పండుగ వేళ హరిదాసుకు బియ్యం వేసి మన సంస్కృతి, సంప్రదాయాలపై తనకున్న మక్కువను చాటుకున్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, మత్స్య, జౌళి, గ్రంథాలయ, ఉద్యానవన, మహిళాశిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు.



**ఆకట్టుకున్న మిల్లెట్ స్టాళ్లు :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో పవన్ కళ్యాణ్ డ్రోన్ల పని తీరు, సమీకృత వ్యవసాయ వల్ల లాభాలు, మిల్లెట్ సాగు విధానం, నిత్యం ఆదాయం ఇచ్చే ఏటీఎం మోడల్ వ్యవసాయం పొలంబడి, సేంద్రీయ ఎరువుల తయారీ, వినియోగం తదితర అంశాలపై అధ్యయనం చేశారు. సహజ సిద్ధంగా పండించిన చిరుధాన్యాలు ఈ స్టాల్ లో ఆకర్షణగా నిలిచాయి.

**పుంగనూరు ఆవు ప్రత్యేక ఆకర్షణ :** పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లో రాయితీతో పాడి రైతులకు అందిస్తున్న మేత కటింగ్ యంత్రం వివరాలు పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ఈ స్టాల్లో పందెం పుంజు, మేకలతోపాటు పుంగనూరు ఆవు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పశుగ్రాసం, వివిధ రకాల దాణాలను ఈ స్టాలో ప్రదర్శించారు. పట్టు పరిశ్రమ శాఖ స్టాల్లో సెరీ కల్చర్, పట్టు గూళ్ల పెంపకం తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రివర్యులు అధ్యయనం చేశారు.

**ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణాలపై పవన్ కళ్యాణ్ ఆరా :** మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్లో సముద్రంలో లభించే వివిధ రకాల మత్స్య సంపదను ప్రదర్శించారు. పండుగొప్ప, టూనా, వంజరం లాంటి చేపలను పవన్ కళ్యాణ్ ఆసక్తిగా తిలకించారు. మండ పీతలు, రొయ్యలలోని వివిధ రకాల వివరాలను ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ శాఖ స్టాల్లో ఆలివ్ రిడ్లీ తాబేలుతో పాటు వివిధ రకాల పక్షుల నమూనాలను తిలకించారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్ల మరణాలకు కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోరంగి అభయారణ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపైనా ఆరా తీశారు. ఉద్యాన శాఖ స్టాల్లో వివిధ రకాల పండ్లు, కూరగాయలతో పాటు సూక్ష్మ సేద్యం, బిందు, తుంపర సేద్యం, ఆయిల్ పామ్ విస్తరణ వివరాలు తెలుసుకున్నారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ కింద తుంపర సేద్యం పరికరాల మంజూరు పత్రాలను పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ముగ్గురు రైతులకు అందజేశారు. సత్తి నరేష్, కిమిలి షర్మిళ, బత్తుల నారాయణమ్మలకు వీటిని అందించారు.

**పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా గర్భిణులకు సీమంతం వేడుక :** గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక గ్రూపులు తయారు చేసిన తినుబండారాల స్టాళ్లు, రాష్ట్రానికే తలామానికంగా నిలిచే కొయ్య బొమ్మల కొలువులు



ఆకట్టుకున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు గర్భిణులకు సీమంతం వేడుక నిర్వహించారు. శ్రీమతి కె. వరలక్ష్మి, ఎ. రమ్యలకు ఆశీస్సులు అందించారు. స్థానిక రథాలపేట అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు భోగి పళ్ల ఉత్సవం నిర్వహించారు. తల్లిపిల్లలకు ఆ శాఖ అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉప్పాడ, జాందానీ చీరల ధరల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు

**దారిపొడవునా ఘన స్వాగతం :** అంతకు ముందు పిఠాపురం పర్యటన నిమిత్తం రాజమండ్రి విమానాశ్రయం నుంచి ఏడీబీ రోడ్డు మీదుగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యటించారు. రాజానగరం, పెద్దాపురం, సామర్లకోట, రంగంపేట దారి పొడవునా గ్రామగ్రామాన ప్రజలు ఉపముఖ్యమంత్రి ఘన స్వాగతం పలికారు. రహదారికి ఇరువైపులా హారతులు పట్టారు.

పూల వర్షం కురిపించారు. వెల్కమ్ డిప్యూటీ సీఎం సర్ అంటూ యువత, చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శించారు. గ్రామ గ్రామాన తన కోసం వేచి ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. పిఠాపురం నియోజకవర్గం కుమారపురం నుంచి సభా వేదిక వరకు రహదారులు జనంతో కిక్కిరిశాయి. జయజయధ్వానాలతో దద్దరిల్లాయి.

# ఆ ఘటనల్లో జగనే మొదటి ముద్దాయి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



కర్నూలు : గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో జరిగిన ఎన్నో హింసాత్మక ఘటనల్లో జగనే మొదటి ముద్దాయి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. శుక్రవారం కర్నూలుకు వచ్చిన మంత్రి స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ నాగరాజుతో కలిసి మాట్లాడారు. తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, అనగాని సత్యప్రసాద్ తో పాటు పలువురు మంత్రులు ఘటనా స్థలానికి వెళ్లారన్నారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి, అండగా నిలిచారన్నారు. ఇప్పటికే తొక్కిసలాటకు బాధ్యులుగా గుర్తించిన కొందరు అధికారులపై తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున్న నష్టపరిహారంతో పాటు కుటుంబంలోకి ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కూడా ఇవ్వనున్నామన్నారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు రూ. 5 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ. 2 లక్షలు అందించడంతో పాటు మొత్తం వైద్యం ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజల్లో కష్టాల్లో ఉన్నప్పుడు వారి వెంటే ఉంటూ, అన్ని విధాలా అండగా నిలుస్తూ.. సీఎం చంద్రబాబునాయుడు భరోసా ఇస్తుంటారన్నారు. విజయవాడలో కృష్ణానదికి వరదలు వచ్చిన సమయంలో బాధితులు కోలుకునే వరకు అక్కడి కలెక్టర్ కార్యాలయంలో ఓ బస్సులో పది రోజులపైగా సీఎం చంద్రబాబు బస చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

**జగన్‌కు శవ రాజకీయాలు అలవాటే :** తిరుపతిలో జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రజలంతా తల్లడిల్లుతుంటే జగన్ మాత్రం శవ రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి సవిత మండపడ్డారు. జగన్ అసమర్థ పాలనలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన సందర్భంలో 30 మందికి పైగా అమాయకులు బలయ్యారన్నారు. వందల ఎకరాలు పంట నీటి మునిగాయన్నారు. గొర్రెలు, మేకలు, పశువులు వరదలో కొట్టుకుపోయి, రైతులకు ఎంతో నష్టాన్ని మిగిల్చాయన్నారు. ఆ దుర్ఘటన సమయంలో బాధితులను జగన్ పరామర్శించలేదని, బాధిత కుటుంబాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు తిరుపతి ఘటనపై జగన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బాబాయ్ కి గొడ్డలి పోటు, కోడికత్తి, గులకరాయి ఘటనలతో రాజకీయాలు జగన్ అలవాటైందన్నారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన అయిదేళ్లలో ఎన్నో హింసాత్మక ఘటనలు రాష్ట్రంలో చోటుచేసుకున్నాయని, వాటన్నింటికీ జగనే మొదటి ముద్దాయి అని అన్నారు. జగన్, ఆయన పార్టీ నేతలు శవ రాజకీయాలు పక్కనబెట్టి, బాధితులకు సాయం చేయాలని హితవు పలికారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే :** రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణ పనులకు పున:ప్రారంభమయ్యాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇది ఓర్వలేకే సీఎం చంద్రబాబుపైనా, తమ ప్రభుత్వంపైనా వైసీపీ నాయకులు, జగన్ అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. 6 నెలలో కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎన్నో మార్పులు చేపట్టామన్నారు. రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజధాని సహా అన్ని ప్రాంతాలను అభివద్ధి చేయనున్నామన్నారు. కర్నూలులో మూతపడిన రెండు బీసీ హాస్టళ్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీల భర్తీ

- ప్రజలకు మెరుగైన సేవలకు డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది నియామకం అవసరమన్న మంత్రి
- మంజూరైన పోస్టులు, ఖాళీలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష
- కథ నడిస్తే చాలు... బిజినెస్ యాజ్ యూజ్‌వల్ అన్న వైఖరిని వైద్య సిబ్బంది మార్చుకోవాలని మంత్రి హితవు
- హనీమూన్ కాలం అయిపోయింది... కొత్త ఆలోచనలతో పనితీరును మెరుగుపర్చుకోవాలని నొక్కివక్కాణించిన మంత్రి
- ప్రతి పథకం అమలుపై నెల వారీ నివేదికలు కోరిన సత్యకుమార్ యాదవ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రజారోగ్య పరిరక్షణ కోసం రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాల నిర్వహణ తీరు, వైద్య సిబ్బంది కొరత, సిబ్బంది దృక్పథం, జవాబుదారీతనం విషయాలకు సంబంధించి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం నాడు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘమైన సమీక్ష చేసి పలు ఆదేశాలు జారీ చేశారు. పలు కేటగిరీల్లో మంజూరైన పోస్టులు, సిబ్బంది లభ్యతను సమీక్షించి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు 7 నుంచి 8 వేల సిబ్బంది నియామకానికి అవకాశాలున్నందున ఆమేరకు ప్రాధాన్యతల ఆధారంగా తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గత ఏడు నెలలుగా వివిధ స్థాయిల్లో వైద్య సిబ్బంది పనితీరును వివరించి 'కథ నడిస్తే చాలు' అన్న వైఖరిని విడనాడి కొత్త ఆలోచనలతో వివిధ పథకాల కింద ప్రజలకందించే వైద్య సేవల నాణ్యతను పెంచి జవాబుదారీతనంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచరించారు. ప్రతి నూతన ప్రభుత్వానికీ లభించే ఆరేడు నెలల హనీమూన్ కాలం ముగిసిందని, ఇకనుండి వైద్య సిబ్బంది పనితీరు, ఫలితాలకు సంబంధించి క్రమానుగతంగా సమీక్షించి ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం, సంబంధిత మంత్రులు మరియు సిబ్బంది ప్రజలకు జవాబు చెప్పుకోవాలని, ఈ సమిష్టి బాధ్యతను వైద్య సిబ్బంది గుర్తించాలని సూచించారు. వివిధ పథకాల అమలు, ఫలితాల్ని సమీక్షించడానికి వీలుగా నెలవారీ నివేదికల్ని సమర్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆయా పథకాల అమలుకు సంబంధించి నిరంతరం ప్రజలకు సమాచారాన్ని అందించే బాధ్యత సంబంధిత శాఖాధిపతులదని మంత్రి స్పష్టం చేశారు. సిబ్బంది లభ్యత గురించి మాట్లాడుతూ...వైద్య, ఆరోగ్య శాఖ కింద ప్రధాన విభాగాల్లో మొత్తం 1,01,125 పోస్టులు మంజూరై ఉండగా, ప్రస్తుతం వివిధ కేటగిరీల్లో 26,263 ఖాళీలున్నాయని మంత్రి వెల్లడించారు. ఈమేరకు మొత్తం మంజూరైన సిబ్బందిలో 25.97 శాతం కొరత ఉందన్నారు. ఈ వివరాలు...."జీరో వేకెన్సీ" కింద ఆరోగ్య శాఖలో ఎటువంటి ఖాళీలు లేకుండా సిబ్బందిని నియమించామని గత ప్రభుత్వాధినేతలు చేసుకుంటున్న ప్రచారంలో డొల్లతనాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. డాక్టర్ల కొరత 21.41 శాతం ఉందని, ఇతర పేరా మెడికల్ మరియు సహాయక సిబ్బంది కొరత 26.78 శాతముందని మంత్రి వివరించారు. ప్రభుత్వ బోధానాసుపత్రుల్లో సిబ్బంది కొరత 37.04 శాతం ఉండగా, ప్రాథమిక వైద్య సేవలందించే ఆసుపత్రుల్లో ఇది 28.96 శాతం ఉందని, ప్రాంతీయ మరియు జిల్లా ఆసుపత్రుల్లో 14.51 శాతం కొరత ఉందని, ఆయుర్వేద, హోమియోపతి మరియు యునాని ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత అత్యధికంగా 63.40 శాతముందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం హోమియోపతి, ఆయుర్వేద, యునాని వైద్యాల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం..టి.కృష్ణబాబు ఖాళీగా చూపబడిన మొత్తం పోస్టుల్లో కొన్నింటిని రద్దుచేసి సమకాలీన అవసరాల కోసం కొత్త పోస్టుల్ని కల్పించడం జరిగిందని, మరికొన్ని



పోస్టుల్ని పదోన్నతుల ఆధారంగా భర్తీ చేయాల్సి ఉంటుందని వివరించారు. సిబ్బంది కొరతను సమగ్రంగా సమీక్షించి ప్రాధాన్యతల ఆధారంగా ఏడెనిమిది వేల పోస్టుల భర్తీకి ప్రణాళిక రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తరచుగా త్రాగునీరు, కీటక జనిత వ్యాధులు ప్రబలడం, ప్రస్తుత జీవన అలవాట్ల ఆధారంగా భారీ స్థాయిలో మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసంక్రమిక( నాన్ కమ్యునకబుల్) వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో శుభ్రత, సరైన జీవన విధానం మరియు ఆహారం విషయాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కల్పించడానికి ప్రభావంతమైన ప్రచార కార్యక్రమాన్ని తక్షణమే రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ అసంక్రమిక వ్యాధుల బారిన ప్రజలు పడకుండా ఉండేందుకు సమాజంలోని ప్రతిష్టాత్మకమైన వ్యక్తులు, సంస్థల సేవల్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఏపీ సచివాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వైద్య,ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ మరియు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ వర్చువల్ గా పాల్గొనగా... సెకండరీ హెల్త్ డైరెక్టర్ మరియు ఎపిఎంఎస్ ఐడిసి ఎం.డి డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని వెంటాడుతున్న దుర్ఘటనలు

- పాలనాదక్షునిగా పేరుగాంచిన చంద్రబాబు హయాంలోనే అపశ్రుతులు
- అన్ని దుర్ఘటనలకు అధికారుల వైఫల్యమే ప్రధాన కారణం
- మారని అధికారుల తీరు-నేర్వని పాఠాలు
- పార్టీకి, ప్రభుత్వానికి తలవంపులు

ఏపీ, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీని, ఆ ప్రభుత్వాన్ని దుర్ఘటనలు వెన్నాడుతూనే ఉన్నాయి. అధికారుల వైఫల్యం కారణంగానే అనేక మంది చనిపోతున్నారు. వీరి వల్ల ప్రభుత్వానికి, పార్టీకి తీరని నష్టం జరుగుతోంది. దుర్ఘటన జరిగిన సమయంలో అధికారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది మినహా నష్ట నివారణకు ప్రణాళికలు రూపొందించం లేదు. ఫలితంగా టీడీపీ అధికారంలో ఉన్న సమయంలోనే పెద్ద పెద్ద దుర్ఘటనలు జరిగిపోతున్నాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో గోదావరి పుష్కరాలతో పాటు తాజాగా తిరుపతిలో జరిగిన తొక్కి సలాట ఒక మాయని మచ్చగా మారాయి. 2015, జూలై 14న గోదావరి పుష్కరాల తొలి రోజున తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. ఇందులో మహిళలతో పాటు చిన్నారులే అధికంగా ఉన్నారు. తాజాగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు. మృత్యువాత పడ్డారు. అయితే ఇది అనుకోకుండా జరిగిన ప్రమాదాలే అయినా. రెండు ఘటనలు టిడిపి ప్రభుత్వ హయాంలో జరగడం విశేషం.

**పదేళ్ల కిందట పుష్కరాల్లో :** నాడు టిడిపి అధికారంలో ఉంది. మహా పుష్కరాల పేరుతో నెలల తరబడి అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే తొలి రోజు పుష్కర స్నానాన్ని ప్రారంభించాలని భావించారు సీఎం చంద్రబాబు, ఆయన పుష్కర స్నానం చేసిన కొద్దిసేపటికి తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 29 మంది ప్రాణాలు కోల్పోయారు. చంద్రబాబు ప్రధార యావ కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుందని ప్రతిపక్షాలు విమర్శించాయి. అప్పట్లో దర్శకుడు. బోయపాటి శ్రీనివాస్ కు పుష్కర క్రతువును చిత్రీకరించే బాధ్యతను అప్పగించినట్లు ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలోనే పుష్కర ఘాట్లో తన కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు పుష్కర స్నానం ఆచరించారు. దాదాపు రెండు గంటలపాటు ఆయన ఘాట్ లోనే ఉండిపోవడంతో జన రద్దీ పెరిగిందని, దానికి కారణంగానే ఒక్కసారిగా తోపులాట జరిగిందన్నది విపక్షాల ఆరోపణ. వాడు చంద్రబాబుతో పాటు మంత్రుల కాన్వయ్ లోని 20 వాహనాలు ట్రాఫిక్ లో గంటల తరబడి ఉండిపోయాయని కూడా ఆరోపణలు వెల్లువెత్తుతాయి. అప్పట్లో చంద్రబాబు సర్కార్ రిటైర్డ్ జడ్జి సోమయాజులతో కూడిన ఏడసభ్య కమిషన్ ను నియమించారు. అయితే వాటికి సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రాలేదు. ఈనెల 10 నుంచి తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ దర్శనానికి సంబంధించి టోకెన్ల జారీకి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసింది టీటీడీ. అయితే ఒక్కసారిగా ఇక్కడ తొక్కిసలాట జరగడంతో అరుగురు మృత్యువాత పడ్డారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వంతో పాటు టీటీడీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.




# మాదిగ రిజర్వేషన్‌కు అన్ని వర్గాల మద్దతు

- ఎమ్మార్పీఎస్ పోరాటానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మద్దతు : అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు
- ధర్మబద్ధంగా పోరాటం చేస్తాం రిజర్వేషన్లు సాధించుకుంటాం
- ఒక్క మాల సామాజిక వర్గం తప్పితే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చారు
- మాదిగలకు అన్యాయం జరిగిందని కమిటీ రిపోర్ట్ ఇచ్చింది
- వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమంతో ప్రభుత్వాల కళ్ళు తెరిపిస్తాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ ది న్యాయమైన పోరాటం : సీనియర్ జర్నలిస్ట్ పృధ్విరాజ్ యాదవ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాదిగ రిజర్వేషన్ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పూర్తిగా మద్దతు ఇస్తుందని యూనియన్ అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు ప్రకటించారు. శుక్రవారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రకటించారు. డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్, మాదిగ జర్నలిస్టు ఫోరం, చిన్న మధ్య తరగతి పత్రికల సంఘం, ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, మహా జర్నలిస్ట్ ఫోరంలు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ సమాజంలో గల బుద్ధి జీవులుగా జర్నలిస్టులుగా తమ సంఘం 30 ఏళ్లుగా కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ పోరాటం ధర్మ బద్ధమైందని గుర్తించి రిజర్వేషన్లు సాధించేంతవరకు మందకృష్ణ మాదిగకు పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగ రిజర్వేషన్ రావటం కోసమే కాదని సమాజంలో ఎన్నో పోరాటాలు చేపట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ సమాజానికి ఎంతగానో ఉపయోగపడ్డారని అన్నారు. మాదిగ రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తున్న వారు ముందుకు వస్తే ఇటు మాదిగ రిజర్వేషన్ కావాలని కోరుకుంటున్న ఎమ్మార్పీఎస్ అటు వ్యతిరేకిస్తున్న వర్గాల మధ్య సమన్వయం చేసేందుకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో వర్తిత్వం వహిస్తుందన్నారు. ఏ వేదికైనా సరే తమ సంఘం న్యాయం పక్షాన పోరాటం చేస్తుందని తమతోపాటు ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ల కోసం మద్దతు ఇచ్చిన ఇతర జర్నలిస్టు సంఘాలను అభినందించారు. వచ్చేనెల ఏడవ తేదీన హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేల గొంతులు, లక్ష డప్పులు అనే కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తాను 30 ఏళ్ల క్రితం మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మార్పీఎస్ స్థాపించి సమాజంలో నెలకొన్న అసమానతలపై పోరాటం చేస్తూనే అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టడం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ న్యాయమైన పోరాటం ఎస్సీలలోని 59 కులాల ఎమ్మార్పీసీ ఎంఆర్పిఎస్ ఉద్యమం ప్రారంభమైందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.

30 ఏళ్ల క్రితం ఈ పోరాటం మొదలుపెట్టేటప్పుడు నిజంగా న్యాయం జరిగిందా అనే విషయం ఆలోచించి ఏ విధంగా సమాజాన్ని ఒప్పించాలి అనుకున్నాను. పోరాటంలో మాదిగలకు అన్యాయం జరిగిన విషయాన్ని ఒక కమిషన్ రూపంలో ఉందన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాని హాయంలో షెడ్యూల్ కులాల విషయంలో అన్యాయం జరుగుతుందా అని ఎంక్వయిరీ చేయించారు అప్పుడే తెలిసిందన్నారు. తెలుగు నేలలో ఉన్న ఒక మాల కులానికి సంబంధించిన వారు తప్పితే అన్ని వర్గాల ప్రజలు ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా ఉన్నారన్నారు. దివంగత భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నుండి మొదలు ప్రస్తుత భారత ప్రధాని మోడీ వరకు ఎమ్మార్పీఎస్ కు అనుకూలంగా ఉన్నారన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన ఎమ్మార్పీఎస్ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల అనే కార్యక్రమాన్ని విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళు తెరిపిస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ కు మద్దతు ప్రకటించిన జర్నలిస్టు సంఘాలకు మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాటం న్యాయమైందని అందుకే తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ పృధ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ తాము గత 30 ఏళ్లుగా ప్రజా ఉద్యమాలలో పని చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ పోరాటం న్యాయమైందని, ధర్మమైందని వారికి మద్దతిస్తుంటే మాల సామాజిక వర్గానికి చెందిన మేధావులు తమపై అసభ్య పదజాలంతో విమర్శిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి విమర్శలు అనుకోకపోతే సమాజంలో వారికి పుట్టగతులు ఉండవన్నారు. సీనియర్ జర్నలిస్టులు ఇస్మాయిల్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్, రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, జాతీయ నాయకులు రాజా రమేష్, మహాజన నాయకులు చుంచు అశోక్, కన్వీనర్ దప్పు రామస్వామి, చాటింపు అశోక్, తిప్పారం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, కార్యదర్శి ఎం కృష్ణమూర్తి, ముచ్చెర్ల లాలయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గిరజన మైనింగ్ ప్రాంతాల్లో
# ఆరోగ్య ప్రదాయని ఆరోగ్య రథాలు

- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మైనింగ్ అధికంగా జరిగే అరకు, పాడేరు ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలందించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యాలయం తాడిగడపలో ఆరోగ్య రథం వాహనాలను మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంధ్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ బస్సులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2017 లో ఎపిఎండీసీ ఆధ్వర్యంలో రూ. 17 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆరోగ్య రథాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే ఏపిఎండీసీ ద్వారా ఆరోగ్య సేవలు, విద్యాలయాలు, ఇతర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పుడు కోటి రూపాయల వ్యయంతో పూర్తి సాంకేతికత కలిగిన రెండు వాహనాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామన్నారు.

## గత ప్రభుత్వానిది స్కాముల్లో రికార్డు...
# కూటమి ప్రభుత్వానిది స్కీమ్‌ల్లో రికార్డు

- పాడి రైతులు న్యూజిలాండ్ తరహాలో ప్రగతి సాధించాలి
- గత ప్రభుత్వంలో నాయకుల సొంత డెయిరీలను పెంచుకున్నారు
- పిఠాపురం నుంచే జిల్లాల పర్యటన
- పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గోకులాల ప్రారంభం
- పిఠాపురం బహిరంగసభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: 'గత ప్రభుత్వం పాడి రైతును పట్టించుకున్న పాపాన పోలేదు. రాష్ట్రంలో ఎవరూ బాగుపడకూడదు.. ఎవరి దగ్గరా డబ్బులుండకూడదు అనే ఒకే ఒక సిద్ధాంతంతో లక్షలాది పాడిరైతుల పొట్టకొట్టే చర్యలు ఆనాటి పాలకులు చేపట్టారు. సహకార డెయిరీలను గాలికొదిలేసి, సొంత డెయిరీలను అభివృద్ధి చేసుకోవడంపైన దృష్టి పెట్టార' ని ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చెప్పారు. పాడి రైతులకు ఎంతో అవసరం అయ్యే గోకులాలను గత అయిదేళ్ల పాలనలో కేవలం 268 నిర్మిస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 6 నెలల్లోనే 12,500 నిర్మించి పాడి రైతులకు అండగా నిలిచిందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. రాజకీయం అంటే ఓట్ల కోసం బుగ్గలు నిమరడం, ముద్దులు పెట్టడం కాదు... కష్టంలో ఉన్నవారికి అండగా నిలబడటం, వారికి వృద్ధిలో తోడ్పాటునందించడమే నిజమైన రాజకీయం అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలను ఒకే రోజు ప్రారంభించే కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం వేదికగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఠాపురం పాతబస్టాండు వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాలలో జరిగిన సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "నాకు స్వచ్ఛంగా రాజకీయాలు చేయడమే తెలుసు. మండల పరిషత్ అధికారి మీద దాడి జరిగితే ఆయనది ఏ కులం.. ఏ ప్రాంతం అని చూడకుండానే పరామర్శకు వెళ్లాను. ఓ ప్రభుత్వ అధికారి కొడుకుగా ఈ రాష్ట్ర ప్రజలు పన్నులు కట్టిన జీతం సొమ్మును తిని పెరిగిన వ్యక్తిగా ఏ ప్రభుత్వ అధికారిపై, సిబ్బందిపై దాడి జరిగినా ఇలాగే స్పందించేవాడిని. ప్రభుత్వ అధికారుల మీద దాడి జరిగితే మా నాన్న మీద జరిగిన దాడిగానే దాన్ని భావిస్తాను.అరాచక పాలన నుంచి విముక్తి అయిన రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తి నిబద్ధతతో పని చేయాలనే తలంపుతోనే ముందుకు వెళ్తున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళు దాటినా సరైన రోడ్లు లేక, డోలీల్లో వైద్యసేవలకు తీసుకెళ్తూ నరకయాతన పడుతున్న గిరిజనుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకే కొండల్లో



తిరిగాను. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు అని తెలిసినా, హెచ్చరికలు ఉన్నా తెగించి కొండల్లో నడవడం వెనుక అక్కడి ప్రజల బాధలను స్వయంగా తెలుసుకోవాలన్న తపన, వేదన నాలో ఉన్నాయి. కాబట్టే మారుమూల కుగ్రామాలకు సైతం వెళ్తున్నాను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్న పరిస్థితుల్లో గిరిజన గ్రామాలకు రోడ్లు వేసేందుకు అప్పటికప్పుడు రూ. 39 కోట్లు ముఖ్యమంత్రి పెద్ద హృదయంతో అందించడం సంతోషకరం. రూ. 500 కోట్లు వెచ్చించి ప్యాలెస్ లు కట్టుకున్న వారికి, రూ. 2 కోట్లతో బాత్ రూంలు నిర్మించుకున్న వారికి, గిరిజనులు కష్టాలేం తెలుస్తాయి.. వైసీపీ పాలనలో సొంత డెయిరీలను, కొన్ని ప్రత్యేక డెయిరీలను ప్రోత్సహించారు. కనీసం పాడిరైతును పట్టించుకున్న దాఖలాలు లేవు. గోకులాలు నిర్మిస్తే పశువులు పరిశుభ్రమైన వాతావరణంలో ఉంటే పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని తెలిసినా వైసీపీ నాయకులకు అవేవీ పట్టలేదు.

# పండగకి పట్నం ఊరెళుతోంది

## ప్రయాణాల బిజీలో జనం
## అందరిదీ పల్లె పథం



**మన తెలుగు వారికి సంక్రాంతి అనేది ఎంతో ప్రత్యేకమైన పండుగ. భోగి మంటలు, కోడి పందాలు, హరికథలు, గంగిరెద్దుల ఆటలు, పిండి వంటలు, ముగ్గులు ఇలా పల్లెటూర్లలో సంక్రాంతి హడావుడి నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. అందుకే పట్టణాల్లో ఉన్న వారంతా సంక్రాంతి పండుగను తమ సొంతూరులో ఆనందంగా జరుపుకోవాలని భావిస్తుంటారు. ఇక సంక్రాంతి సీజన్ స్టార్ట్ అయిందంటే నగరాల్లోని పలు ప్రాంతాలు, కాలనీలు నిర్మానుష్యంగా మారుతుంటాయి. ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య ఇతరత్రా వ్యవహారాలతో పట్టణాల్లో ఉన్నవారంతూ పండక్కి ఊరెళ్తుంటారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**



సంక్రాంతి వచ్చిందంటే హైదరాబాద్ నుంచి జనం తమ గ్రామాలకు వెళ్లడం ఆనవాయితీ గా వస్తోంది. ఈ క్రమంలో ఎవరికి వారు తమ ప్రయాణాలకు తగిన సదు పాయాలను చూసుకుంటారు. సంక్రాంతి సెలవులు ఆరంభం కావటంతో జనం తమ పిల్లలతో సహాస్వగ్రామాలకు తరలి వెళ్తుండటంతో నేషనల్ హైవేలు కిక్కిరిసి పోతున్నాయి. టోల్ ప్లజాల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి.

### సిటీలో ఆర్టీసీ ఏర్పాట్లు

సంక్రాంతికి ఊరెళ్లే ప్రయాణికుల కోసం సిటీలో ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తున్నది. ఎంజీబీఎస్, జేబీఎస్తో పాటు ఉప్పల్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ఏరియాల నుంచి తెలుగు రాష్ట్రాల్లోని నలుమూలలకు స్పెషల్ బస్సులు నడుపుతున్నది. ఆయా ప్రాంతాల్లో పందల్స్, టెంట్లు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసింది.

### ప్రత్యేక బస్సులు

ఈసారి పండగకు రాష్ట్ర వ్యాప్తంగా 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించిన నేపథ్యంలో మెజారిటీ బస్సులు సిటీ నుంచే నడపనున్నది. ఈ నెల 10, 11,12 తేదీల్లో, తిరుగు ప్రయాణంలో 19, 20 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో ఆ టైంలో స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. అందులో 557 సర్వీసులకు ముందుస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. www.tgsrtcbus.in వెబ్ సైట్ ద్వారా ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్లు చేసుకోవాలని సంస్థ



సూచించింది. పూర్తి సమాచారం కోసం 040-69440000, 040-23450033 నంబర్లు సంప్రదించాలని తెలిపింది.



### ఏపీఎస్ ఆర్టీసీ కూడా

ఏపీఎస్ఆర్టీసీ సంక్రాంతి పండుగ ప్రయాణాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లేవారి కోసం ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఏపీఎస్ఆర్టీసీ రెడీ అయింది. 2,400 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ తెలిపింది. రెగ్యులర్ బస్సులకు ఇవి అదనమని.. ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీలు లేవని రెగ్యులర్ ఛార్జీలే ఉంటాయని ఏపీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్‌లో రద్దీని తగ్గించేందుకు జనవరి 10 నుంచి 12 వరకు కొన్ని మార్పులు చేయనున్నట్లు పేర్కొంది. చిత్తూరు, నెల్లూరు, ఒంగోలు, కర్నూలు, అనంతపురం, మాచర్ల వైపు వెళ్లే రెగ్యులర్, స్పెషల్ బస్సుల్ని ఎంజీబీఎస్‌కు ఎదురుగా ఉన్న పాత సీబీఎస్, గౌలిగోడ నుంచి నడిపించనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ వెల్లడించింది.

## పోలీసుల 7 జాగ్రత్తలు..

ఎట్టిపరిస్థితుల్లోనూ బయటకు కనపడే విధంగా గేటుకు, మెయిన్ డోర్ కి తాళం వేయకూడదు. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. దీని వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారని అనుకుంటారు.

ఇంటికి, ఇంటి గేటుకు తాళం వేసి ఎప్పుడూ కూడా దూర ప్రాంతాలకు వెళ్ళవద్దు. ఒకవేళ ఎమర్జెన్సీ పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే.. మీ ఇంటి దగ్గర తెలిసిన బంధువులు, స్నేహితులు పడుకునేలా ఏర్పాట్లు చేయండి.

ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో అస్సలు పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.

ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం మంచిది. పోలీసులకు చెప్పడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

నైట్ టైం ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి.

అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి ఇన్ఫార్మ్ చేయండి.

మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి.

అలాగే ఇంటి తాళాలు పూల కుండీలు, షూ రాక్స్, డోర్ మాట్స్ కింద పెట్టకండి. ఇంటి తాళాలు విలువైన, వస్తువులు మీ వెంటే తీసుకెళ్లండి. వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేయండి. పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పండి. ఇంటి డోర్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోండి. సీసీ కెమెరాలు ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండండి. డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోండి. ఊరెళుతున్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయకండి. కొత్త వ్యక్తులు కదలికపై 100కు డయల్ చేసి సమాచారాన్ని ఇవ్వండి. పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలు నియంత్రించడం సులభం అని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ప్రత్యేక రైళ్లు

తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణికులకు తీపికబురు.. సంక్రాంతికి వెళ్లే ప్రయాణికుల రద్దీతో మరో 52 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ నెల 6 నుంచి 18 వరకు ఈ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. చర్లపల్లి-తిరుపతి ప్రత్యేక రైళ్లు (07077, 02764) 6, 8, 11, 15 తేదీల్లో.. తిరుపతి-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు (07078, 02763) 7, 9, 12, 16 తేదీల్లో నడవనున్నాయి. ఈ నెల 13న వికారాబాద్-కాకినాడ, 14న కాకినాడ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. కాచిగూడ-తిరుపతి రైళ్లు (07655) 9, 16 తేదీల్లో.. తిరుపతి-కాచిగూడ రైళ్లు (07656) 10, 17 తేదీల్లో నడుస్తాయి. చర్లపల్లి-నర్సాపూర్ 11, 18 తేదీల్లో, నర్సాపూర్-చర్లపల్లి 12, 19 తేదీల్లో, సికింద్రాబాద్-కాకినాడ 12, 19 తేదీల్లో, కాకినాడ-సికింద్రాబాద్ 12, 19 తేదీల్లో, చర్లపల్లి-నర్సాపూర్ 7, 9, 13, 15, 17 తేదీల్లో, నర్సాపూర్-చర్లపల్లి 8, 10, 14, 16, 18 తేదీల్లో, చర్లపల్లి-కాకినాడ 8, 10, 12, 14 తేదీల్లో, కాకినాడ-చర్లపల్లి 9, 11, 13, 15 తేదీల్లో, నాందేడ్-కాకినాడ 6, 13 తేదీల్లో, కాకినాడ-నాందేడ్ 7, 14 తేదీల్లో, చర్లపల్లి-శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) 9, 12, 14 తేదీల్లో, శ్రీకాకుళం రోడ్-చర్లపల్లి 10, 13, 15 తేదీల్లో, ఈ నెల 7న కాచిగూడ-శ్రీకాకుళం రోడ్, 8న శ్రీకాకుళం రోడ్-కాచిగూడ ప్రత్యేర రైళ్లు నడుస్తాయి. సంక్రాంతికి నడిచే చర్లపల్లి- తిరుపతి- చర్లపల్లి రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా తిరుపతికి వెళతాయి. కాచిగూడ- తిరుపతి- కాచిగూడ రైళ్ల విషయానికి వస్తే.. మల్కాజ్‌గిరి, చర్లపల్లి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా తిరుపతి మధ్య నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లన్నీ నేటి నుంచి ప్రారంభం కానున్న చర్లపల్లి కొత్త టెర్మినల్ నుంచి ప్రారంభమవుతాయి. ఈ ఏడాది సంక్రాంతి కోసం ఇప్పటికే 122 స్పెషల్ రైళ్లను సిద్ధం చేశారు. వాటికి అదనంగా మరో 60 రైళ్లు కూడా నడుపుతున్నారు. అంతేకాదు వీటితో పాటు మరో 90 పాసింగ్ త్రూ రైళ్లను పట్టాలెక్కిస్తున్నారు. ఈ సంక్రాంతికి పెరిగే రద్దీని దృష్టిలో పెట్టుకుని దాదాపు 160 నుంచి 170 రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే సిద్ధమైంది. అవసరాన్ని బట్టి ఈ రైళ్ల సంఖ్యను పెంచుతాము అంటున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ప్రత్యేక రైళ్ల సంఖ్య పెరిగింది అంటున్నారు రైల్వే అధికారులు. ఈ రైళ్లకు నేటి నుంచి బుకింగ్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

### జరభద్రం బాస్

అయితే సంక్రాంతి పండుగ రాబోతుండటంతో ఊరెళ్తున్నవారికి తెలంగాణ పోలీస్ జరభద్రం బాస్ అంటూ అలర్ట్ మెసేజ్ ను జారీ చేసింది. ప్రజలు ఊరి బాట పట్టడంతో దొంగలు తమ చేతి వాటం ప్రదర్శిస్తుంటారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి మొత్తం ఊడ్చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతికి ఊరెళ్లేవారు ఖచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని.. సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని.. నగలు, నగదు ఇంట్లో పెట్టవద్దని కీలక సూచనలు చేశారు.



# భారత క్రికెటర్ వరుణ్ ఆరోన్ గుడ్ బై !

టీం ఇండియా స్టార్ క్రికెటర్, ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కు గుడ్ బాయ్ చెప్పబోతున్నట్లు ప్రకటించాడు వరుణ్ ఆరోన్ ఇప్పటికే రెడ్ బాల్ క్రికెట్ కు దూరమైన వరుణ్ ఆరోన్ ఇకపై అన్ని ఫార్మర్ల నుంచి రిటైర్మెంట్ తీసుకున్నట్లు వెల్లడించాడు. 2011 సంవత్సరంలో అంతర్జాతీయ క్రికెట్ లోకి వచ్చిన%ౌ% టీమిండియా ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ ఇప్పటి వరకు టీమిండియా తరపున తొమ్మిది టెస్టులు ఆడి.. పెద్దగా పెర్ఫార్మెన్స్ చూపించలేకపోయాడు. అలాగే తొమ్మిది వన్డేలు కూడా ఆడాడు. ఇందులో మొత్తం 29 వికెట్లు తీశాడు వరుణ్ ఆరోన్ . 2010 2011 మధ్య జరిగిన రంజి ట్రోఫీలో 1502 కిలోమీటర్ల స్పీడుతో బంతి విసిరి అందర్నీ ఆశ్చర్యపరిచాడు వరుణ్ ఆరోన్ . ఆ తర్వాత వరుస గాయాలతో అతని కెరీర్ ప్రమాదంలో పడిన సంగతి తెలిసిందే. ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ రంజీ ట్రోఫీ సీజన్ తర్వాత 2024 ఫిబ్రవరిలో ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అతను తన చివరి సీజన్లో జార ఒడ్కు ఆడాడు.



# విరాట్ వల్లే యువరాజ్ కెరీర్ ముగిసింది



## మాజీ క్రికెటర్ షాకింగ్ రాబిన్ ఊతప్ప కామెంట్స్

విరాట్ కోహ్లి కారణంగానే యువరాజ్ సింగ్ కెరీర్ నాశనమైందంటూ టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కీలక వ్యాఖ్యలు చేశాడు. యువరాజ్ సింగ్ కెరీర్పై సారథిగా విరాట్ వ్యవహరించిన తీరును ఆయన తాజాగా వివరించాడు. క్యాన్సర్ను జయించి 2017లో అంతర్జాతీయ క్రికెట్లోకి కమ్బ్యాక్ ఇచ్చిన సమయంలో యూవీకి కోహ్లి సపోర్ట్ చేయలేదని గుర్తు చేసుకున్నాడు.

"కోహ్లి కెప్టెన్సీ స్టైల్ మిగతా వారికంటే డిఫరెంట్గా ఉంటుంది. అందరూ తన ప్రమాణాలను చేరుకోవాలని ఆశిస్తుంటాడు. అది క్రికెటైనా, ఫిట్నెస్, ఏదైనా సరే అవే స్టాండర్డ్స్ పాటించాలని కోరుకుంటాడు. కెప్టెన్స్లో రెండు రకాలు ఉంటారు. ఈ ప్రమాణాలు అవసరమని బలంగా చెప్పే టైప్ ఒకరైతే, తనకు కావాల్సినవి ఏంటో చూసి వాటిని బయటకు తెచ్చే వారు మరొకరు. ఈ ఇద్దరూ తమకు తగ్గట్లుగా ఫలితాలను సాధిస్తారు. అయితే, పర్సనల్గానూ వీటి ఎఫెక్ట్ వేరుగానే ఉంటుంది. ఒకరికి అత్యంత విలువ దక్కితే, మరొకరిని మాత్రం అందరూ పక్కన పెట్టేస్తారు. కెప్టెన్సీని కూడా ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండాలని కోరుకొనే రకం విరాట్. ఇందుకు యువరాజ్ కెరీర్ ఉదాహరణ. టీమ్ఇండియాకు రెండు వరల్డ్ కప్లు అందించిన యూవీ క్యాన్సర్ను జయించి అంతర్జాతీయ క్రికెట్లోకి 2017లో కమ్బ్యాక్ ఇచ్చాడు. అయితే అప్పుడు విరాట్ కోహ్లి కెప్టెన్గా ఉన్నాడు. యువీ ఫిట్నెస్ కూడా బాగానే ఉంది. అయితే కోహ్లి మాత్రం తన ప్రమాణాలకు తగ్గట్టుగా మారాలంటూ యువరాజ్పై ప్రెజర్ పెట్టేవాడు. వీటి గురించి నాకు ఎవరూ ప్రత్యేకంగా చెప్పలేదు. నేను గమనించిన అంశాలను మాత్రమే ఇప్పుడు పంచుకుంటున్నాను. యువీ లంగ్ కెపాసిటీ తక్కువగా ఉంటుంది. అటువంటప్పుడు ఫిట్నెస్ స్థాయిని తెలిపే పాయింట్స్లో (పాయింట్లు) మార్పులు చేయాలి. అప్పుడే ఆ పాయింట్లలో రెండింటిని తగ్గించాలంటూ యువీ రిక్వెస్ట్ చేసినా కూడా అందుకు ఒప్పుకోలేదు. ఆ టెస్టును యువరాజ్ కంప్లీట్ చేశాడు. లేకపోతే జట్టులోకి తీసుకోరనేది యువీ ఆందోళన. టెస్టులో పాసై టీమ్లోకి వచ్చాడు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో సరిగ్గా ఆడలేకపోయాడు. ఇక ఆ తర్వాతనే రిటైర్మెంట్ అనౌన్స్ చేసేందుకు రెడీ అయిపోయాడు" అని ఉతప్ప కామెంట్ చేశాడు.

**తన దారి ఇదే! :** "నేను విరాట్ కెప్టెన్సీలో ఇంటర్నేషనల్ మ్యాచ్లు ఎక్కువ ఆడే ఛాన్స్ రాలేదు. కానీ, కోహ్లి నాయకత్వం గురించి నాకు బాగా తెలుసు. "నా దారికి రావాలి లేదా హైవేకి వెళ్లాలి" అనే విధంగా సాగింది తన కెప్టెన్సీ. కేవలం రిజల్ట్స్ గురించే కాకుండా పర్సనల్గానూ మన కో ప్లేయర్స్తో ఎలా ఉన్నమన్న విషయం కూడా ఇంపార్టెంటే. ఈ విషయంలో రోహిత్ అందరినీ కలుపుకొని పోయే స్వభావం కలిగిన కెప్టెన్" రాబిన్ కొనియాడాడు

# నాపై విష ప్రయోగం జరిగింది!

## సెర్బియా స్టార్ నోవాక్ జకోవిచ్ తీవ్ర ఆరోపణలు



టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్ సంచలన ఆరోపణ చేశాడు. తనపై విషప్రయోగం జరిగినట్లు తెలిపాడు. 2022లో మెల్బోర్న్లోని ఓ హెూటల్ లో తనకు విషపూరిత ఆహారం ఇచ్చినట్లు పేర్కొన్నాడు. సీసం, పాదరసం కలిసి ఉన్న ఆహారాన్ని ఇచ్చి తనను ఇబ్బందిపెట్టినట్లు వెల్లడించాడు.

కాగా, కొవిడ్ వ్యాక్సిన్ వేసుకోని కారణంగా 2002లో ఆస్ట్రేలియా నుంచి జకోవిచ్ను డిపోర్ట్ చేశారు. అలాగే అతడి వీసాను రద్దు చేసి అతన్ని ఆస్ట్రేలియన్ ఓపెన్లో ఆడకుండా వెనక్కి పంపించేశారు. అయితే ఆ ఏడాది జరిగిన ఘటన గురించి తాజాగా ఓ మ్యాగజైన్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు.

# మరో వివాదం చిక్కుకున్న అశ్విన్!

## హిందీపై భారత మాజీ ఆల్ రౌండర్ కీలక వ్యాఖ్యలు

## హిందీ అధికారిక భాష కాదంటూ కామెంట్లు

## సోషల్ మీడియాలో చర్చ లు రచ్చ రచ్చ

ఇటీవలే క్రికెట్కు వీడ్కోలు పలికిన టీమ్ఇండియా మాజీ ఆల్ రౌండర్ రవి చంద్రన్ అశ్విన్ తాజాగా వివాదాల్లోకి చిక్కుకున్నాడు. తన మాటల కారణంగా వార్తల్లోకెక్కాడు. ఇటీవల ఓ కార్యక్రమంలో హిందీ భాష గురించి ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఇంతకీ అతడు ఏమన్నాడంటే?

భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల ఒక ప్రైవేట్ కళాశాల స్నాతకోత్సవానికి హాజరయ్యాడు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించాడు. అయితే తన ప్రసంగాన్ని ఏ భాషలో వినాలనుకుంటున్నారని విద్యార్థులను అడిగాడు. అశ్విన్ మొదట ఇంగ్లిష్లో వింటారా అని వారిని అడిగాడు. కానీ వారి నుంచి సరైన రెస్పాన్స్ రాలేదు. ఆ తర్వాత తమిళంలో మాట్లాడాలా అని అన్నాడు. దానికి అక్కడి స్టూడెంట్స్ అంతా ఎనర్జిటిక్గా బదులిచ్చారు. చివరికి హిందీలో మాట్లాడాలా అని అడగ్గా, దానికి విద్యార్థుల నుంచి సమాధానం రాలేదు. అప్పుడు అశ్విన్ 'హిందీ మన జాతీయ భాష కాదు. అధికారిక భాష మాత్రమే' అని అన్నాడు. అయితే ఈ మాటలు ప్రస్తుతం నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది.

**సోషల్ మీడియాలో చర్చ :** మరోసారి అశ్విన్ తన వ్యాఖ్యల కారణంగా చర్చనీయాంశంగా మారాడు. అశ్విన్ ప్రకటనపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరుగుతోంది. హిందీ భాషపై అశ్విన్ చేసిన కామెంట్లపై మిశ్రమ స్పందన వస్తోంది. కొంతమంది అశ్విన్ వ్యాఖ్యలను సమర్థించగా, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. ఇంకొందరు అశ్విన్ మాట్లాడిన దాంట్లో తప్పేముందని ప్రశ్నిస్తున్నారు.

**అశ్విన్ రిటైర్మెంట్ :** టీమ్ఇండియా ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. బ్రిస్బేన్ వేదికగా



ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. తన 14 ఏళ్ల క్రికెట్ కెరీర్లో 106 టెస్టుల్లో అశ్విన్ 537 వికెట్లు, 3503 పరుగులు చేశాడు. అందులో 6 సెంచరీలు ఉండటం విశేషం. ఇక 116 వన్డేల్లో 156, 65 టీ20ల్లో 72 వికెట్లు పడగొట్టాడు.

# ఒక్క పరుగుతో 10వేల మైలురాయి మిస్

## తీవ్ర నిరాశకు గురైన కంగారో ఫాన్స్ - మైలురాయి చేజారినందుకు బాధగానే ఉంది : స్టీవ్ స్మిత్



ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ సాంప్రదాయ ఫార్మాట్లో 10 వేల మైలురాయికి ఒక్క పరుగు దూరంలో ఉన్నాడు. ఇటీవల ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్లో 4 పరుగులకే స్మిత్ పెవిలియన్కు చేరాడు. స్మిత్ కెరీర్లో కీలక మైలురాయిని అందుకుంటాడని ఆసీస్ ఫాన్స్, క్రికెటర్స్ ఆశగా చూస్తున వేళ.. భారత పేసర్ ప్రసిధ్ కృష్ణ అతడిని ఔట్ చేశాడు. దాంతో కంగారో ఫాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా దీనిపై స్మిత్ స్పందించాడు. స్వదేశంలో కీలక మైలురాయి చేజారినందుకు బాధగానే ఉన్నప్పటికీ.. మ్యాచ్లో విజయం సాధించడం చాలా ఆనందంగా అనిపించిందని పేర్కొన్నాడు. బిగ్బాష్ లీగ్లో సిడ్నీ సిక్సర్స్ తరపున స్టీవ్ స్మిత్ ఆడనున్నాడు. శనివారం పెర్త్ స్కార్చర్స్తో మ్యాచ్ ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో ఫాక్స్ స్పోర్ట్స్తో స్మిత్ మాట్లాడుతూ%ౌ% 'టెస్టుల్లో 10 వేల మైలురాయి మిస్ కావడం బాధగానే అనిపించింది. మ్యాచ్లో విజయం సాధించడం చాలా ఆనందంగా కలిగించింది. ఒక్క పరుగు దూరంలో 0 వేల మైలురాయి ముందు ఆగిపోయా. స్వదేశంలో స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య సంబరాలు చేసుకొనే అవకాశం మిస్ అయింది. అలా జరిగిఉంటే చాలా సంతోషంగా ఉండేవాడిని. కానీ దురదృష్టం నన్ను వెక్కిరించింది. శ్రీలంకతో గాలె టెస్టు మొదటి ఇన్నింగ్స్లోనే ఈ మార్కు దాటేస్తా' అని ధీమా వ్యక్తం చేశాడు. 'నేను ఎప్పుడూ రికార్డుల కోసం ఆడను. కానీ 10 వేల పరుగుల మైలురాయి గురించి మాత్రం చాలా రోజులుగా ఆలోచిస్తూ ఉన్నా. ఎందుకంటే టెస్టుల్లో అన్ని పరుగులు చేయడం చాలా కష్టం. 10 వేల పరుగుల మార్కు తాకితే.. నేను కూల్ అవుతా. ఇప్పటికీ నేను అత్యుత్తమంగా ఆడుతున్నట్లు భావిస్తా. నేను పేలవంగా ఆడిన రోజులు, పరుగులు చేయకుండా ఇబ్బందిపడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మంచి ఇన్నింగ్స్ ఆడితే అన్ని సర్దుకుంటాయి. జట్టు విజయంతో భాగస్వామి కావడమే అన్నింటికంటే ముఖ్యం' అని స్టీవ్ స్మిత్ చెప్పుకొచ్చాడు. ఇప్పటివరకు 114 టెస్టుల్లో 9,999 పరుగులు చేశాడు. ఇందులో 34 సెంచరీలు ఉండగా, 41 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్మిత్ అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 239.

# క్రికెటర్ నితీశ్‌రెడ్డికి వైజాగ్‌లో ఘన స్వాగతం



బోర్డర్ గావస్కర్ ట్రోఫీ లో భాగంగా ఆస్ట్రేలియా తో జరిగిన టెస్టు సిరీస్ లో టీమిండియా ఆల్ రౌండర్, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి అదరగొట్టాడు. ఐదు టెస్టు మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా మెల్ బోర్న్ క్రికెట్ మైదానంలో జరిగిన టెస్టులో నితీశ్ రెడ్డి సెంచరీ చేశాడు. టీమిండియా బ్యాటర్లు పరుగులు రాబట్టడంలో విఫలమైన వేళ నితీశ్ రెడ్డి సూపర్ సెంచరీ తో సత్తాచాటి క్రికెట్ అభిమానుల ప్రశంసలు అందుకున్నాడు. కాగా.. ఆస్ట్రేలియా టూర్ ముగించుకొని తన స్వగ్రామం విశాఖ పట్టణంకు చేరుకున్న నితీశ్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. క్రికెట్ అభిమానులు పెద్దెత్తున విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకొని పూలమాలలు, శాలువల తో నితీశ్ రెడ్డిని ఘనంగా సత్కరించి, క్రికెట్ బ్యాట్ అందించారు. అనంతరం ఓపెన్ టాప్ జీపు లో ఊరేగింపుగా స్వగృహానికి తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతుంది. నితీశ్ శనివారం అకాడమిలో శిక్షణ కు వెళ్లనున్నాడు. ఈనెల 22 నుంచి ఇంగ్లండ్ తో జరగనున్న టీ20లు, వన్డే మ్యాచ్ లకు ఎంపికయ్యే అవకాశం ఉంది.

# గంభీర్ చెప్పే మాటలకు.. చేసే పనులకు.. పొంతన ఉండదు



## గంభీర్ పై తివారీ తీవ్ర విమర్శలు

## కోచింగ్ లో అనుభవం లేకపోవడమే కారణం

ఆస్ట్రేలియా చేతిలో సిరీస్ 3-1తో ఓడిపోవడంతో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. భారత మాజీలు కూడా గంభీర్పై మండిపడుతున్నారు. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఘాటుగా స్పందించాడు. గంభీర్ చేసే పనులకు.. చెప్పే మాటలకు పొంతన ఉండదన్నారు. ప్రధాన కోచ్గా ఉన్నపుడు భారత్కు చెందిన వారిని సహాయక కోచ్లుగా తీసుకోవచ్చు కదా? అని ప్రశ్నించారు. 2015 రంజీ ట్రోఫీ సమయంలో తనకు, గంభీర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు మనోజ్ తివారీ గుర్తు చేసుకున్నాడు.

ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మనోజ్ తివారీ మాట్లాడుతూ%ౌ% 'నేను గౌతమ్ గంభీర్ను హిపోక్రైట్ అని పిలుస్తా. ఎందుకంటే.. గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూల్లో అయన మాట్లాడిన మాటలే అందుకు కారణం. విదేశాల నుంచి వచ్చే కోచ్లకు భావోద్వేగాలు ఉండవు, అనుభూతులు ఉండవు, డబ్బు సంపాదించుకోవడానికి భారత్ వస్తారు, ఎంజాయ్ చేసి వెళ్తారని గంభీర్ అన్నాడు. ఇప్పుడు ఆతడే హెడ్ కోచ్గా ఉన్నాడు కదా.. భారత్కు చెందిన వారిని సహాయక కోచ్లుగా తీసుకోవచ్చు కదా?. ఆలా చేయకుండా రైన్ టెన్ డస్కెటే, మోర్నీ మోర్కెల్ను తీసుకున్నాడు. గంభీర్ చెప్పే మాటలకు, చేసే పనులకు అస్సలు పొంతన ఉండదు. అందుకే అతడిని హిపోక్రైట్ అంటాను' అని వివరించాడు. 'గంభీర్ హద కోచ్గా సాధించిన ఫలితాలను అందరూ చూస్తున్నారు. తక్కువ వ్యవధిలోనే ఎక్కువ టెస్టుల్లో భారత్ ఓడింది. న్యూజీలాండ్, ఆస్ట్రేలియా సిరీస్లను కోల్పోయాం. ఆసీస్పై ఆడిన జట్టులో ఎక్కువగా కుర్రాళ్లు ఉన్నారు, స్టార్ బ్యాటర్లు విఫలమయ్యారు కాబట్టి ఓకే. స్వదేశంలో కివీస్పై సిరీస్ ఓడిపోవడం ఆమోదయోగ్యం కాదు. క్రికెట్లో గెలుపోటములు సహజం కానీ.. ఓడినప్పుడు ఏం జరిగిందనే దానిపై సమీక్షించుకోవాలి. రాహుల్ ద్రవిడ్ విజయ పరంపరను ముందుకుతీసుకెళ్లాల్సిన గంభీర్.. వెనక్కి మళ్లిస్తున్నట్లు అనిపిస్తోంది. కోచింగ్లో అనుభవం లేకపోవడమే ఇందుకు దీనికి కారణం. గంభీర్కు కనీసం ఫస్ట్క్లాస్ క్రికెట్ లేదా ఐపీఎల్లో కోచ్గా అనుభవం లేదు. జట్టుకు మెంటార్గా ఉండటం, కోచ్గా ఉండటం చాలా భిన్నం. అనుభవం లేనప్పుడు అతడి నుంచి మనం ఫలితం ఎలా ఆశిస్తాం. గంభీర్ తన పొరపాట్ల నుంచి నేర్చుకోవాలి. లేకపోతే ఎక్కువకాలం కొనసాగడం కష్టమే' అని మనోజ్ తివారీ పేర్కొన్నాడు.

# ఎన్టీఆర్ నీల్ అసలు కథేంటంటే...?



ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రశాంత్ నీల్ మూవీ 'డ్రాగన్' ఈనెలలోనే మొదటి షెడ్యూల్ ప్రారంభం కాబోతుంది. ప్రస్తుతం వార్ 2 షూటింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ ఆ సినిమా పూర్తి కాకుండానే డ్రాగన్ షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం సంక్రాంతి తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీ కర్ణాటకలోని మంగళూరులో ప్రారంభం కాబోతుంది. దాదాపు రెండు వారాల పాటు అక్కడ షూటింగ్ ఉంటుంది. ఆ తర్వాత పలు దేశాల్లో ఈ సినిమా షూటింగ్‌ను ప్లాన్ చేస్తున్నట్లుగా ఎన్టీఆర్ సన్నిహితుల నుంచి సమాచారం అందుతోంది. ప్రశాంత్ నీల్ ఈ సినిమాను వచ్చే ఏడాది ఆరంభంలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. జనవరి 9 లేదా 10వ తేదీన సంక్రాంతి కానుకగా డ్రాగన్ సినిమాను విడుదల చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎన్టీఆర్ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంక్రాంతికి పెద్ద ఎత్తున సినిమాలు విడుదల కావడం మనం చూస్తూ ఉంటాం. కనుక ఏ సినిమాకు భారీ వసూళ్ల నమోదు అయ్యే పరిస్థితి ఉండదు. పండుగ సీజన్‌లో సినిమాలు విడుదల చేయడం అనేది టాలీవుడ్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. కనుక వందల కోట్లు, వేల కోట్ల వసూళ్లు రాబట్టాలి అంటే పండుగ సీజన్‌లో కాకుండా సోలోగా వస్తేనే సాధ్యం. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమాను సంక్రాంతికి విడుదల చేస్తే మరో రెండు మూడు సినిమాలతో థియేటర్‌లను షేర్ చేసుకోవాల్సి వస్తుంది. కలెక్షన్స్‌ను సైతం ఇతర సినిమాలతో షేర్ చేసుకోవాల్సి రావడంతో కచ్చితంగా ఓపెనింగ్ విషయంలో దెబ్బ పడుతుంది. లాంగ్ రన్‌లోనూ సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు సొంతం చేసుకోలేకపోవచ్చు. సినిమాకి హిట్ టాక్ వచ్చినా రికార్డ్ స్థాయి వసూళ్లు నమోదు కాకపోవచ్చు. ఒక వేళ సినిమాకు నెగటివ్ టాక్ వస్తే మినిమం వసూళ్లు కూడా దక్కే అవకాశం ఉండదు. కనుక పండుగ సీజన్‌లో ఎన్టీఆర్ డ్రాగన్ సినిమాను విడుదల చేయవద్దు అంటూ ఫ్యాన్స్‌తో పాటు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఫ్యామిలీ రిలేట్ చేసుకునే మూవీ



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ ఎవైటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావి పూడి విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.

**'సంక్రాంతికి వస్తున్నాం' టైటిల్ సజెషన్ ఎవరిది? సంక్రాంతి రేసులోకి రావడానికి ఈ టైటిల్ అనుకున్నారా?**

కథ అనుకున్నప్పుడు ఫెస్టివల్ ఫిల్మ్ అనుకోని స్టార్ట్ చేశాం. వెంకటేష్‌తో చేసిన ఎఫ్2 పొంగల్‌కి వచ్చి పెద్ద విజయం సాధించింది. ఎఫ్3 కూడా పొంగల్‌కి రావాల్సింది కానీ మిస్ అయ్యింది. ఈసారి చేసే సినిమా ఎలాగైనా పొంగల్‌కి తీసుకొస్తే బావుటుందని సినిమా ఓపెనింగ్ అప్పుడే సంక్రాంతికి రావాలని అనుకున్నాం. కానీ అప్పుడు అనౌన్స్ చేయలేదు. ఈ కథ ఒక రేస్క్యు ఆపరేషన్ కి సంబధించింది. సెకండ్ హాఫ్ లో నాలుగు రోజులు జర్నీ సంక్రాంతికి ముందు ల్యాండ్ అవుతుంది. కథ అనుకున్నప్పుడే 'సంక్రాంతికి వస్తున్నాం' టైటిల్ కి ఫిక్స్ అయ్యాం.

**మీరు చేసిన ప్రమోషన్స్ చాలా వైరల్ అయ్యాయి. సినిమా ప్రమోషన్స్‌లో చాలా యాక్టివ్ గా ఉండటానికి కారణం ?**

కోవిడ్ తర్వాత సినిమా సినారియో మారిపోయింది. మంచి కథ రాసి గొప్పగా తీయగానే సరిపోదు. థియేటర్స్‌కి జనాలు రాకపోతే సినిమాకి రీచ్ వుండదు. ఇప్పుడు ఆడియన్స్ బాగా సెలెక్టివ్ అయిపోయారు. మన సినిమా వారి అటెన్షన్‌ని గ్రాబ్ చేస్తేనే ఓపెనింగ్స్ తోచ్చుకోగాలమని నా అభిప్రాయం. ఈసారి సోషల్ మీడియాపై ఎక్కవ ఫోకస్ చేశాం. వెంకటేష్ లాంటి పెద్ద స్టార్ దిగి సరదాగా అల్లరి చేయడం, రీల్స్ చేయడం ప్రమోషన్స్‌కి చాలా హెల్ప్ అయ్యింది.

**రమణగోగులతో పాడించాలనే ఆలోచన ఎవరిది ?**

భీమ్స్ ఇచ్చిన గోదారి గట్టు ట్యూన్ వినగానే ఒక పెక్యులర్ వాయిస్ తో పాడిస్తే బావుంటుదని అనుకుకొని రమణ గోగుల గారిని ఫస్ట్ ఆప్షన్ గా ఎంచుకున్నాం. భీమ్స్ ఆయన్ని సంప్రదించి పాడించారు. ఈ క్రెడిట్ భీమ్స్ కి దక్కుతుంది. రమణ గోగుల కూడా తన మార్క్ ని యాడ్ చేశారు. హిట్ సాంగ్ అనుకున్న పాట కాస్త గ్లోబల్ సాంగ్ అయ్యింది. 85 మిలియన్ వ్యూస్ ని క్రాస్ చేసింది.

**ఐశ్వర్య రాజేష్ ని ఆడిషన్ చేసి తీసుకోవడానికి కారణం ?**

భాగ్యం క్యారెక్టర్ చాలా స్పెషల్. వెరీ ఎడ్జ్ లో నడిచేది. చాలా కేర్ తీసుకొని చేయాల్సిన క్యారెక్టర్. ఐశ్వర్య బెస్ట్ పెర్ఫార్మర్. అయితే తను గోదారి యాస ఎలా పలుకుతుంది ? ఆ క్యారెక్టర్ లో తన బాడీ లాంగ్వేజ్ ఎలా వుంటుందో తెలుసుకోవడానికి చిన్న ఆడిషన్ లా చేశాం. భాగ్యం చాలా మంచి క్యారెక్టర్. ఐశ్వర్యకి మంచి పేరు వస్తుంది. మీనాక్షి కూడా చాల క్రమశిక్షణ గల నటి. తనకి మంచి టైం సెన్స్ వుంది. చాలా చక్కగా పెర్ఫార్మ్ చేసింది. ఇద్దరూ ఆదరగొట్టారు.

**వెంకటేష్‌తో పాట పాడించాలనే ఆలోచన ఎవరిది ?**

వెంకటేష్ కి బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ చాలా నచ్చేసింది. ఆయనే స్వయంగా పాడతానని చెప్పారు. నేను షాక్ అయ్యాను. అదే టైమింగ్‌లో ఓ రీల్ చేశాం. వెంకటేష్ 20 నిమిషాల్లో ఆ పాట పడేశారు. వెంకీ పాడిన తర్వాత భీమ్స్ కూడా షాక్ అయ్యాడు.

## అన్నపూర్ణ స్టూడియోస్‌లో డాల్బీ సర్టిఫైడ్ పోస్ట్‌ప్రొడక్షన్ ఫెసిలిటీ లాంచ్

ఐకానిక్ అన్నపూర్ణ స్టూడియోస్ సినిమా & హోమ్ కోసం భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ సర్టిఫైడ్ పోస్ట్‌ప్రొడక్షన్ ఫెసిలిటీ ప్రారంభించడం ద్వారా మళ్ళీ చరిత్ర సృష్టించింది, దీనిని




దర్శకధీరుడు SS రాజమౌళి, అన్నపూర్ణ స్టూడియోస్ వైస్ చైర్మన్, అగ్ర హీరో నాగార్జున అక్కినేని సమక్షంలో లాంచ్ చేశారు. డాల్బీతో కలిసి ప్రారంభించబడిన ఈ అత్యాధునిక సౌకర్యం, భారతీయ చలనచిత్ర నిర్మాణం ఆడియో-విజువల్ ప్రమాణాలను రీడిఫైన్ చేయడం, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా సినిమా ఎక్స్ పీరియన్స్ అందించే లక్ష్యంగా పెట్టుకుంది. అకాడమీ అవార్డు గెలుచుకున్న రాజమౌళి త్రిపుల్ ఆర్ - స్పెషల్ ఫుటేజ్ కూడా ఈ గ్రాండ్ ఈవెంట్‌లో ప్రదర్శించారు - డాల్బీ సినిమాలో విడుదలైన మొట్టమొదటి భారతీయ చిత్రం, ఇది భారతీయ చలనచిత్ర పరిశ్రమకు ఒక మైలురాయి క్షణంగా మారింది. దర్శక ధీదరుడు రాజమౌళి మాట్లాడుతూ...త్రిపుల్ ఆర్ సమయంలో, మేము సినిమాను డాల్బీ విజన్‌లో గ్రేడ్ చేయాలనుకున్నప్పుడు, మేము జర్మనీ వరకు ప్రయాణించాల్సి వచ్చింది. మన దేశంలోనే డాల్బీ విజన్‌లో నా సినిమాను ఎక్స్ పీరియన్స్ చేయలేకపోవడం కొంచెం నిరుత్సాహపరిచింది. కానీ ఈరోజు, అన్నపూర్ణ స్టూడియోస్‌లో డాల్బీ విజన్ గ్రేడింగ్ సౌకర్యాన్ని చూసి నేను చాలా థ్రిల్ అయ్యాను. నా తదుపరి సినిమా విడుదలయ్యే సమయానికి, భారతదేశం అంతటా మల్టీ డాల్బీ సినిమా ఉంటుంది అనేది మరింత గొప్ప విషయం. డాల్బీ విజన్‌లో సినిమా చూడటం పూర్తిగా భిన్నమైన అనుభవం - స్పష్టత, ప్రతి ఫ్రేమ్‌లోని సూక్ష్మ నైపుణ్యాలను పెంచే విధానం కథను పూర్తిగా కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. ప్రేక్షకులు దానిని ఎక్స్ పీరియన్స్ చేయడం థ్రిల్లింగ్ గా వుంది'అన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ వైస్ చైర్మన్ అగ్ర హీరో నాగార్జున అక్కినేని, భారతీయ సినిమా ఆవిష్కరణలలో స్టూడియో ఎలా ముందంజలో ఉందో చెప్పారు.

## 'ఒక పథకం ప్రకారం' ట్రైలర్ విడుదల



'143', 'బంపర్ ఆఫర్' లాంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ మరో విభిన్న చిత్రం 'ఒక పథకం ప్రకారం' . ఈ సినిమా ట్రైలర్ ని ఈ రోజు విడుదల చేశారు. "ఓ మంచివాడి లోపల ఒక చెడ్డవాడు ఉంటాడు, ఓ చెడ్డవాడి లోపల చెడ్డవాడు మాత్రమే ఉంటాడు" అనే వాయిస్ ఓవర్ తో మొదలవుతూ క్రైం, మర్డర్ కథనాలను చూపిస్తూ హీరోనే విలనా అనే సందేహంపై ముగించడం ఆసక్తికరంగా ఉంది. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సంయుక్తంగా నిర్మించారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాత వినోద్ కుమార్ విజయన్ మాట్లాడుతూ, "ఇదొక విభిన్నమైన కథ. అడ్వకేట్ పాత్రలో సాయిరాం శంకర్, పోలీసు పాత్రలో సముద్రఖని నటన పోటాపోటీగా ఉంటుంది. ఊహించని మలుపులతో ఉత్కంఠభరితంగా తీసుకెళ్ళే క్రైం, మిస్టరీ కథనాలతో ఆద్యంతం కట్టిపడేస్తుంది. రాహుల్ రాజ్, గోపి సుందర్ పాటలు - స్కోర్ అద్భుతంగా వచ్చాయి. చిత్రానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్ చేయడానికి సిద్ధమవుతున్నాం" అన్నారు.

## థ్రిల్లర్ మూవీ "హైడ్ న్ సీక్"



సహస్ర ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన హైడ్ న్ సీక్ సినిమా ఇటీవల థియేటర్స్‌లో విడుదలై మంచి రివ్యూస్‌తో పాజిటీవ్ టాక్‌తో ప్రేక్షకాదరణ పొందింది, విశ్వంత్ హీరోగా, శిల్పా మంజు నాథ్, రియా సచ్ దేవ ప్రధాన పాత్రలుగా తెరకెక్కిన ఈ సినిమా ద్వారా బసి రెడ్డి రానా దర్శకుడిగా పరిచయం అయ్యారు. నరేంద్ర బుచ్చి రెడ్డిగారి నిర్మించిన ఈ సినిమా ప్రస్తుతం ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్ అవుతొంది. సాక్షి రంగారావు అబ్బాయి సాక్షి శివ, శ్రీధర్ రెడ్డి ముఖ్య పాత్రలు పోసించిన ఈ మూవీ సీట్ ఎడ్జ్ క్రైమ్ థ్రిల్లర్ గా దర్శకుడు బసిరెడ్డి రానా తెరకెక్కించారు, ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత నరేంద్ర బుచ్చి రెడ్డిగారి ఈ మూవీని నిర్మించారు. ఇన్వెస్టిగేషన్ క్రైమ్ థ్రిల్లర్స్‌కు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. మొదటి సీన్ నుంచి సినిమా అయిపోయే వరకు ప్రేక్షకుడిని సీటులోంచి కదలనీయకుండా చేయడంలో దర్శకుడు మంచి సస్పెన్స్ మెయింటెన్ చేసాడు. ఆ మధ్య బ్లూవేల్ గేమ్ అని బాగా ట్రెండ్ అయింది. అలాంటి ఒక గేమ్ పిల్లలనే కాదు యువకులను కూడా ఎలా బానిసలుగా చేసి వారి లైఫ్‌లతో ఎలా ఆడుకుంటుందో కళ్లకు కట్టినట్లు చూపించారు. మొదటి మర్డర్ నుంచి విరామం వరకు స్క్రీన్ ప్లే ఎంతో గ్రిప్పింగ్ రాసుకున్నారు. తరువాత ఏం జరగబోతుందో ఎవరి ఊహలకు అందనంతగా చక్కగా తెరపై ప్రెజెంట్ చేశాడు దర్శకుడు. వరుస మర్డర్లు ఎందుకు జరగుతున్నాయి.

## భానుమతి, విజయనిర్మల తర్వాత బి.జయ




సినిమా రంగంలోని సాంకేతిక విభాగాలలో మహిళలు రాణించడం అనేది తక్కువగా చూస్తుంటాం. అందులోనూ దర్శకత్వ శాఖలో తమ ప్రతిభను చాటుకున్న వారిని వేళ్ళ మీద లెక్కించవచ్చు. అలాంటి వారిలో మొదటగా భానుమతి, విజయనిర్మల వంటివారి పేర్లు వినిపిస్తాయి. వీరి తర్వాత దర్శకురాలిగా ప్రేక్షకుల్ని మెప్పించి, విజయవంతమైన సినిమాలు రూపొందించిన వారిలో బి.జయ పేరును ప్రముఖంగా చెప్పుకోవాలి. జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించి, కొన్ని సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన తర్వాత సూపర్‌హిట్ ఫిల్మ్ వీక్లీని స్థాపించి పత్రికారంగంలో కూడా విశేష పేరు ప్రఖ్యాతులు సాధించారు. ఆ తర్వాత దర్శకురాలిగా తన ప్రయాణం మొదలుపెట్టి అద్భుతమైన విజయాలు అందుకున్నారు. జర్నలిస్ట్ నుంచి దర్శకురాలిగా ఎదిగిన బి.జయ జయంతి జనవరి 11. ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాల గురించి, తన కెరీర్‌లో సాధించిన విజయాల గురించి తెలుసుకుందాం. 1964 జనవరి 11న తూర్పుగోదావరి జిల్లా రావుల పాలెంలో జన్మించారు బి.జయ. చెన్నయ్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.(ఇంగ్లీష్ లిటరేచర్), జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. అంతేకాదు, అన్నామల్కె విశ్వవిదాలయంలో ఎం.ఎ.(సైకాలజీ) అభ్యసించారు. చదువు పూర్తి కాగానే ఆంధ్రజ్యోతి దినపత్రికలో సినిమా జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించారు. ఆ తర్వాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా పనిచేశారు. ఆరోజుల్లోనే సినిమా జర్నలిస్ట్‌లలో డైనమిక్ లేడీగా పేరు తెచ్చుకున్నారు. ఏ విషయాన్నయినా నిర్మొహమాటంగా చెప్పడం ఆమెకు మొదటి నుంచీ అలవాటు. పత్రికలలో ఆమె రాసే ఆర్టికల్స్ కూడా అలాగే ఉండేవి. దాంతో అందరి దృష్టినీ ఆకర్షించారు జయ. పత్రికా రంగంలో కొన్నేళ్లపాటు కొనసాగిన తర్వాత సినిమా రంగంపై ఉన్న మక్కువతో దర్శకత్వ శాఖలో చేరి కొన్ని సినిమాలకు సహాయ దర్శకురాలిగా పనిచేశారు.

## 'బాపు' నుంచి రామ్ మిర్యాల సాంగ్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కాంమేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇటివలే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా




మేకర్స్ బాపు మ్యూజికల్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ 'అల్లో నేరేడల్లో పిల్లా' సాంగ్ ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ.. 'అల్లో నేరేడల్లో పిల్లా' సాంగ్ కంపోజిషన్ బ్యూటీఫుల్ అండ్ క్యాచిగా వుంది. రామన్న వాయిస్ ఈ సాంగ్ కి పర్ఫెక్ట్. లిరిక్స్ బ్యూటీ ఫుల్‌గా వున్నాయి. మణి లుక్ చాలా బావుంది. ఈ సినిమా మరో బలగం కావాలని కోరుకుంటు న్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధ్రువన్ ఈ పాటని సోల్ ఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సెన్సేషనల్ సింగర్ రామ్ మిర్యాల తన ఎనర్జిటిక్ వోకల్స్ తో కట్టిపడేశారు. రఘు రాం రాసిన లిరిక్స్ క్యాచి గా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది.

## గరివిడి లక్ష్మి నుండి 'నల జిలకర మొగ్గ'



శ్రీ పుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజి విశ్వ ప్రసాద్ మరియు టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం గరివిడి లక్ష్మి. ఆమె శక్తి వంతమైన నటనకు ప్రసిద్ధి చెందిన హీరోయిన్ ఆనంది మరో చిరస్మరణీయమైన పాత్రను అందించబోతున్నారు. ప్రశంసలు పొందిన నిర్మాతల నేతృత్వంలోని ప్రొడక్షన్ హౌస్, ఉత్తర ఆంధ్ర ప్రాంతంలోని ప్రతిష్టాత్మకమైన సంస్కృతిని ప్రతిచోటా ప్రేక్షకులకు అందించే జానపద కళాఖండం "నల జిలకర మొగ్గ" విడుదల చేసింది. నల జిలకర మొగ్గ, తరతరాలు ఇష్టపడే క్లాసిక్ జానపద గీతం, కవితా సౌందర్యం మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందింది. స్వచ్ఛత, సరళత మరియు దయకు ప్రతీకగా ఉండే సున్నితమైన "నల జిలకర మొగ్గ" (జీలకర్ర మొగ్గ)తో యువతి యొక్క గాంభీర్యాన్ని పాట అందంగా పోల్చింది. ఇది ఒక శక్తివంతమైన సందేశాన్ని అందిస్తుంది: స్త్రీ యొక్క సహజ ఆకర్షణ భౌతిక సంపద, నగలు లేదా అత్యంత విస్తృతమైన చీరలను కూడా మించిపోయింది. ప్రముఖ బుర్ర కథా కళాకారిణి గరివిడి లక్ష్మి యొక్క అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా ఈ పాట విస్తృతమైన ప్రశంసలను పొందింది. ఉత్తర ఆంధ్ర యొక్క జానపద సంప్రదాయాలను, ముఖ్యంగా 1990లలో సంరక్షించడంలో మరియు ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో ఆమె చేసిన విశేషమైన సహకారం, ఈ ప్రాంతం యొక్క సాంస్కృతిక చరిత్రలో ఆమెకు శాశ్వతమైన స్థానాన్ని సంపాదించిపెట్టింది.

## 'బ్రహ్మా ఆనందం' నుంచి క్యూట్ లవ్ లిరికల్ సాంగ్



మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100% సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న బ్యానర్ స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ హీరోయిన్స్ నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూనిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ప్రేక్షకు లను అలరించటానికి సిద్ధమవుతోంది. 'బ్రహ్మా ఆనందం' మేకర్స్ ప్రమోషన్స్‌లో జోరు పెంచారు. అందులో భాగంగా గురువారం ఈ సినిమా నుంచి 'ఆనందమాయే..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్య పీసపాటి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ పాటను శ్రీసాయి కిరణ్ రాయగా, మనీషా ఈరబత్తిని, యశ్వంత్ నాగ్ ఆలపించారు. పాటను గమనిస్తే.. ఇది క్యూట్ లవ్ సాంగ్ . ఇందులో హీరోపై తన ప్రేమను హీరోయిన్ అందంగా వివరిస్తుంటే, హీరో మాత్రం తనకు డబ్బు మీదున్న ప్రేమ, అవసరాన్నిపాటగా పాడుకుంటున్నారు.

## "ఏజెంట్ గై 001" ట్రైలర్ విడుదల

డేవిడ్ ఆండర్సన్ దర్శకత్వంలో ఎరిక్ ఆండర్సన్ నిర్మాతగా బాల్టాజర్ ప్లాటో, డేవిడ్ ఆండర్సన్ స్క్రీన్ ప్లే వహిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న హాలీవుడ్ డబ్బింగ్ చిత్రం ఏజెంట్ గై 001. ఈ చిత్రానికి ఆంటోన్ క్లాడ్ జంపర్ గెస్టిన్ సంగీతాన్ని అందించగా డెన్నిస్ ఆండర్సన్ ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరించారు. ఆంటోన్ కార్ల్సన్ సినిమాటోగ్రాఫర్ గా పని చేశారు. బాల్టాజర్ ఫ్లోటో, ఆంటోనీ స్జోలండ్, మిల్టన్ బిజోర్న్‌గ్రెన్, నాట్ వెస్ట్ బ్యాక్, ఓమర్ మీర్జా కీలక పాత్రలో నటిస్తూ వస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో పి శ్రీనివాస గౌడ్ నిర్మిస్తూ సహాయ నిర్మాతగా పి హేమంత్ వ్యవహరిస్తూ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అయితే ఇప్పటికే తెలుగులో విడుదలైన ఈ చిత్ర టీజర్ చూస్తుంటే జేమ్స్ బాండ్ చిత్రాల తరహాలో వస్తున్న మరొక అద్భుతమైన యాక్షన్ ఇంకా అడ్వెంచర్లు కలిగిన చిత్రంగా ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. టీజర్‌ను చూస్తే డబ్బు చుట్టూ తిరిగే ఒక పొలిటికల్ డ్రామాలా కనిపిస్తుంది. మేయర్ సీటు కోసం జరిగే ఫైట్స్ అలాగే కొన్ని అడ్వెంచర్లు ఉన్నట్లు అర్థమవుతుంది.



## "డ్రింకర్ సాయి"కి మారుతి ప్రశంసలు

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా సక్సెస్ ఫుల్ గా ప్రదర్శితమవుతోంది. తాజాగా "డ్రింకర్ సాయి" సినిమా స్పెషల్ షోను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి, యంగ్ డైరెక్టర్ అర్జున్ జంధ్యాల, నటుడు మహేశ్ ఆచంట చూశారు. అనంతరం దర్శకుడు మారుతి మాట్లాడుతూ - డైరెక్టర్ కిరణ్ అసోసియేట్‌గా నాతో ఈ రోజుల్లో సినిమాకు వర్క్ చేశారు. డ్రింకర్ సాయి సినిమా చాలా బాగా రూపొందించాడు. టైటిల్ చూసి నెగిటివ్ గా ఫీలవుతారు గానీ మంచి కాన్సెప్ట్ తో చేసిన చిత్రమిది. చివరి 20 నిమిషాలు మూవీ చాలా బాగుంది. హీరో ధర్మకు బ్రైట్ ఫ్యూచర్ ఉంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.